2. Amendment to A.P. Excise (Compounding of offences) Rules, 1973.

Sir, I also beg to lay on the Table of the House, a copy of the amendment to Andhra Pradesh Excise (Compounding of Offences) Rules, 1973, issued in Government Memo No: 17238E2/78–7, Revenue dated: 17-4-1979 under the Andhra Pradesh Excise Act, 1968 and published in the Rules supplement to Part–I of the Andhra Pradesh Gazette dated: 28–6–1979, as required under Sub–section (4) of Section 72 of Andhra Pradesh Excise Act, 1968.

3. Amendment to A.P. Excise (Transportation of maximum quantity of intoxicants) Rules 1972.

Sir, I also beg to lay on the table of the House, a copy of the amendment to the Andhra Pradesh Excise (Transportation of Maximum Quantity of Intoxicants (Rules, 1972 issued in Govt, Memo No: 3129/E2/78–6, Revenue, dated: 17–4–1979, under the Andhra Pradesh Exeise Act, 1968 and published in the Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette dated 28-6-1979, as required unber sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

M. Speaker:—Papers laid.

Business of the House

(శ్రీ కె. రోశయ్య :—అధ్యక్షా, చిన్న రిక్వెస్ట్. కమర్షియల్ టెక్సెస్ డిమాండుతోపాటు ఎంటర్ టేన్ మెంటు టాక్స్ తీసుకోవాలి. సమ్మవా అది మరొక రోజు పడింది. అందుకని తమరి పర్మిషను అడుగుతున్నాను.

I beg to move:

"That the Demands on compensation and Assignments on Commercial Taxes and P.R. Institutions which is listed for 20th and 21 of March 1980, be taken up on 18th and 19th March 1980, along with the Demand No: 10, Commercial Taxes Administration".

Mr. Speaker :—The question is :

"That the Demand On compensation and Assignments on Commercial Taxes and P.R. Institutions which is listed for 20th and 21st March 1980, be taken up on 18th and 19th March 1980, along with the Demand No. 10, Commercial Taxes Administration."

The Motion was adopted.

Annual Financial Statement (Budget) for 1980-81 Demands for Grants.

(Tribal Welfare-Social Welfare-Woman and Child Welfare and Tourism)

Sri K.Ranga Rao, (Minister for Tribal Welfare) :—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 17,25,44,000 under Demand No. XXVIII-Tribal Welfare."

Sri K.V.R.S. Padmanabha Raju, (Minister for Social Welfare):- Sir, I beg to move that :

"That the Government be granted a sum not exceeding Rs. 56,96,98,000 under Demand No. XXVII—Social Welfare".

Smt. Roda Mistry (Minister for Tourism Women ane Child Welfare):—Sir I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 3,34,70,000 under Demand No. XXIX—Women and Child Welfare".

"That the Government be granted a sum not exceeding Rs. 31.90,000 under Demand No. XLI-X-Tourism".

Mr. Speaker :—Motion moved. The Members now may move their Cut Motions.

Sri M. Omkar:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 56,96,88,000/- for Social Welfare by Rs 100.

For not raising scholarship of SC,ST and BC students.

Sri Poola Subbaiah:—Sri, I beg to move:

To reduce the allotment of Rs. 56,96,88,000/- for Social Welfare by Rs. 100.

For failure to give possession to the landless poor even after issuing temporary pattahs for house sites in the village of Kothuru (near Sirasapalli) Anakapalli taluk, Visakhapatnam District.

To reduce the allotment of Rs. 56,96,88,000/- for Social Welfare by Rs. 100.

For failure to acquire S No. 65 of Kasimkota village, Anakapalli taluk, Visakhapatnam Dist. for the benefit of weaker sections in the village.

To reduce the allotment of Rs 56,96,88,000/—for Social Welfare by Rs. 100.

For failure to acquire house sites for harijans in the villages o Nasulapalli, Vedunuruparthy villages of Anakapalli taluk, Visakhapatnam District although there is pressing need for the same.

To reduce the allotment of Rs. 56,96,88,000/— for Social Welfare by Rs. 100 —

మెదకు జిల్లా నర్సాపురం తాలూకా వెల్మకన్న దొలతాబాదు రీజన్నారము గ్రామాదులకు 15 సంవత్సరములనుండి హరిజన విద్యార్థుల సంక్షేమ హాస్టల్స్‌లేక రెంటు ఇవనములలో నివసించుతూవున్నారు ఇంతవరకు ఏ వనములు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 56,96,88,000/— for Social Welfare by 100/—

మెదకు జిల్లా నర్సాపురం తాలూకాలో దొమ్ముడ్లు వెంకటాపూపేట, కోన్యాల, అంగాపూరం, కొలశాల, కాసాల, గుండ్లమాచనూరు, చింతలచెర్వు కోడకంచి, మాదారము గొంతి, శోంశానపల్లి, గామాదుల హరిజనులకు ఇతవరకు యిండ్ల స్థలములు కేటాయించనందుకు నిరసనగా.

Sri M. Omkar:—Sri, I beg to move:

To reduce the allotment of Rs. 56,96,88,000/— for Social Welfare by Rs. 100/—

For not acquiring house sites for harijans in Zovvalapalem, Kishkindhapalem of Pokarlanka village and other house sites for S, Cs and Backward Classes in Repalley and Bhattiprolu.

To reduce the allotment of Rs. 56,96,88,000/— for Social Welfare by Rs. 100-

For not constructing hostel buildings even though grant is sanctioned in Repalle for since is 2 years for lack of sites.

To reduce the allotment of Rs. 56,96,88,000/- for Socia Welfare by Rs. 100/-

For poor allotment of 400/- for huts and not for enhancing at least to 1000/.

Sri Poola Subbaiah:—Sir I beg to move :

To reduce the allotment of Rs. 56,96,88,000/- for Social Welfare by Rs. 100/-

1.ఇందుర్తి 2. పాతారం 3. అమ్మన్నపేట 4. సవాపేట గ్రామాలలో హరిజనుల ఇండ్లు నిర్మాణం హడ్కో పంపిణీ ఈనాటికి మంజూరు కానందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 56,96,88,000/– for Social Welfare by Rs. 100/–

కరీంనగరు జిల్లా బొమ్మనపల్లి గ్రామంలో హాస్టల్ నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా—

Sri B. Niranjana Rao:– Sir,I beg to move:

To reduce the allotment of Rs. 56,96,88,000/– for Social Welfare by Rs. 100/–

For not providing house sites in Rs. No. 8/9 in Girinipadu/ village in Bandar taluk, Krishna District for Harijans and weaker sections

To reduce the allotment of Rs. 56,96,88,000/– for Social Welfare by Rs. 100/–

For not providing pucca houses and amouts, shelter to Fishermen in Pallipalem village in Chinapandraka, Bandar taluk, Krishna District.

Sri Ch. Rejeswara Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,25,44,000/– for Tribal Welfare by Rs. 100/–

ప్రకాశం జిల్లా నల్లమల కొండలలోని చెంచుపెంటలలో మంచినీరు లేక బాధపడుతూ వున్నను, రిగ్గుల ద్వారా నీట సప్లై చేయక అలస్యము చేస్తున్నందుకు నిరసనగా—

Sri Poola Subbaiah:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 17,25,44,000/– for Tribal Welfare by Rs. 100/–

మెదకు జిల్లా నర్సాపూరు కేంద్రములో గిరిజన సంక్షేమ విద్యార్థుల హాస్టల్ విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగినది. సంఖ్య పెరిగిన దృష్ట్యా హాస్టలు భవనము పెంచనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 17,25,44,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదకు జిల్లా, నర్సాపురంలో గిరిజన సంక్షేమ అభివృద్ధిని గురించి కేంద్ర ప్రభుత్వము (ఎమ్.ఏ.డి.వ) పథకము మంజూరు చేసినది కాని ఇంతవరకు ప్రారంభించబడలేదు. ఈ పథకములో స్థానిక శాసనసభ్యునికి గమనములోనికి తీసుకోనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 17,25,44,000/- for Tribal Welfare by Rs. 100/-

మెదకు జిల్లా నర్సాపూరు తాలూకాలో శివంపేటలో గిరిజన విద్యార్థుల సంక్షేమ హాస్టల్స్ మంజూరు అయినది వాటిని వెంటనే భవననిర్మాణము ప్రారంభించనందుకు అవసరమైన డబ్బు కేటాయించనందుకు నిరసనగా.

Sri B. Machinder Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 31,90,000/- for Tourism by Re. 100/-

For not beautifying the Hussain Sagar Lake.

Mr. Speaker:— cut motions moved.

(శ్రీ) గౌతు లచ్చన్న (సోంపేట):—అధ్యక్షా, మినిస్టరు ఫర్ బేక్‌వర్డ్ క్లాసెస్ డిమాండు మూవ్ చేసినట్లు లేదు.

మిస్టరు స్పీకరు:—సోషల్ వెల్ఫేరు క్రింద వస్తుంది.

(శ్రీ) గౌతు లచ్చన్న:—దానికి సెపరేట్ మినిస్టరుగారు వున్నారు.

మిస్టరు స్పీకరు:—హౌసింగు, హరిజన వెల్ఫేరు, సోషల్ వెల్ఫేరు క్రింద వస్తుంది బేక్‌వర్డ్ క్లాసెస్.

(శ్రీ) గౌతు లచ్చన్న:—నోట్సు సెపరేటుగా సర్క్యులేట్ చేశారు. బేక్‌వర్డ్ క్లాసెస్ మంత్రిగారు వారి డిమాండును మూవ్ చేయడం సాంప్రదాయం.

9-50 a.m.

(శ్రీ) కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు:—సోషల్ వెల్ఫేరు క్రింద వుంది.

(శ్రీ) ఎన్. ఎస్. ఎన్. రెడ్డి:— ఈ డిమాండులో that the Government be granted a sum not exceeding Rs. 56 lakhs 56 లక్షలు అని ఉంది.

మిస్టరు స్పీకర్:— 56 లక్షలు కాదు, 56 కోట్ల 96 లక్షల 88 వేలు.

(శ్రీ) ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:—అది సోషల్ వెల్ఫేరుకు.

మిస్టరు స్పీకర్:—అది ఆ మూడింటికి.

(శ్రీ) ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:— ఈ డిమాండులో సోషల్ వెల్ఫేరు అని ఉంది. ఇప్పుడు ఈ మూడింటికి అనుకోమంటారా?

మిస్టరు స్పీకరు:—అంతే, అనుకోవలసిందే. అంతకుముందు హెడ్డింగులో అది ఉంది.

Harijan Welfare, Inter-caste marriages, old age pensions, Housing Federation, Backward Classes Welfare Backward Classes Finance Corporation, Schools for the Deaf and Handicapped, Assistance to Victoria Memorial Home-all these things are there.

శ్రీ గౌతు లచ్చన్న:- రిప్లయి వేరే మంత్రిగారు ఇస్తారా లేక మూవ్ చేసిన మంత్రిగారే ఇస్తారా ?

మిట్టరు స్పీకరు:- మీరు ముందు మాట్లాడండి, తరువాత చూద్దాము.

శ్రీ గౌతు లచ్చన్న:— అధ్యక్షా, ఈ డిమాండుకు సంబంధించి ప్రతి సంవత్సరం ఏదో ఫార్మాలిటి అబ్జర్వ్ చేసే పద్ధతి జరుగుతున్నది కాని అందులో ఏమీ ప్రోగ్రెస్ లేదని చెప్పకతప్పదు. ఉమెన్ వెల్ఫేరు, చైల్డు వెల్ఫేరు, టూరిజం, హరిజన, గిరిజన, బ్యాక్‌వర్డు క్లాసెస్, వికలాంగులు—అన్ని సమస్యలు ఇందులో ఉన్నాయి. మొత్తం అన్ని కలిపి ఒక పద్దుగా దీనిని తీసుకొని వస్తున్నారు. మంత్రులు మాత్రం వేరువేరుగా ఉన్నారు, శాఖలు వేరువేరుగా ఉన్నాయి. డైరక్టర్లు వేరు వేరుగా ఉన్నారు. డైరక్టర్ ఆఫ్ బ్యాక్‌వర్డు క్లాసెస్ వేరే ఉన్నారు, డైరక్టర్ ఆఫ్ ట్రయిబల్ వెల్ఫేరు వేరే ఉన్నారు, డైరక్టర్ ఆఫ్ హరిజన వెల్ఫేరు వేరే ఉన్నారు కాని ఈ పద్దుల యొక్క ఎలాట్‌మెంటు చూస్తే ఇది ఫార్మల్‌గా జరుగుతున్న చరిత్ర అనిపిస్తుంది ఈ ఫార్మాలిటి అవలంభించ వలసిన అవసరం ఉంది కనుక అవలంభిస్తున్నాము అన్న ధోరణిలో ప్రభుత్వం నడిపిస్తున్నది. మన సమాజంలో దాదాపు 70, 75% సోషల్ వెల్ఫేరుకు సంబంధించినటువంటి సబ్జక్టు. అటువంటి సబ్జక్టును ఫార్మాలిటీ క్రింద నడిపే పద్ధతిలో ప్రభుత్వం నడిపించడం చాలా శోచనీయమని మనవిచేస్తున్నాను. ఉమెన్, చైల్డు వెల్ఫేరుకు సంబంధించి చూస్తే ప్లాను క్రింద ఒక కోటి 45 లక్షలు కేటాయించారు. అలాగే నాన్‌ప్లాను క్రింద ఒక కోటి 88 లక్షల 93 వేల రూపాయలు కేటాయించారు. మనకున్నటువంటి 4 1/2 కోట్ల జనాభాలో కనీసం మూడవ వంతు జనాభా పిల్లలు ఉంటారు. మైనారిటీ తీరనివారి జనాభా తీసుకుంటే మన జనాభా కనీసం మూడవ వంతు ఉంటారు అంటే కోటి చిల్లర పిల్లలు ఉన్నారు. ఈ కోటి చిల్లర పిల్లలను ఈ 3 కోట్ల 30 లక్షల రూపాయలతో మరమ్మతు చేస్తామని మన చైల్డు వెల్ఫేరు మంత్రిగారు ఏవిధంగా నమ్మకంతో ఉన్నారో వారికే తెలియాలి. క్రిందటి సంవత్సరం కాని అంతకుముందు సంవత్సరం కాని అంతకుముందు సంవత్సరం కాని ఉన్నటువంటి ఎలాట్‌మెంట్సు కంటె ఇప్పుడు ఎంత శాతం డిమాండు పెంచారు అని ఆలోచన చేస్తే ఇది ఫార్మాలిటీ అబ్జర్వ్ చేసే పద్ధతిలో నడుస్తున్నదని తెలుస్తుంది. ఈనాడు పోలియో జబ్బులతో బాధపడుతున్నటువంటి పిల్లలు ఎంతోమంది ఉన్నారు. ప్రతి ఇంటిలో పోలియో జబ్బులు ఉన్నటువంటి పిల్లలు యావరేజిగా మనం చూస్తున్నాము. వీటి గురించి సరైన శ్రద్ధ కాని దృష్టికాని ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరు డిపార్టుమెంటుకు లేదు. పిల్లలను, ఆడవారిని మొత్తం తీసుకుంటే కనీసం మాటికి 70 మంది ఉంటారు. వాగిని ఈ 3 కోట్ల 30 లక్షలతో మరమ్మతు చేయాలని ఆర్థిక మంత్రిగారు ఉమెన్ వెల్ఫేరు మంత్రిగారికి ఆదేశం ఇచ్చారంటే వీరి విషయంలో ఎంత శ్రద్ధ ఉందో మనకు తెలుస్తున్నది. గృహ వసతి, హరిజన సంక్షేమ శాఖకు సంబంధించినటువంటి పద్దును ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను,

శ్రీ రంగారావుగారు 57 కోట్ల 86 లక్షల రూపాయల డిమాండు ఇప్పుడు ప్రతిపాదించారు. ఇందులో ప్లాను క్రింద 28 కోట్లు, నాన్ ప్లాను క్రింద 88 కోట్లు కేటాయించారు, ప్రతివారికి ఒక ఇల్లు, ప్రతి ఇంటికి ఒక బల్బు అని మన ప్రభుత్వం నినాదం ఇచ్చింది. ప్రతి కుటుంబానికి ఒక గూడు కడతామని చెప్పిన నినాదం మాత్రం రాజకీయ ప్రచారానికి చేసుకున్నారని నేను చెబితే మంత్రిగారికి కోపం రాదని నా నమ్మకం. ఇప్పుడు ప్రభుత్వం కడుతున్న ఇళ్ళ సంగతి గురించి ఆలోచన చేస్తే 200 రూపాయలు గవర్నమెంటు సబ్సిడి క్రింద ఇచ్చి మెటీరియల్ తో, వారి శ్రమతో ఇళ్ళు కట్టించే కార్యక్రమం తీసుకొంటున్నారు. నిజంగా ఈ ఇళ్ళు ఎన్నాళ్లు ఉంటాయో? ఇప్పుడు కట్టిన ఆ ఇళ్ళలో ఎంతమంది నివసిస్తున్నారు. ఎన్ని ఇళ్ళు ఖాళీగా ఉన్నాయి అన్న విషయం ప్రభుత్వం పరిశీలించలేదని నా అనుమానం. వారు పరిశీలించి ఉంటే ఆ లెక్కలు చెప్పాలి. ఇప్పుడు ప్రతి జిల్లాలో నేషనల్ హైవేస్ ప్రక్కన ఆ గుడిసెలు కట్టడానికి ఫౌండేషన్ స్టోన్స్ చాలా గట్టిగా కడుతున్నారు ఇళ్లుపోయినా ఈ రాళ్లు మాత్రం పోవు. ఇవి శాశ్వతంగా ఉంటాయి. ఆ గాలి దేవుడు కాని వర్ష దేవుడు కాని కనికరిస్తే ఆ ఇళ్లు మాత్రం కంటికి కనిపించవు. అటువంటి ఇళ్ళు మీరు ఎందుకు కడుతున్నారు? అర్బన్ ఏరియాస్‌లో 4 వేల రూపాయల వరకు మీరు ఖర్చు పెట్టి ఏక్కా ఇళ్ళు కడుతున్నారు. ఆ కార్యక్రమాన్ని గ్రామాలకు ఎందుకు విస్తరింప జేయరు? చేసిన పని శాశ్వతంగా నాలుగు కాలాలు ఉండేట్లు మీరు ఎందుకు చేయరు? ప్రజల ద్రవ్యాన్ని వినియోగించి ఈ గుడిసెలుగా కట్టే పద్ధతివల్ల శాశ్వతమైన నివాసానికి అవకాశం ఉండదు. అందువల్ల దయచేసి ఈ గృహ వసతికి సంబంధించినటువంటి మంత్రిగారు ఈ ఇళ్ళు నిర్మాణం విషయంలో పునరాలోచన చేసి శాశ్వతంగా వాలుగు కాలాలపాటు ఇళ్ళు ఉండెట్లు కార్యక్రమం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ కాలనీలను ఊరి బైట వేరువేరుగా కడుతున్నారు. హరిజనులలో ఆది ఆంధ్రులకు, అరుంధతీలకు వేరువేరుగా ఇళ్ళు కట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎరుకలకు కాని యానాదులకు కాని గిరిజనులకు కాని వేరువేరుగా కడుతున్నారు. ఈ రోజున వారికి సమాజంలో తగినటువంటి స్థానం కాని కలుజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారికి సమాజంలో అందరితోబాటు మేము కూడా మానవులుగా బ్రతుకుతున్నామనే ఆత్మవిశ్వాసం కలిగించే పద్ధతికి గవర్నమెంటు ఎందుకు మానుకోవడం లేదు. మామూలుగా రిజర్వేషన్సు, స్కాలర్‌షిప్సు ఇచ్చినప్పుడు కాని వేరైన సైనాన్షియల్ ఎయిడ్ కాని గ్రాంటు కాని ఇచ్చినప్పుడు ఎకనమిక్ పూర్ ఉన్నారని చెబుతున్నారు. ఉన్న మాట నిజమే. కాని ఆ ఎకనమిక్ పూర్ అన్న మాట ఈ కాలనీల నిర్మాణంలో ఎందుకు లేదు? బస్తీలలో అందరూ సమిష్టిగా కలసిమెలసి తిరగడం అనే పరిస్థితి కొంతవరకు వీర్పడి ఉంది. కాని గ్రామాలలో వారిని కేటాయింపుగా ఉంచే పద్ధతి ఈ గవర్నమెంటు ఎందుకు అవలంభిస్తున్నదని అడుగుతున్నాను?

వారు దీనిని గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. ఇకముందు అయినా కట్టినటువంటి కాలనీలు గ్రామాలకు ఆనుకొని గ్రామాలతో కలసి ఉన్నట్లుగా సిరి జనులకుగాని, హరిజనులకు గాని, గిరిజనులకు గాని ఏ ఇతర బలహీనవర్గాలకు గాని అందరికి పర్మిపోర్షనేటుగా అక్కడ వారికి ఉన్నటువంటి వారి జవాబా ప్రతి పత్తిమీద ప్రపోర్షనేటుగా ఇళ్ళను కేటాయిస్తూ కట్టడం అనేది జరగాలి. రెండవది: చాల కంప్లయింట్సు వస్తున్నాయి. ప్రభుత్వానికి వస్తున్నాయి, నాకు వచ్చినవి కూడా ప్రభుత్వానికి పంపించినాను. ఈ వీకర్ సెక్షన్సుకి కడుతున్న ఇళ్లు వీకర్ సెక్షన్సుకి కాకుండా పొడుగుచేతుల సెక్షను వారు ఆక్రమించుకుంటున్నారు. వారికే కేటాయింపులు జరుగుతున్నాయి. అట్లా ఎందుకు జరుగుతున్నాయి. మరి తహశిల్దారు గారికి వారికి ఏమైనా ఆచ్చకాలు మొహమాటాలు ఉండి జరుగుతున్నాయా అన్న విషయాన్ని ఇప్పుడు పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇళ్లు ఉన్నవారికి ఇళ్లు ఇచ్చిన సంఘటనలు ప్రతి జిల్లాలో కూడా నా దృష్టికి వచ్చాయి, అవి మా జిల్లా కలెక్టరుకి కూడా వ్రాయడం జరిగింది. ఇంత వరకు దీనిని గురించి ఏమి చర్య తీసుకున్నారో తెలియదు. కాని ఇళ్లు లేని వారికి ఇళ్లు కడతాము అన్న కార్యక్రమంలో ఇళ్ళు ఉన్నవారికే కేటాయింపులు జరుగుతుంటే ఇళ్ళు లేని వారికి ప్రతిఫలం ఏవిధంగా ఉంటుందో దయచేసి మంత్రి గారు ఆలోచన చేయాలి. దీనిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈనాడు దేశంలో హరిజనుల మీద జరుగుతున్న అత్యాచారాలను గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. మంత్రిగారికి తెలుసు. అటు కేంద్రంలో ఇందిరా కాంగ్రెసు పెద్దలు అందరు కూడా ఈ 80వ సంవత్సరం లోక్‌సభ ఎన్నికలకు ముందు హరిజనులమీద అత్యాచారాలు జరుగుతున్నాయి. ఘోరమైన అవచారము జరిగిపోయినది, హింసలు జరిగి పోయాయి ఈ జనతా పార్టీ ప్రభుత్వంలోనే అని పెద్దగా ఆందోళన అట్టహాసము జరిపించారు. కాని ఇందిరా కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు పూర్వంనుండికూడా కాంగ్రెస్, అందులో ప్రత్యేకంగా ఇందిరా కాంగ్రెస్ వారే అధికారంలో వున్నారని తెలుసు అని ఇక్కడ జరిగిన సంఘటనలు ఏకరేవు. ఆ సంఘటనల జాబితా నాకంటే ఎక్కువ మంత్రిగారి చేతిలోనే ఉంటాయని మనవి చేస్తున్నాను. వాటిమీద ఏమి చర్య తీసుకున్నారు; రోజు రోజుకి హరిజన సంక్షేమం అని మీరు పదేపదే బల్ల గుద్ది మాటాడుతున్న కొద్ది సంఘర్షనలు అత్యాచారాలు, అరాచకాలు, మానభంగాలు పెరుగుతున్నాయి గాని తరగడంలేదు, ఏ విధంగా అటువంటి వైషమ్యాలు పెరగకుండా చేయడానికి ఏమి చేస్తున్నారు. మేము కలెక్టరుకి ఆదేశించాము, పోలీసువారికి పంపించాము అని ఈ మాటలు చెబుతున్నారేగాని నివారించడానికి ఏమి చేసినట్లు కనబడడంలేదు. ఇటివంటి అత్యాచారాలు జరగకుండా సాంఘికంగా హరిజనులకుగాని, గిరిజనులకు గాని, ఇతర బలహీన వర్గాలకుగాని సమాజంలో తదితరులతో అభివృద్ధిపొందిన వర్గాలతో ఎక్కువ సఖ్యతగా సామరస్యంగా గౌరవంగా బ్రతికేదానికి, అత్యాచారాలు

10-00 a.m.

జరగకుండా అరికట్టడానికి ఒక కార్యక్రమం ఏదైనా రూపొందించగలరా, లేదా? అని నేను అడుగుతున్నాను. అది రూపొందించకుండా ఊరికినే మీదు మాటలు చెప్పినందువల్ల ఎక్కడో ఒక దుర్మార్గం జరిగితే, ఒక మానభంగము జరిగితే మేము విచారణ చేశాము కేసు పెట్టినాము అన్నమాట చెప్పినందువల్ల సమస్య పరిష్కారం కాదు సమస్య పెరుగుతున్నది అని మాత్రం నేను మనవిచేయక తప్పదు. అయితే హరిజన స్త్రీలకు రక్షణ లేనటువంటి సందర్భాలు ఎందల కొలదిగా ఏర్పడుతున్నాయి ఇప్పుడు దేశంలో అందువల్ల ప్రత్యేకంగా ఒక పథకం తయారుచేసి ఈ ఆరాచకం గ్రామాలలోగాని ఇతర ప్రాంతాలలోగాని ఈ బల హీన వర్గాలమీద దాడులు జరిగినటువంటి సందర్భాలు గురించి, ఇటువంటి దాడులు జరగకుండా, జరిగినచోట విపరీతమైన చర్యలు తీసుకోవడంలో మనకు రాజకీయ ఆలోచనలుగాని అభిప్రాయాలుగాని చూపించే సంఘటనలు మాత్రం అవి సమాజానికి ఎప్పుడూ మేలు కలిగించవు. దీనిని గురించి ప్రత్యేకంగా ఒక కార్య క్రమం రూపొందించవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను, అధ్యక్షా, ఈనాడుగాకపోతే, బ్యాక్‌వర్డ్‌క్లాసెస్‌కి సంబంధించినంత వరకు మాట్లాడవలసి వస్తే తమకు తెలుసు. గవర్నమెంటువారు ప్రత్యేకంగా ఈ ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ సంఘము వారు మహాసభ పెడతాము అన్న వేనరుతోనే గవర్నమెంటు తరపున మేమే పెడతాము అన్నారు ఒక బ్రహ్మాండమైన రిసప్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. సాంఘిక సంక్షేమ మంత్రిగారు స్వయంగా ఆ ఆహ్వాన సంఘానికి అధ్యక్షుడు. వర్కింగు ప్రెసిడెంటు. ముఖ్యమంత్రిగారు స్వయంగా గౌరవ అధ్యక్షుడు. క్యాబినెట్ మంత్రులు అందరుకూడా ఆ బ్యాక్‌వర్డ్ క్లాసు మహాసభ ఆహ్వాన సంఘంలో మంత్రులు అందరుకూడా మెంబర్లుగా ఏర్పాటు చేసుకున్నారు. గవర్నమెంటు ఈ హరిజనులకుగాని గిరిజనులకుగాని రైతులకుగాని ఎవరికైనా సమాజంలో ఏదైనా అన్యాయం జరిగింది అన్న ఏమైనా సమస్యలు పరిష్కారం కావాలి అన్న చెప్పుకోవలసింది గవర్నమెంటుకి ఆ గవర్నమెంటు దాని మంచి చెడ్డలు న్యాయా న్యాయాలు విచారించి వారికి న్యాయం కలిగించాలి అట్లాంటి గవర్నమెంటే ఒక ఆహ్వాన సంఘంగా కూర్చున్నారు. కూర్చుని సుమారుగా ఒక 8 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఒక బ్రహ్మాండమైన మహాసభ లారీలలో జనాన్ని అన్ని ప్రాంతాలనుంచి టి.ఏలు ఇచ్చి భత్యాలు ఇచ్చి తెప్పించారు. బ్రహ్మాండమైన తీర్మానాలు చేశారు. ఒక తీర్మానం అయినా కాంపుల్‌కి అమలులో పెట్టారా? ఈ బ్యాక్‌వర్డ్ క్లాసు మహాసభ జరిగిన గవర్నమెంటు వారి ఆధిపత్యంలో. సోషల్ వెల్ఫేరు మంత్రిగారి సారథ్యంలో జరిగినటువంటి ఆ బ్రహ్మాండమైన మహాసభలో చేసినటువంటి తీర్మానాలు ఫలానావి మేము అమలు పెట్టామని చెప్పి ఈ బ్యాక్‌వర్డ్ క్లాసు మంత్రిగారు గాని, ముఖ్యమంత్రిగారు గాని చెప్పగలరా? 10 సంవత్సరాలు రిజర్వేషనులు గడువు పొడుగించాము అన్నాను సంతోషమే. కాని ఇటీవల గవర్నమెంటు వారు ఒక నిర్ణయం చేశారు. పెంపరరీగా అప్పాయింటు చేయబడినటువంటి యావన్మందిని 79 వ సంవత్సరం ఆగస్టు నెలకు ఉండే పెంపరరీగా ఉద్యోగము చేస్తున్నవారందరినికన్‌ఫరమ్ చేయడానికి జి.ఓ.

ఇష్యూ చేశారు. రెండవరకు వారిని కన్‌ఫరమ్ చేయడమనేది న్యాయమైనదే. కాని రిజర్వేషను విషయంలో మీరు ఈ రెండవరకు రిక్రూట్‌మెంటులో అక్కడ హరిజనులకు గాని, గిరిజనులకు గాని బ్యాక్‌వర్డ్‌క్లాస్ వారికి గాని రిజర్వు అయినా స్థానాలు ఖరి అయిన కాండిడేట్సు లేరని మాకు అత్యవసరంగా అవసరం ఉన్నదని రెండవరకుగా రిక్రూట్ చేసిన దానిలో మీరు రిజర్వేషను నిజాయితీగా చిత్తశుద్ధితో పాటించలేదు అనే సంగతి మంత్రిగారికి స్పష్టంగా తెలుసు, లోకానికి తెలుసును. ఇప్పుడు మీరు రిజర్వేషను అనేది ఒక ప్రక్క 10 సంవత్సరాలకు పొడిగించామని చెప్పి రెండవరకు రిక్రూట్‌మెంటులో రిజర్వేషనుకి న్యాయం జరుగనప్పుడు ఆ రెండవరకుగా రిజర్వు అయినటువంటి పోస్టులలో రిక్రూట్‌మెంటు అయిన వారు రిజర్వుడు క్లాసుకి సంబంధించనప్పుడు ఆ పోస్టులలో ఈ నాడు మీరు అగ్రజాతి వర్ణస్థులతో కన్‌ఫరమ్ చేస్తే ఏమి న్యాయం మీరు బ్యాక్ వర్డ్ క్లాసు వాకి కలగజేసినవారు అవుతారని నేను అడుగుతూ ఉన్నాను. మీరు ఒక ప్రక్క రిజర్వేషనుబు పెట్టుకుంటాము అంటున్నారు. అందరూ కూడా సంతోష పడుతున్నారు. కాని అది పొడిగింపో లేకపోతే వారికి ఒకచేతితో ఇచ్చాము అనిచెప్పి మరొక చేతితో లాక్కోవడమో, పొడగించబడిన రిజర్వేషనుల ఫలితం ఆ బ్యాక్‌వర్డ్‌క్లాసు వారికి గాని హరిజనులకు గాని, గిరిజనులకుగాని దక్కడంలేదు. ఇదిమీరు దయచేసి స్పష్టంగా వివరణ చేయవలసిన అవసరం ఉన్నది. అందువల్ల ఈనాడు రెండవరకుగా రిక్రూట్‌మెంటు చేయబడినటువంటివారు వారి తాలూకు పోస్టులు ఎన్ని బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి గాని హరిజనులకుగాని గిరిజనులకుగాని కేటాయించబడినవా? సరిఅయిన సూటబుల్ కాండిడేటు లేరని అన్న కారణం వల్ల అగ్రజాతులవర్ణస్థులతో రెండవరకుగా రిక్రూట్ చేసుకున్న స్థానాల వివరాలు, లెక్కలు వివరించాలి. నాకు తెలిసినంతవరకు గత ఏడాదిలో 2000 మందిని పైగా జరిగినటువంటి రిక్రూట్‌మెంటులో మరి ఎంత శాతము ఈ బ్యాక్‌వర్డ్ క్లాసువారికి రిజర్వు అయిన పోస్టులవి? ఆ పోస్టులలో ఎంతమంది బ్యాక్‌వర్డ్ క్లాసు గాని షెడ్యూల్డు కాస్టుగాని షెడ్యూల్డు ట్రయిబ్సు వారుగాని నిజంగా రెండవరకు పోస్టులలో రిక్రూట్ అయి ఉన్నారు అన్నది మీరు నోటిపై చేసి దానికి న్యాయం ఇవ్వకపోతే మీరు కావాలని ఉద్దేశ్యపూర్వకంగా బ్యాక్‌వర్డ్ క్లాసుకి రిజర్వేషను ఇచ్చాము అని మాత్రం మీరు చెప్పి థియరిటికల్‌గా చెప్పి ప్రాక్టిస్‌లో అవకాశం లేకుండా చేసిన వారు అవుతారు. ఎందువల్లనంటే ఈ 2000 మందికి జి. ఓ. పాస్ చేసి కన్‌ఫరమ్ చేస్తున్నారు. మరో ప్రక్క రెండవరకు పోస్టును రిక్రూట్‌మెంటు చేస్తూనే మాకు ఇన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి. కాబట్టి సూటబుల్ కాండిడేట్సుని సెలక్టు చేయమని సర్వీస్ కమిషనుకి ఆదేశం ఇచ్చారు. సర్వీసు కమిషన్ సెలక్టును చేసి డిపార్టుమెంట్సుకు పంపారు. సర్వీసు కమిషన్ 10-10 a.m. సెలక్టును చేసిన వారికి ఉద్యోగాలు ఇచ్చితీరాలి. కానీ రెండవరకు వారిని కన్‌ఫరమ్ చేసిన తరువాత ఎస్.సి. లకు, బి.సి. లకు వచ్చే అయిదేళ్లల్లో ఎన్ని ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంది? ఓపెన్ కాంపిటిషన్‌లో గాని వారికి లేవు అంటే ఆది శయోక్తి కాదు. రిసైర్‌మెంట్ వీడి మూడు సంవత్సరాలు పెంచారు అంటే

మూడేళ్ళవరకు ఎవరూ రిజెక్ట్ అయ్యే ఆవకాశం లేదు. అక్కడ స్థంభించి పోయాయి. కొంపలరీగా రిక్రూటు చేసిన నాన్ ఎస్.సి. లను, నాన్ బి.సి. లను కన్ఫరమ్ చేస్తున్నారు. రిజర్వుడు పోస్టులలో నాన్ రిజర్వుడు వారిని కన్ఫరమ్ చేస్తే ఆ రిజర్వుడు క్లాసెస్‌కు అన్యాయం చేసినట్లు అవుతుందా కాదా, ఆలోచించాలి. ఉద్యోగ అవకాశాలు రెండు ప్రక్కలా స్థంభింపజేసి, రిజర్వేషన్లు ఏదేళ్లు పొడిగించాము అంటే అవసరం కిందవస్తుంది. ఇది సీరియస్ విషయం. తప్పకుండా ఆలోచించాలి. ఈ విషయంలో అనేక ఉదాహరణలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ రిజర్వేషన్లు చిత్తశుద్ధితో అమలు జరుగుతున్నాయని మంత్రులు చెప్పగలరా ? ఈ రిజర్వేషన్లలో నూటికి నూరుపాళ్లు చిత్తశుద్ధితో చేసినట్లు ప్రభుత్వం చెప్పగలదా? క్రిందటి ప్రభుత్వం వెంగళరావుగారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఒక సర్వే జరిపించారు-స్టేటిస్టికల్ డిపార్టుమెంటు చేత బి.సి. లు, ఎస్.సి. లు, ఎస్.టి లు రిజర్వేషను ప్రకారం ఉద్యోగాలలో వున్నారా, లేదా అని పరిశీలించడం జరిగింది. ఆ నివేదిక మాత్రం ప్రచురించ లేదు. కారణం ఏమిటో ప్రభుత్వానికి తెలుసు. సక్రమంగా జరగలేదని పరిశీలనలో తేలింది కాబట్టే, రుజువయింది కాబట్టే ప్రచురించలేదు. అదివరకు బి.సి. లకు 25 శాతం రిజర్వేషను ఇచ్చారు; గెజిటెడు పోస్టులలో, నాన్ గెజిటెడ్ పోస్టులలో ప్రభుత్వం జరిపిన సర్వేవల్ల పెండింగ్‌లో పెట్టిన రిపోర్టులో నూటికి 14 మందివున్నారు. ప్రభుత్వానికి వచ్చిన రిపోర్టులో అలా లేదా అని అడుగుతున్నాను. 25 శాతానికి-జరిగింది 14 శాతం మాత్రమే అమలు అని మీరు జరిపిన సర్వేవల్ల వచ్చిన రిపోర్టును బట్టి తేలుతున్నది. ఇది చిత్తశుద్ధితో అమలు కావడంలేదు అన్నది స్పష్టంగా తెలుస్తున్నది. ఇంతకన్నా ప్రబలమైన నిదర్శనం అవసరంలేదు. రాజకీయంగా ప్రచారం చేసుకోవడానికి, నినాదాలు చేసుకోవడానికి తప్ప అమలుపరచడంలో మాత్రం భంగపరచడం అనేదాన్ని ప్రజలకు సేవచేయడమా, లేక మోసం చేయడమా మంత్రి సమాధానంలో చెప్పవలసి ఉంటుందని కోరుతున్నాను ప్రభుత్వ ప్రకటనలో బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీస్ అని అంటున్నారు. ఈ కమ్యూనిటీస్ అనే పదం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కపాలం నుండి వచ్చిందా? లేక రాజ్యాంగ చట్టంలో ఉందా? రాజ్యాంగంలో ఆర్టికల్ 15-4, 16-4 లో సోషల్లీ, ఎడ్యుకేషనలీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అన్న పదాన్ని వారు నిర్వచనం చేసి బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీస్ అని చెప్పడంలో మీ ఉద్దేశం అర్థం కావడంలేదు. సోషల్లీ ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అని చెప్పడానికి

మన ప్రభుత్వం గత పదేళ్ళ నుంచి ఎకనమికల్లీ బ్యాక్‌వర్డు కమ్యూనిటీ అని అంటున్నారు. ఎకనమికల్లీ బ్యాకువర్డు కమ్యూనిటీ అని ఒక కొత్త కమ్యూనిటీని సృష్టించింది. అందులో ఎకనమికల్లీ పూర్ బిలాంగింగ్‌టు ఎడ్వాన్సుడు కమ్యూనిటీస్ తప్పకుండా ఉంటారు. ఎంత అధిక జాతికులం అయినా, ఎంత అనీచ కులం అయినా ఉంటారు ఈ పేదలకు సహాయం చేయడం అనే సూత్రానికి ధర్మానికి ఎవరూ తప్ప అని చెప్పరు. మానవత్వం గల ఎవరూ చెప్పరు. కాని సాంఘికంగా, విద్యావిషయకంగా వెనుకబడిన వారికి కేటాయించిన వారికి కేటాయించిన డబ్బును—అసలు ఆ కేటాయించిందే చాలా తక్కువ – అందులోని డబ్బును ఎకనమికల్లీ బ్యాక్‌వర్డు కమ్యూనిటీస్ అనే వారికి కూడా వినియోగించడం—వారికి డయిరెక్టుగా ద్రోహం చేయడం కాదా? డయిరెక్టరు, ఎడ్యుకేషను సుమారు 8 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్స్ క్రింద ఖర్చు పెడుతున్నారు. ఆ ఖర్చు పెడుతున్నది మెరిట్ ఉన్న ఎడ్వాన్సుడు కమ్యూనిటీస్‌కు కూడా అనేది ప్రభుత్వం కాదనలేదు. అలా మెరిట్ ఉన్న ఎడ్వాన్సుడు కమ్యూనిటీస్‌లో ఎకనమికల్లీ బ్యాకువర్డువారికి కూడా వస్తే వచ్చి ఉండవచ్చు, అది ఎంత శాతమో చెప్పగలరా? డైరెక్టరు, ఎడ్యుకేషను నుంచి నాన్ బి.సి. లకు, నాన్ ఎస్.సి. లకు నాన్ ఎస్ టి. లకు 8 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే ప్రత్యేకంగా బి సి. లకు ఏర్పాటు చేసిన కేటాయింపు నుంచి ఎకనమికల్లీ పూర్‌కు ఇవ్వాలనే అదేశం పల్ల సుమారు 50 శాతం నాన్ బి.సి లకు వెళ్ళుతున్నది. వారికి జనరలు ఫండ్సు నుంచి ఇవ్వకుండా బి సి. కి ఇచ్చిన దాని నుంచి తగ్గించుకుంటూ ఇవ్వడం బి సి. లకు ద్రోహం చేయడం అవుతుందా కాదా? ఈ అన్యాయాన్ని ఎన్నిసార్లు చెప్పినా ఆలోచించడం లేదు. ఈ అన్యాయం ఆలోచించండి. ఇది సరైన పద్ధతి కాదు. రిజర్వేషన్సు శాశ్వతంగా ఉండాలని ఎవడం లేదు. రిజర్వేషన్సు అవసరం లేని సమాజ నిర్మాణం ఎందుకు చేయలేకపోతున్నారు? అటువంటప్పుడు ఈ రకమైన రిజర్వేషన్సు ఉండడం తప్పంటారా? ప్రభుత్వం చేస్తున్న ప్రచారాలు, ప్రకటనలు చూస్తే అగ్రజాతి కులాల్లో ఒక అందోళన కలుగుతున్నది. ఏ ఉద్యోగం వచ్చినా ఎస్.సి. లకు, ఎస్.టి. లకు ఇస్తున్నారు అని ఈ బి.సి. లు అనేది అసలు కేంద్రప్రభుత్వ దృష్టిలో లేనేలేదు. రాజ్యాంగ్యంలో ఆర్టికల్ 15, 16 లలో వ్రాసారు. కాని ఇంతవరకు అమల్లోకి రాలేదు. మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయి. చేతలు చూస్తే గుమ్మాలు కూడా దాటడం లేదు. రేడియో లలో, పత్రికలలో రోజూ వచ్చే ఉద్యోగ ప్రకటనలలో ఎస్.సి. లకు ఎస్.టి. లకు రిజర్వు చేసిన ఉద్యోగాలు అనే చెపుతుంటే అగ్రజాతుల్లో అందోళన కలగడం జరుగుతున్నది హరిజనుల మీద, గిరిజనుల మీద జరుగుతున్న దోపిడీలు, అత్యాచారాలు చూస్తుంటే ఇది నాగరిక సమాజమేనా అని ఆశ్చర్యపడవలసిన

పరిస్థితి వస్తున్నది. ఇటువంటి పరిస్థితి ఎందుకు రానివ్వాలి? మీరు ప్రపోర్షనేట్ గా రిజర్వేషన్ను చేయండి అభ్యంతరంలేదు. రిజర్వేషన్ను తప్పని శ్రీరంగ నీతులు చెప్పడం కాదు. కానీ పెట్టిన రిజర్వేషన్ను వారికి దక్కకుండా చేయడం ప్రజాద్రోహం అవుతుందా లేదా ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పుడు మొత్తముగా బేక్వర్డు క్లాసెస్ వారికి లంప్సం ప్రొవిజను రూ. 919 లక్షలు చూపించారు. దానిలో రూ. 50 లక్షలు మినహాయించవలసి ఉంటుంది. రూ. 869.82 లక్షలు ఈనాడు ప్రత్యేకంగా ఈ బేక్వర్డు క్లాసెస్ వారికి దక్కుతున్నది ఈ డబ్బులో బేక్వర్డు క్లాసెస్ అనే పేరుతో ఎలాట్ అయిన డబ్బు
10-20 a.m. మెరిటెడ్ పూర్ ఎకనామిక్ బాక్వర్డు క్లాస్ కమ్యూనిటీ అనే పేరుతో ఎంత శాతము బేక్వర్డు క్లాసెస్కు దక్కకుండా వినియోగిస్తున్నారు అనేది దయచేసి చెప్పాలని కోరుతున్నాను. పేరేమో బాక్వర్డు క్లాసెస్కి, ఎలాట్మెంటు వారికి దక్కడం లేదు. అందుచేత దీనిని దయచేసి స్పష్టముగా చెప్పాలని కోరుతున్నాను. గవర్నమెంటు యొక్క లెక్కలు చూస్తే There is a decrease in the budget for the welfare of baekward classes and increase in the budget for the economically backward classes, if you compare the figures given in the budget statement. అది స్పష్టముగా ఎకనామిక్ బేక్వర్డు క్లాసెస్కు ఇస్తున్నటువంటిది. వెడింగు బేక్వర్డు క్లాసెస్ అని. ఆ డబ్బులో ఎకనమిక్ బేక్వర్డు క్లాసెస్కి ఇచ్చినటువంటి ఎలాట్మెంటు పెరుగుదల సూచించారు, మరి బేక్వర్డు క్లాసెస్కి సంబంధించి తరుగుదల సూచించారు. మన ప్లానుడ్ ప్రోగ్రామ్సులో, ఇది ఏవిధంగా మీరు బ్యాక్వర్డు క్లాసెస్కి న్యాయము చేసిన వారు అవుతున్నారని నేను అడుగుతున్నాను.

ఇకపోతే కడపటి బడ్జెట్ మీటింగులో కొన్ని ప్రామిసెస్ చేశారు.100 హాస్టల్సు కొత్తగా పెడతామని ప్రామిస్ చేసిన సంగతి మంత్రిగారు మరచిపోయి ఉండరని నా నమ్మకం. ఇంతవరకు ఎన్ని కొత్త హాస్టల్సు పెట్టారో చెప్పగలరా అని నేను అడుగుతున్నాను. ఒక్క రంగారెడ్డి జిల్లాలో నాకు తెలిసినంతవరకు నాలుగో అయిదో కొత్త హాస్టల్సు పెట్టినట్లున్నారు. కొత్తగా ఓపెన్ చేసిన రంగారెడ్డి జిల్లాలో పెట్టారు. కాని దరిమిలా ఏర్పడిన విజయనగరం జిల్లాలో ఒకటయినా పెట్టారా అని నేను అడుగుతున్నాను. ఈవిధంగా 100 హాస్టల్సు పెడతామని చెప్పి ఒక్క నాలుగో అయిదో కొత్తవి చెన్నారెడ్డిగారి ప్రత్యేకమైన సానుభూతి, సదభిప్రాయం సహృదయముతో నాలుగో అయిదో రంగారెడ్డి జిల్లాలో పెట్టిన వారు మిగతా జిల్లాలలో మీరు ఇచ్చిన ప్రామిస్ 100 హాస్టల్స్ అయితే కొత్తది ఒకటి కూడా ఎందుకు పెట్టలేదో దయచేసి తెలివివ్వవలెనని కోరుతున్నాను. ఇప్పుడున్నటువంటి ఈహాస్టల్సులో స్టూడెంట్సు స్ట్రెంగ్త్ను చూస్తే నాకు తెలిసినంత వరకు.....

శ్రీ కె. వి. ఆర్ యస్. పద్మనాభరాజు :— విజయనగరం జిల్లాలో కూడా రెండు హాస్టల్సు పెట్టాము.

శ్రీ గౌతు లచ్చన్న :— కొంచెము దయచేసి ఆ స్థలాలు చెపుతారా? ఆ ఊరి ప్రజలకు అభినందనలు పంపిస్తాము. ఇప్పుడు కాకపోతే మీ రిప్లయిలో చెప్పినా సంతోషమే.

8000 మంది కుర్రవాళ్లు బేక్‌వర్డు క్లాసెస్ హాస్టల్సులో ఉన్నారు. వీని హాస్టల్సు స్ట్రెంగ్త్, సన్న మెడికల్ బడ్జెటు మీద మాట్లాడుతున్నప్పుడు బెడ్ స్ట్రెంగ్త్ ఎక్కువచేసి హాస్పిటల్సు పెంచామని కొన్ని లెక్కలు చెప్పారు. కాని ఈ బడ్జెటులో సోషల్ వెల్ఫేర్ హాస్టల్సుకి సంబంధించినంతవరకు స్ట్రెంగ్త్ పెరిగినట్లు ఎక్కడా చెప్పలేదు. అందువల్ల — ఒకవేళ నాకు తెలియకపోవచ్చు, మంత్రిగారికి తెలిసిఉండవచ్చు, బేక్‌వర్డు క్లాసెస్ జనాభా పెరగలేదని మంత్రిగారు చెప్పితారా? హాస్టల్సులో వారి యొక్క స్ట్రెంగ్తు పెంచకపోయినప్పుడు వారి జనాభా పెరగలేదని తరుగుతోందని మీకు ఏమయినా నమ్మకము కలిగిందా? ఇది మీరు ఏ విధంగా బేక్‌వర్డు క్లాసెస్ వారికి అభిమానపాత్రులు — వారి గురించే పుట్టామని కొంతమంది గుండెలు బాదుకుంటూ చెపుతూ ఉంటారు. నిజంగా వారి గురించే పుట్టి ఉన్నారు. పుట్టలేదని నేను అనను. ఎందుకంటే బలహీనవర్గాలు, బలహీనవర్గాలు అని వారు చెపుతున్నందువల్లనే వారికి ఎక్కువగా బలుపు కనపడుతున్నది. వారి గురించి పుట్టకపోతే ఆ బలుపు ఎట్లా వస్తుంది? ఆ బలుపు గురించి నేనుమాట్లాడడం లేదు. ఈ పాకెట్ మనీ గురించి ఆలోచన చేయండి. 1 నవంబరు, 1979 నుంచి దీనిని రెస్టోర్ చేశారు. అంతవరకు ఎందుకు కాన్సిల్ చేశారు? దీని మధ్య కాలములో కాన్సిల్ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? వారికి ఫరవాలేదు, వారు ఆర్థికంగా బాగున్నారనా? లేక వారి మీద మీదయ పరిపూర్ణంగా 10 రెట్లు పెరిగిందనా? మీరు ఎందుకు మధ్య కాలములో రద్దు చేశారో అర్థంకావడం లేదు. దయచేసి మీరు దీని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎకనామికల్లీ బేక్‌వర్డు గ్రూప్ అనే పేరుతో ఈవాడు జరుగుతున్న ఈ బాక్‌వర్డు క్లాసెస్ దోపిడీ ఇది సహించడానికి వీలులేనిది. మీరు దీని గురించి పునరాలోచన చేసి ఎకనామిక్ పూల్‌కి ఇంతకంటె 10 రెట్లు గ్రాంటు పెంచండి. ఎవరికి ఏమీ అభ్యంతరములేదు. దీనికి నేను సంతోషిస్తాను. దేశము అంతా సంతోషిస్తుంది. కాని గవర్నమెంటు ఇచ్చిన జనరల్ ఫండ్సు నుంచి ఎకనామిక్ పూర్‌కి-ఎమాంగ్ ది ఎడ్వాన్స్‌డు క్లాసెస్ అన్నా నాకు అభ్యంతరము లేదు. కాని బేక్‌వర్డు క్లాసెస్ పూర్‌కి ఇచ్చినటువంటి డబ్బు బేక్‌వర్డు క్లాసెస్ వారికి దక్కకుండా ఈ ఎకనామిక్ పూర్ అనే పేరుతో సగానికి పైగా చీల్చుకొని దోపిడీ చేయడం చాలా దుర్మార్గమని చెపుతున్నందుకు విచారిస్తున్నాను. దీని గురించి ఆలోచించవలసిన అవసరం ఉందనిమనవి చేయకతప్పదు. లిస్టెడ్ బాక్‌వర్డు క్లాసెస్‌వారికి అన్యాయం జరగకుండా చూడాలి. ఈ మధ్య బేక్‌వర్డు క్లాసెస్ మంత్రి శ్రీరాములు నాయుడుగారు

బూర్‌గాం కాళింగులను బేక్‌వర్డు క్లాసెస్ లిస్టులో చేర్చినట్లు నాకు ఒక టెలిగ్రాం పంపించారు, చాలా సంతోషం. కాని నేను దాని వివరాలు తెలుసుకుంటే దానిలో కొన్ని ఎనామిలీస్ ఉన్నాయి. వాటిని సవరణ చేయకపోతే ఎవరూ ఈ లాభాన్ని పొందలేరని మనవి చేస్తున్నాను. మీరు ఇప్పుడు కాళింగ అనే పదాన్ని కితలి, బూర్‌గాం అనే క్లాసిఫికేషన్ను తీసేసి కాళింగా అనే పదాన్ని విసి జాబితాలో చేర్చినట్లుగా ఒక జీవో ఇస్యూ చేశారని, ఈ టెలిగ్రామ్ చూసిన తరువాత నేను డిపార్టుమెంటులో కనుక్కుంటే తెలిసింది. నాకు ఇంకా జీవో రాలేదు, ఆ జీవోను చూడవలసి ఉంది. దీనిలో ఉన్నటువంటి ప్రధానమైన ఇబ్బంది ఏమిటంటే సర్టిఫికేట్సు ఇవ్వవలసిన వారు తహసిల్దార్సు, తహసిల్దార్సు ఈనాడు కింతలి కాళింగా సర్టిఫికేట్సు ఇస్తే, బూర్‌గాం కాళింగ అని సర్టిఫికేట్సు ఇస్తే ఈ జీవో ఎవరికి లాభిస్తుందో దయచేసి వివరించవలసిన అవసరం ఉంది. ఈ క్లాసిఫికేషన్సు గురించి తగినటువంటి వివరణ చేయకపోతే – మీరు ఏదో అవసరానికి, ఏదో కారణం, మీ శ్రీరాములునాయుడు గారికి తెలుసును అనుకుంటాను.

(శ్రీ జి. శ్రీరాములునాయుడు :— మొత్తను అందరి కాళింగులకి.

(శ్రీ గౌతు లచ్చన్న :— అది క్లారిఫికేషను కావాలి.

Sri G. Sreeramulu Naidu:— It is there,

(శ్రీ గౌతు లచ్చన్న :— నేను విన్నది తప్పయితే అది సవరణ చేసుకోడానికి నాకు అభ్యంతరము లేదు. అయితే నేను ఆక్కడ డివార్టుమెంటు వారిని, సెక్రటేరియట్ వారిని కాంటాక్టు చేస్తే క్లాసిఫికేషన్‌లో ఉన్నటువంటి కాళింగపద ప్రయోగం మీదనే జీవో చేశామని అన్నారు. తహసిల్దార్సు ఎవరయినా బూర్‌గాం కాళింగఅని సర్టిఫికేట్సు ఇచ్చినప్పుడు అందులో కాళింగఅని ఇచ్చినప్పుడు మీయొక్క కాళింగ అనేపద ప్రయోగము వల్ల వాళ్ళకి సౌకర్యము సిగ్గుతుందా తగ్గదా? ఇది ప్రధానమైన ఎనామిలీ. దయచేసి తగినటువంటి ఆలోచన చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను దీనికి ఒక నోటిఫికేషన్ కూడా అవసరం. మీరు జీవో ఇస్యూ చేస్తే సరిపోదు, నా దృష్టిలో, నాకు ఉన్న మిడిమిడి జ్ఞానములో ఒక ప్రత్యేకమైన గెజిట్ నోటిఫికేషన్ చేసి స్పష్టవర్ణికపోతే మీరు ఎవరికో సహాయం చేశాము అన్నది, ఆ సహాయం వారికి దక్కని ప్రమాదం, పరిస్థితి ఉంటుందని మనవి చేస్తున్నాను. మీరు అంతవరకు చేసినందుకు అభినందించవలసిందే.

10-30 a m. మీరు ఒక విషయం గమనించాలి. ఈనాడు డైరక్టరేటులోగాని, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు సెక్రటేరియట్‌లో గాని అనంతరామన్ కమిటీవారి రిపోర్టులో పరికటించిన బేక్‌వర్డు క్లాసెస్ జాబితానుంచి అంతవరకు ఉన్నటువంటి కులాలు ఎన్నో తొలగించబడ్డాయి. ఆ తొలగించబడిన వారందరు పదేపదే ఏళ్ళతరబడినుంచి మా యొక్క పేర్లు చేర్చండని చేసినవి ప్రభుత్వం దగ్గర అనేక పరితిపాదనలు ఉన్నాయి. ఆ పరితిపాదనల గురించి ఏమైనా పరిశీలన చేసారా? వాటిని చేర్చుకోకూడదని అనుకున్నారా? పన్యాదిరెడ్లు అని, పొందళ్ళవారని, దమ్మలవారని, గోకాకులవారని ఆకులాలను చేర్చడానికి మన ప్రభుత్వంవారు ఇరివిన బేక్‌వర్డ్ క్లాసెస్ సభలో కూడా తీర్మానం చేసారు.వాటిగురించి మీరుఎందుకు

ఆలోచించడంలేదు. వాటిని చేర్చుకొనడానికి మీరెందుకు వ్యతిరేకించరు? వాటిని చేర్చండి, ఆ చామాషాలో గ్యారంట్సుకూడా పెంచండని నేను మనవి చేస్తున్నాను. ఈ గ్యారంట్సును మాత్రం ఎదుగూ బొదుగూ లేకుండా ఉంచి జనాభాను పెంచితే ఏదో తమకుకూడా బేక్‌వర్డు క్లాసెస్ లిస్టులో చేర్చారని వాళ్లు తృప్తిపడతారేకాని దానివల్ల వాళ్ళకు లభించే ఫలితం పూజ్యం. వాళ్ళకు జనాభా పారితోషికంగా మీరు గ్యారంట్లు పెంచండి. నాకు తెలిసినంతమటుకు 80 కులాలవాళ్ళు తమ కులాలను బేక్‌వర్డు క్లాసెస్ లిస్టులో చేర్చవలసిందిగా డైరెక్ట రేట్‌లో దరఖాస్తులు ఇచ్చివున్నారు. ఆ దరఖాస్తులను పరిశీలన చేస్తున్నామన్నారు. ఆ పరిశీలన ఎప్పుడు పూర్తవుతుంది? మీరు పూర్తయ్యేవరకు అది పూర్తికాదేమో నాకు తెలియదు, మొత్తంమీద ఈ పరిశీలన జరుగుతూనేవుంది. ఈ విషయంలో మీరు చేసిన న్యాయం మిగతావారికి కూడా వర్తింపజేయవలసిన అవసరం వుంది. కాబట్టి దయచేసి ఆ విషయంలో మీరు వెంటనే నిర్ణయించుకోవాలని కోరుతున్నాను. మరొక విషయం ఏమిటంటే కింతరికాళింగి వేద విద్యార్థులకు ఈ ఏడాది స్కాలర్‌షిప్స్ ఇచ్చే విషయంలో గ్యారంట్సు లేవని నిరాకరిస్తున్న మాట నిజమా, కాదా? కాబట్టి ఆ విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని వారికి మనవిచేస్తున్నాను. గవర్నమెంటువారు చేసిన కార్పొరేషన్సులో 224 తీర్మానాలు చేయడం జరిగింది అందులో ప్రభుత్వంవారు రిజర్వేషన్ల విషయంలో 8, 4 తీర్మానాలను పరిశీలనలోకి తీసుకున్నారు. కాని ఇప్పుడు పెట్టిన రిజర్వేషన్స్‌లో మరొక అన్యాయం జరిగింది. పూర్వపు ఆంధ్ర గవర్నమెంటులో గాని, దరిమిలా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోగాని ప్రమోషన్సులో కూడా రిజర్వేషన్ పద్ధతిని అనుసరిస్తుండేవారు. ప్రమోషన్ల విషయంలో రిజర్వేషన్ పద్ధతిని ఇప్పుడు రద్దుచేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఒక ఉద్యోగం ఒక తరగతివారికి రిజర్వు చేయబడింది కాబట్టి ఆ తరగతికి సంబంధించిన వ్యక్తికి ఆ ఉద్యోగాన్ని పొందగలిగిన అర్హత ఉన్నా లేకపోయినా ఆయనకు ఇస్తున్నారని ఎవరైనా అనుకొంటే అది పొరపాటు ఒక ఉద్యోగం ఒక తరగతికి చెందిన అభ్యర్థికి రిజర్వుచేస్తే ఆ ఉద్యోగం చేయడానికి తగిన అర్హతలు ఆ అభ్యర్థికి వుంటేనే తప్ప అది లభ్యం కాదు. అంతే కాని అర్హతలేకపోయినా ఉద్యోగం ఇచ్చిన సందర్భాలు ఏవైనావుంటే మంత్రిగారు కాని, ప్రభుత్వంవారుగాని చెప్పవచ్చు నాకు అభ్యంతరం లేదు ఎక్కడా అలా జరగడం లేదని నేను ఖచ్చితంగా మనవిచేస్తున్నాను అదే విధంగా ప్రమోషన్ల విషయంలో కూడా అయన పర్సనల్ స్కేలు బాగా వుండి, అతనికి ఎఫిషియన్సీవుండి ఆ ప్రమోషనుకు కావలసిన అర్హతలువుంటే రిజర్వేషన్ పద్ధతిలో అయనకు ప్రమోషను ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకిస్తున్నదో నాకు అర్థం కావడంలేదు వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ఈనాడు సమాజంలో ప్రభుత్వోద్యోగాలగురించి ఎంత ఆత్రుత అని మీరు అనవచ్చు, ఆ ఆత్రుత బేక్‌వర్డు క్లాసెస్‌వారు ఎవరో పడుతున్నారని చెప్పి ప్రపంచాన్ని, ప్రజలనూ మభ్యపెట్టేదానికంటే తరతరాలనుంచి మాకున్న అవకాశాలను ఎందుకు పదిలుపరచాలనే ఆందోళనతో మీరు

అడ్డుతగులుతున్నారని నేను చెబితే తప్పా ? తరతరాలనుండి, యుగయుగాలనుండి ఈ సమాజాన్ని నిర్వహించడంలో వారికి వున్న అవకాశాలను, ఆధిక్యతనూ తగ్గించడానికి వారు ఒప్పుకోమని ఒక తీవ్రమైన ద్వేషంతో దానికి అడ్డుతగులు తున్నారని చెప్పితే తప్పు అవుతుందా? అందువల్ల దయచేసి ఈ విషయాలను మీరు పూర్తిగా పరిశీలనచేయాలి. ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్‌ను ఇంప్లిమెంటు చేయాలసికోరుతున్నాను. సమాజంలో అందరికి సమానావకాశాలు అంటారు. సమానావకాశాలు ఎట్లావస్తాయి ? సరిసమాన వియ్యం, సమాన కయ్యం అని మన పెద్దలు ఒక సమాన ధర్మంగురించి చెప్పుతున్నారు. మీరు మెరిట్ ప్రకారం చేయకూడదని నేను అనను. బేక్‌వర్డు క్లాసెస్‌వారిలో కూడా మెరిటెడ్ బేక్‌వర్డు క్లాసెస్‌కు ఇవ్వకుండా ఏదో మెరిట్ లేని వాళ్లకు ఇవ్వమని నేను అనడం లేదు. మీరు ఆలోచన చేయండి, కొన్ని యుగాలనుండి నాగరిక ప్రపంచానికి దూరమై, రెక్కాడితేగాని డొక్కాడకుండా మురికి వాడలలో పుట్టిపెరిగిన వేదవాడికా, నాగరికత, సంస్కృతీ సాంప్రదాయాలలో పుట్టిపెరిగిన వేదవాడూ, ఈ ఇరువురూ కూడా ఒకేస్థాయిలో వున్నవారిని మీరు చెప్పడం, అంటే సాంఘిక న్యాయాన్ని మీరు నిరాకరించడమే అవుతుందా,కాదా? సమానుల మధ్య మీరు పోటీ పెట్టండి. వంశపారంపర్యంగా వస్తున్న సంస్కృతి సంపర్కంవున్న ఒక వేదవాడికి, సంస్కృతి, నాగరికత, విజ్ఞానం ఏమీలేకుండా ఒక మురికికూపంలో వున్న వేదవాడికి పోటీపెట్టి వారిలో కేవలం మెరిటువుండేవారికి మాత్రమే సహాయం చేస్తామని చెప్పడం అంటే మురికి కూపంలో వుండేవాడు మరింత మురికిగా వుండాలనేదే మీ ఉద్దేశమని నేను చెపితే తప్పు అవుతుందా ? అందువల్ల సరిసమానుల మధ్య మీరు పోటీ పెట్టాలి. సమాజంలో సరిసమానుల మధ్య పోటీ పెట్టి ఇవ్వగలిగిందే సాంఘికన్యాయం అవుతుందే తప్ప అసమానతలను అట్లాగే పెట్టి అసమానతల మధ్య పోటీపెట్టడం అంటే అది వారిని వారు ద్రోహం చేసుకోవడమేకాదు, సమాజానికి కావాలని చేస్తున్న ద్రోహం అని నేను చెప్పవలసివుంటుంది. కాబట్టి ప్రమోషన్ల విషయంలో కూడా రిజర్వేషన్స్ పెట్టే విషయాన్ని వారు పునరాలోచన చేయాలి. పునరాలోచన చేసి వారికి న్యాయం చేకూర్చాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఆనందరామన్ కమిటి ఒక సిఫార్సు చేసింది. ఆ సిఫార్సులను అమలు పెట్టారు. ప్రత్యేకంగా ఒక డైరక్టరేట్ ఇవ్వమన్నారు. ఇచ్చారు. కాని ఈనాడు సెక్రటేరియట్ లెవెల్లో దీనిగురించి ప్రత్యేకంగా గుర్తింపుకాని, ఒక విధమైన అవగాహనగాని వుందా ? బి. సి. ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టారు. దానికి ఎన్ని కోట్లు ఇచ్చారు? ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎన్ని దరఖాస్తులలో ఎంతమందికి సహాయం చేయడం జరిగింది ? ఎందుకు ఈ మాయ నాటకం ఆడడం. చేసి చేసామని చెప్పండి. శాశ్వతంగా ప్రజల అభిమానాన్ని చూరగొనండి, గౌరవాన్ని పొందండి. పదవులను అలంకరించండి. కాని ఏదో చేస్తామని నోటితో చెప్పడం, చేతలతో చెడగొట్టడం అనే పద్ధతి మాత్రం ధర్మం కాదని మనవి చేస్తున్నాను. కుటీర పరిశ్రమ విషయంలోగాని, చిన్న పరిశ్రమల విషయంలోగాని బ్యాక్‌వర్డు క్లాసెస్

వారిలో ఎంతమంది మీరు ఇచ్చిన అవకాశంవల్ల బాగుపడ్డారో దయచేసి ఆ వివరాలను ఈ బడ్జెటు సమావేశచర్చలకు మంత్రిగారు సమాధానం చెప్పేప్పుడు చెప్పాలని కోరుతున్నాను. అనేక చోట్ల రాజకీయంగాగాని, వ్యక్తిగతంగావున్న అభిమానంవల్లగాని కొంతమందికి అప్పులు ఇవ్వలేదని నేను అనను కొంతమందికి అవసరమైనవాళ్ళకు ఇచ్చి వున్నారు. అభిమానంతో ఇచ్చినవాళ్ళు వుండవచ్చు. కాని నిజంగా ఆధారం లేని బేక్‌వర్డ్ తరగతులకు చెందిన ఎంతమంది ప్రజలు మీరు ఇచ్చేసిన సహాయంవల్ల బాగుపడ్డారో ఆ లెక్క మీరు చెప్పగలిగితే నేను కృతజ్ఞుడిగా వుంటానని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఒక నూతన సమాజ నిర్మాణమే వారిధ్యేయమైతే హరిజనులు, గిరిజనులు, బేక్‌వర్డ్ క్లాసెస్‌కు చెందిన వారు, మిగతా బలహీన వర్గాలవారు అందరూ కలిసిమెలసివుండే విధంగా వారి జనాభాను దృష్టిలో పెట్టుకొని ఆ దామాషాగా కాలనీలను నిర్మించే కార్యక్రమం మీరు తప్పనిసరిగా తీసుకోవలసిన అవసరం వుందని నేను మరొకసారి నొక్కివక్కాణించవలసి వస్తుంది. దయచేసి ఆ విషయంలో మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే వెనుకబడిన తరగతులవారికిగాని, హరిజనులకు గాని ఇండ్లస్థలాల కేటాయింపు విషయంలోగాని లేక వారికి భూములు ఇచ్చే విషయంలోగాని ల్యాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్సులో జరుగుతున్న అరాచకాలు ఇప్పుడు అధ్యక్షస్థానంలో వున్నటువంటి మీకు తెలియవని నేను అనను. చాల మందికి తెలుసు, వారికి ప్రత్యక్షంగా తెలుసు. ఒక ప్రక్క గవర్నమెంట్ జి. ఓ. లు ఉన్నాయి. హరిజనులు గిరిజనులు, బాక్‌వర్డ్ క్లాస్ వారు దున్నుకోడానికి భూమి కావాలన్నా, యిళ్ళు కట్టుకోడానికి స్థలం కావాలన్నా మరొక బీదవానిదో, బాక్‌వర్డ్ క్లాస్ వారిదో ఎలాట్ చేయగలుగుతున్నారు తప్ప గ్రామంలో ఉన్న పొడుగు చేతుల వారి దగ్గరకు కరణాలు మునసబులు వెళ్ళడం లేదు. ఈ తాసిల్దారులు పట్టించుకోవడం లేదు. అందుచేత బాక్‌వర్డ్ క్లాస్‌లోనే సంఘర్షణ పెంచుతున్నారు. ఈయొక్క స్కీమ్ క్రింద బీద బాక్‌వర్డ్ క్లాస్ వాడి భూమి మరొక బీద వాడికి ఎలాట్‌మెంట్ యిస్తున్నారు. బీద వాడికి మరొక ఆధారం లేనటువంటి, మరొక ఆదాయం లేనటువంటి 50 సెంట్స్, ఎకరా అరఎకరం భూమి ఉన్నటువంటి వాడి భూమిని యిళ్ల స్థలాలకు ఎక్విజిషన్ పెడుతున్నారు. వారు వీరిలాటి బీదవారే. ప్రభుత్వందగ్గర జి. ఓ. లు ఉన్నాయి. లేకపోలేదు జి ఓ. లు ఉన్నాయని కలెక్టరు దగ్గర చెప్పినా నోటీసు వెళ్లిపోయింది. ఇప్పుడు ఏమి చేయలేము అంటున్నారు. అందుచేత లాండ్ లెస్ పూర్ క్రింద నిర్వహింపబడిన వారి భూములు యిళ్ల స్థలాలకు గాని, బంజరు భూముల పంపకానికి గాని ఎక్విజిషన్ చేయకూడదు. చేయడానికి వీలు లేదని స్పష్టమైన శాసనమును మరొకసారి జారీ చేయగలుగుతారా లేదా అని అడుగుతున్నాను. వీటివల్ల గ్రామాలలో సంఘర్షణలు పెరుతున్నాయి. అనేక సంవత్సరాల నుంచి గ్రామంలో ఉన్న గ్రామాధికారులకు దణ్ణం పెట్టుకొని దేవుడిలాగా పూజ చేసుకొని వారి యింటి దగ్గర వెట్టి చాకిరి చేసుకొని 5 ఏళ్ళు, 10 ఏళ్ళు అరక కట్టుకొని పొలం దున్నుకొని

10-40 a.m.

ప్రతిపత్తున్న బీదవాడి భూమి అకస్మాత్తుగా తెల్లవారేసరికి ఎక్విజిషన్‌లో పడుతున్నది. లేపోతే మరొకరికి ఎలాట్ అవుతున్నది, ఆ విధంగా ఘోరమైన అన్యాయం బీ లకు బాక్‌వర్డు క్లాస్ వారికి, హరిజనులకు జరుగుతున్న దానిని గురించి ప్రత్యేకంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. రిజర్వేషన్ విషయ లో కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ క్రైబ్స్, షెడ్యూల్డ్ కాస్ట్స్‌కు బాక్‌వర్డు క్లాస్‌కు సంబంధించి మరో 10 ఏళ్ళు రిజర్వేషన్ పెంచుతూ రాజ్యాంగ చట్టాన్ని సవరించారు. కాని ఆ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ చట్టంలో ఆర్టికల్ 340 క్రింద 15 (4), 16 (4) క్రింద చెప్పబడుతువంటి హక్కులు అనులు పెట్టడానికి ఎందుకు బుద్ధి పుట్టలేదో నా కేమి అర్థం కావడం లేదు. కేంద్ర స్థాయి లో బాక్‌వర్డు క్లాస్‌కు సంబంధించి స్వరాజ్యం రాకముందు నుంచి ఉన్న ఒక చిన్న సౌకర్యం రద్దు చేయడం జరిగింది. స్వతంత్రం వచ్చిన తరువాత బాక్‌వర్డు క్లాస్ వారికి 33 సంవత్సరాలనుంచి ఎలాంటి ఉపకారము, అభివృద్ధి గాని కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరగలేదు అనేది అందరికి తెలిసిన నగ్నసత్యం.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—దేశం మొత్తం మీద బాక్‌వర్డు క్లాస్‌కు ఏదైనా జరిగితే మన రాష్ట్రంలోనే జరిగింది.

శ్రీ గౌతులచన్న :—మన రాష్ట్రంలో చేసినది అంతా ముప్పావుగంట ఏకరువు పెట్టాను.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—ముప్పావుగంట ఏకరువు పెట్టినది మామూలు అలవాటు.

శ్రీ గౌతు అచ్చన్న :—నేను యిలా మాట్లాడడం మామూలు అంటున్నారు. మీరు అలా చెప్పడం కొత్తగా మంత్రి అయిన తరువాత అలవాటులోకి వచ్చినది. అంతవరకులేని అలవాటు మంత్రి అయిన తరువాత పెట్టింది. మరం మనం మాట్లాడుకుంటే కాదు. లోకం గుర్తించాలి. మీరు చేసిన మేలును నేను చెడ్డ అంటే నేను చెడ్డవాడిని అవుతాను. లోకం దృష్టిలో. మీరు బాధ పడనక్కర లేదు. మీరు మేలు చేయకుండా చెడ్డ చేసి మేలు చేశాము అంటే మీరు చాలా అన్యాయాలకు, అపార్థాలకు గురి అవుతున్నారు. దానిని గురించి మన యిద్దరి మధ్య వాదన ఎందుకు? బాక్‌వర్డు క్లాస్ వారికి సంబంధించి మన రాష్ట్రంలో ఏమి జరిందో నేను యివ్వడే మనవి చేశాను చేస్తాము అని చెప్పి ఏ విధంగా చెడగొడుతున్నారో ఉదాహరణ యిచ్చాను. దానిని గురించి చర్చకాదు. ఈ 33 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వస్థాయిలో మెరిటొక్ బాక్‌వర్డు క్లాస్ పూర్‌కు స్కాలర్‌షిప్స్ యిచ్చే ఒకే ఒక సౌకర్యం, స్వరాజ్యం రాకముందు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఉండెను, దానిని 1958 సంవత్సరంలో రద్దు చేశారు. ఉన్న సౌకర్యాన్ని రద్దు చేశారు. ఆర్టికల్ 340లో 15 క్రిందనో 14 క్రిందనో బాక్‌వర్డు క్లాస్ జాబితాలు ప్రకటిస్తాము. మాయొక్క అభివృద్ధి గురించి చర్యలు తీసుకు టాము అనే సూత్రం క్రింద కాక కలేల్కర్ కమిషన్‌ను ఏర్పాటు చేసి ఆ కాక కలేల్కర్ రిపోర్టును చిత్తు కాగితాల బుట్టలో దాఖలు చేసి దానికి యింత

వరకు అతీగతీ లేకుండా చేస్తున్నటువంటి సందర్భం గురించి మన ప్రభుత్వం చెప్పారా? ఏమైనా చేస్తే మన ప్రభుత్వమే చేస్తున్నదని చెపుతున్నారు. అలా చెప్పుకోవడంలో మీకు ఆత్మ విశ్వాసం ఉంటే మీరు ఒక తీర్మానం ద్వారా బాక్‌వర్డ్ క్లాస్‌ను సంబంధించి కాకాకలేల్కర్ కమిషన్ రిపోర్టు తీసి బాక్‌వర్డ్ క్లాస్ జాబితా ప్రకటించి వారికి చెప్పిన సిఫారసులను అమలు పెట్టండి. అధికార రీత్యా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఈ శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరుతూ మీ వద్ద శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పి అమ్మిరెడ్డి (అనపర్తి):—మంత్రివర్యులచే ప్రవేశ పెట్టబడిన ఈ డిమాండ్స్ అన్నిటిని హృదయపూర్వకంగా బలపరుస్తూ నా నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకురాదలిచాను. ఇవ్వాళ ప్రవేశ పెట్టిన డిమాండ్స్ అన్నీ కూడ సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధికి శ్రేయస్సుకు ఉపయోగపడే డిమాండ్స్. ఇళ్ల స్థలాలు చాల ముఖ్యమైన విషయం ఏ గ్రామానికి ఏ శాసనసభ్యుడు వెళ్ళినప్పటికి, ఏ జిల్లా కలెక్టరు ఆఫీస్ దగ్గరకు వెళ్ళినప్పటికి కొన్ని వందలమంది మేము యిళ్ల స్థలాలు 1975 లో పెట్టుకొన్నాము. 1978 సంవత్సరంలో పెట్టుకొన్నాము అవి యిప్పటివరకు రాలేదు. ఎప్పటికైనా వస్తాయా రావా ప్రతి రోజు శాసనసభ్యులు ఆఫీసర్స్ మధ్య చర్చ జరిగే ముఖ్యమైన విషయం. మా తూర్పు గోదావరి జిల్లాలో యిళ్ళ స్థలాల సమస్య చాల ఎక్కువగా వున్నది. డెల్టా ప్రాంతం కావడంవల్ల రైతులకు యిచ్చే కాంపెన్‌సేషన్ ఎకరా రూ. 15 వేలు 20 వేలు ఉండడం వల్ల గవర్నమెంటు వారు కేటాయించిన ఎమౌంట్‌తో ఎక్కువ స్థలాలు యివ్వడానికి వీలు లేక వారు కేటాయించిన ఎమౌంట్ చాల తక్కువ మందికి సరిపోతున్నది. మా జిల్లాలో యిచ్చిన ఎలాట్‌మెంట్ అంతా నా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అప్లికెషన్స్‌కే సరిపోతుంది. ఈ సంవత్సరం కూడా రు. 7 కోట్లు కేటాయించారు. ఈ 7 కోట్లలో చాలవరకు యిదివరకు ఎక్వయిర్ చేసిన వాటికే యిన్‌స్టాల్‌మెంట్స్‌లో యివ్వవలసిన బకాయిలకే సరిపోతుందని అనుకుంటున్నాను. ఈ మొత్తాన్ని పెంచాలి చాల కాలంబట్టి షెడ్యూల్డ్ కాస్టులకు యిళ్లస్థలాలు యిస్తున్నాము. షెడ్యూల్డు కాస్టులలోనే యింకా 20,30 పర్సంట్ యిళ్ల స్థలాలులేని వాసు ఉన్నారు. వారే కాకుండా బాక్‌వర్డు క్లాస్, ఎకనమిక్‌లీ బాక్‌వర్డు క్లాస్ వారందరికి యివ్వాలి అన్నప్పుడు ఈ ఎమౌంట్ ఏరకంగాను సరిపోదని తప్పనిసరిగా ఈ ఎమౌంట్ పెంచాలని మనవి చేస్తున్నాను.

మహిళా సంక్షేమం విషయంలో—డెల్టా ఏరియాలో ప్రత్యేకించి ఉన్న ప్రాబ్లెమ్ లెట్రిన్స్. ఏగ్రామంలోకి వెళ్లినప్పటికి మహిళలకు మరుగుదొడ్లు సదుపాయం లేక ఎంతో యిబ్బంది పడే విషయం వున్నది. ఏ గ్రామంలో ఎంట్రిన్స్‌లో చూసినప్పటికి రోడ్లకు యిరువైపులా మగవాళ్లు సంచరిస్తూ ఉంటే మరుగు దొడ్లకు పోవలసిన పరిస్థితి ఏర్పడింది. అంటే ఎంతో విచారకరమైన విషయం ఇది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. డెల్టా ఏరియాలో ఉన్న

గ్రామాలలో మరుగుదొడ్లు సౌకర్యం మహిళా సంక్షేమం ఫండ్స్‌గాని యితరఫండ్స్ నుంచిగాని ఈ కార్యక్రమం చేపట్టాలని మనవి చేస్తున్నాను. శిశు సంక్షేమ విషయంలో కూడా కొన్ని ముఖ్యమైన విషయాలు చేపట్టాలని మనవిచేస్తున్నాను. Prevention is better than cure. అని ఏదైనా రోగం వచ్చిన తరువాత వేల రూపాయలు ఖర్చు పెట్టే కంటె అసలు రాకుండా నివారణ చేయడం మంచిది అనుకుంటాను. అనేక రకాలైన వాక్సిన్స్ వచ్చినాయి. చాల మంది చిన్న పిల్లలు తల్లి దండ్రుల అశ్రద్ధ వల్ల పోలియో మొదలైన వ్యాధులకు గురై బాధ పడుతున్నారు. పుట్టిన ప్రతి శిశువుకు కంపల్సరిగా యిప్పుడున్నటువంటి వాక్సిన్స్ చేసే ఏర్పాటు చేయాలి. అని శిశు సంక్షేమ మంత్రిగారిని మనవిచేస్తున్నాను.

రిజర్వేషన్స్ గురించి చెప్పారు. పేపరులో చదివాము. మేధావుల వీర్యాన్ని యిన్‌సెమినేషన్ చేసి మేధావులను ఉత్పత్తి చేయాలని యితరదేశాలలో వారంతా పధకాలు తయారు చేస్తున్నారు. మేధావులను మనంభూగిణ హత్య చేస్తున్నామనే అనమానం నాకు వున్నది. ఎంతోమంది తెలివితేటలు గల విద్యార్థులు రిజర్వేషన్ వల్ల పోటీపరీక్షలలో పాల్గొని అభివృద్ధికి రాలేక పోతున్నారు. పుట్టినవారిని మనం అభివృద్ధికి తీసుకురావాలి అన్నప్పుడు వీర్య
10-50 a.m. నేకరణ కార్యక్రమాలు వల్ల ఉపయోగంలేదు. వేద విద్యార్థులు పోటీపడి చదివే అవకాశం కల్పించండి. మిగతా వారితో పోటీని తప్పించడం భావ్యంగా లేదని మనవి చేస్తున్నాను.

రిజర్వేషన్ల విషయంలో ఆ మధ్య ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను రిజర్వుడ్ కాండిడేట్‌గా పాస్ అయ్యాను. కాని, నా పిల్లలకు మాత్రం అది అన్వయించుకోను. నా కొడుకు ఓపెన్ కాంపిటిషన్‌లో పాస్ అయితేనే సెలెక్ట్ చేస్తాను. రిజర్వుడ్ కాండిడేట్‌గా మాత్రం ఒప్పుకోను అని ఆయన అన్నారు. ఇలాంటి సుహృద్భావం షెడ్యూల్డు కాస్ట్సులో, బాక్‌వర్డుకాస్ట్సులో ఎంత మందికి వుంది? ఇటువంటి సుహృద్భావం ఎవరూ చూపించడం లేదు, రిజర్వేషన్ బెనిఫిట్ అట్టడుగున వున్న వారికి, చేలలో పనిచేసే వారు, ఏమీ లేని వారికి సరిగా చేరడంలేదు. సమాజంలో వున్నవారు, అఫిషియల్సుగాని, రాజకీయవేత్తలుగాని వీరే యీ రిజర్వేషన్ సౌకర్యం ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. బలహీనవర్గాల వారికి, మారుమూల, సమాజంలో అట్టడుగున నిజంగా వున్నవారికి యిది అందినప్పుడే యిది సార్థక మవుతుందని, అందుకు పూనుకోవాలని తమద్వారా మనవి జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

*శ్రీ వి. మల్లీందర్‌రావు:—అధ్యక్షా, హరిజన వెల్‌ఫేర్ డిమాండుపై కొన్ని సూచనలు చేస్తాను. దీనికి కేటాయించిన మొత్తం 85861.83 లక్షలు, మొత్తం పాపులేషన్ 65-75 లక్షల మధ్య వున్నది. అంటే ఒక్కొక్కరికి ఆర్ధ రూపాయి కూడా కేటాయించబడలేదన్నమాట. ఇంక, యీ డిపార్టుమెంటు ఏమి స్కీమ్సు తీసుకుంటారో, వాటిని ఎట్లా అమలుజరపగలరో అర్థంకాకుండా వుంది.

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లోను, మొత్తం భారతదేశమంతటా కూడా హరిజనులపై అత్యాచారాలు జరుగుతున్నాయి, వాటిని అరికట్టడానికి ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోవడం లేదు. ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నామంటారు, అవి పట్టా భూములు, హరిజనులు స్వాధీనం చేసుకోవాలంటే భూస్వాములతో పోట్లాటజరగడం, వారు పోలీసులను తీసుకురావడం, పైసలిచ్చి మనుషులనుపెట్టి ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించి తీసుకురావడం, దౌర్జన్యం చేయడం యీవిధంగా జరుగుతున్నది. హైదరాబాద్ చుట్టప్రక్కల మాత్రమేకాదు. యావత్ భారత దేశంలో యిదే విధంగా జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికిూ ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. చేవెళ్లలో హరిజన స్త్రీ మానభంగం జరిగితే నాలుగు వేలు యిచ్చామంటున్నారు. మానభంగం జరగడం, నాలుగువేలు అయిదు వేలు ఇచ్చామనడం ఇదేనా పద్ధతి? అటువంటిది జరగకుండా గట్టి చర్యలు తీసుకోలేదా? ప్రభుత్వం దీనిపై గట్టి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నామంటున్నారు. దాదాపు 65 లక్షలకుపైగా జనాభావుంది. 1958 నుంచి ఇప్పటి వరకు వీరు చెప్పకుంటున్నది 15 లక్షలు యిచ్చామని. పట్టాలు ఇచ్చామంటున్నారు, ఎక్కడ ఇచ్చారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. పట్టాలు వున్నాయి, జాగాలు లేవు, జాగాలున్న వారికి పట్టాలు లేవు. హరిజనులకు యీనాటికి పట్టాలతో ఇళ్ల స్థలాలు స్వాధీనం కాలేదు. మల్కాజిగిరిలో ఒక ప్రాథమిక పాఠశాలలో ఒకసారి తమరు వచ్చి ఉద్ఘాటన చేశారు. అక్కడికి ఇప్పటికీదారి లేదు పోవడానికి. హరిజన వెల్‌ఫేర్ అంటున్నారు, అది సిటీ మధ్యలోవున్న ప్రాంతం, హరిజనులు నివసించేప్రాంతం, పోవడానికి సరిగా దారి లేదు, సిటీ మధ్యలో వున్న ప్రాంతానికే యిట్లా వుంటే ఇంక జిల్లాలలో హరిజన వెల్‌ఫేర్ డిపార్టుమెంటు వారు ఏమి చేస్తారో అర్థం చేసుకోవచ్చు. ఆ ఏరియా వారు మీకు తెలుసు, మీకు కూడా రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఇంతవరకు లాండ్ ఎసైన్ చెయ్యలేదు. చేస్తే పట్టేదారు భూములు ఎసైన్ చేస్తారు, దాని పొసిడింగ్సు తహసిల్దారు, కలెక్టర్సు వద్ద సంవత్సరాల తరబడి పెండింగుగా ఉంటాయి. రంగారెడ్డి జిల్లాలో మచ్చబొల్లారం, తురకపల్లి మొదలైన ప్రాంతాలలో ఇంతవరకు హరిజనులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదు. అక్కడ పోరంబోకు భూములను పట్టదార్లు తాతలనాటివి తమ పేర్లతో లాండ్ రికార్డ్సులో, పట్టాలు పాస్ బుక్స్‌లో నమోదు చేయించుకున్నారు. ఈ సమస్యలను పరిష్కరించి, హరిజనులకు సకాలంగా యీ ఇళ్లస్థలాలు స్వాధీనం చేసేందుకు ప్రభుత్వం పూనుకోవాలి.

హరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్పు యిస్తున్నామంటున్నారు, ఈ స్కాలర్‌షిప్పు. ట్యూషన్ ఫీజు ఎల్లా ఇస్తున్నారో మీకు తెలుసు. ఏప్రిల్ మే నెలల నాటికి అవి వస్తున్నాయి, అప్పుడు వస్తే ఏమి లాభం? జూన్‌లో రావలసినవి యిప్పుడు వస్తున్నాయి. అట్లాగాకుండా, నెలనెలా వారికి, యిని అందజేయడం అవసరం, లేకపోతే మీరిచ్చినందువలన ప్రయోజనం ఉండదు. ఈ

విధంగా షెడ్యూల్డు కాస్టు వారి కొరకు కేటాయించిన డబ్బు చాలాదుర్వి నియోగమవుతున్నది. దీనిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, 800,400 జనాభా వున్నప్పటికి అక్కడ స్కూలు లేదు, గ్రామాల పరిస్థితి యీ విధంగా వుంది సింగిల్ టీచరు స్కూలు అన్నారు, ఆ టీచరు సమితి ఆఫీసు చుట్టూనో మరెక్కడో తిరగడంతప్ప స్కూలుకు రాడు. హాయత్ నగర్ పంచాయితీ సమితి విషయం మీకు తెలుసు. దీనిపై ప్రభుత్వం గట్టి చర్య తీసుకోవాలి.

ఇంక, షెడ్యూల్డు కాస్టు ఫైనాన్స్ కార్పొరేషన్ వుంది. పెద్ద లచ్చన్న గారు రంగారెడ్డి జిల్లాలో అన్ని సౌకర్యాలు జరుగుతున్నాయన్నారు. ఆ జిల్లాలో పరిస్థితి చూస్తే మీకు తెలుస్తుంది. అక్కడ మంజూరు చేయబడిన రుణాలు—4.13 లక్షలు బ్యాంకు సహాయం 16,40 లక్షలు, బెనిఫిషరీస్ సంఖ్య 412 . ఇతర జిల్లాలలో అది వేలసంఖ్యలో వుంది, రంగారెడ్డి జిల్లాలో హరిజనులు ఎంతమంది వున్నారో మీకు తెలుసు రంగారెడ్డి జిల్లాలో చాలా గ్రామాలలో ఇంకా మంచి నీటి వసతి లేదు. హ్యాబిటేషన్ వాటర్ స్కీము అమలు కాలేదు. వెంటనే అక్కడ యీ స్కీమును అమలుజేయవలసి వుంది.

ఇక, హరిజనులకు సంబంధించి ఎంప్లాయ్‌మెంట్ పరిస్థితి ఎట్లా వుందో మీకు తెలుసు రిజర్వేషన్ ఎట్లా అమలుజరుగుతున్నదో కూడా మీకు తెలుసు. యీ కాస్టు సర్టిఫికెట్సు సక్రమంగా పరిశీలించాలి. తమ రిపోర్టులో లింగయ్య గారు కొన్ని విషయాలు దీనికి సంబంధించి చెప్పారు.

It was observed that in some institutions there was no proper
11-00 a. m. scrutiny of caste certificates while appointing Scheduled Castes candidates for the various categories of posts. The Committee therfore recommends that the caste certificates should be closely scrutinised before giving employment. లింగయ్య గారి రిపోర్టులో ఇంకా ఈ విధంగా ఉంది—This Committee recommends the Government to expedite the amendments in the Municipal Corporation, Hyderabad Subordinate Service Rules as desired by the Corporation to enable the Municipal Corporation to extend the concessions to the Scheduled Castes while considering them for the promotion to higher posts in the estabablishment. కంటోన్‌మెంట్ ఏరియా ఉభయ నగరాలలో రిజర్వ్ నియోజక వర్గం. అక్కడ హరిజనుల సంఖ్య ఎక్కువ చూపడం వల్ల ప్రత్యేకించబడింది. మద్రాసు నుంచి వచ్చి అక్కడ సెటిల్ అయినవారు చాలా మంది. వారి అభివృద్ధికి తగిన సహాయం అందడం లేదు. ఏ స్కీములు ఇంప్లిమెంట్ చేయడంలేదు, అక్కడ నిరుద్యోగ సమస్య ఉంది ప్రాగాడాని నీళ్లు, సరైన మరుగు దొడ్లు లేవు రోడ్లు మీరు ట్రాన్స్‌పోర్టు మంత్రిగా రెండు మూడు సార్లు వచినప్పుడు వీళ్ళు బోర్డు వెయ్యాలని వేయించారు వాటికి రిపేర్లు లేవు. కంటోన్‌మెంట్ బోర్డు చేయాలి అంటారు. వారి వద్ద డబ్బు లేదు అక్కడి ప్రజలు గుంటా ప్రభుత్వం సేవే

పన్నులన్నీ కడుతున్నారు. ఏ సూత్రాల పథకం క్రింద కూడా ఏమీ కేటాయించలేదు. వారికి తగిన ప్రాతినిధ్యం కమిటీలలో ఇవ్వాలి. 49 కార్పొరేషన్లు ఉంటే హరిజనుడు చేర్మనుగా ఉన్నది లిడ్‌కాప్‌కు మాత్రమే. మంత్రి వర్గంలో ముగ్గురు హరిజనులు—ఒకరు మాదిగ, ఇద్దరు మాల. వారి మధ్య సమానంగా ఉండేట్లు చేయాలని కోరుతున్నాను. కార్పొరేషన్లలో వారికి ప్రాతినిధ్యము పెంచాలి. కార్పొరేషను ఉద్యోగాల్లో హరిజనులకు రిజర్వేషను ప్రకారము ఇవ్వించాలి. All the parties in Nation are exploiting the conditions of the Scheduled Castes. I request the State Government which is having majority Scheduled Caste Members in their party, to consider them and give proper places because there are some fit persons who can render service to the harijans and harijan welfare. I request the state Government to consider them while appointing Chairmen since they have some knowledge in the concerned departments. I also request that the educational facilities that are now given are not adequate when compared to the neighbouring States of Tamilnadu Kerala. in those states any matriculate boy will get a job. There is job security there. whereas here S.Cs who have registered during 1972 (S.C. Matriculates) are not given jobs. I request the Government should take serious steps to implmement the scheme like the other State of Tamilnadu Kerala and Karnataka. I thank you for giving me time.

శ్రీ టి. అమరసింగ్ (బోత్) :—అధ్యక్షా, సభ వారి ఎదుట ఉన్న సాంఘిక సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లను నేను బలపరుస్తున్నాను. కొన్ని జనరల్ సమస్యలు, కొన్ని నా నియోజక వర్గానికి సంబంధించిన సమస్యలు తమ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. ఐటిడిఏ వారు ప్రధానంగా తీసుకున్న కార్యక్రమం ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి నాలుగవ తరగతి వరకు చదువుకుంటారు. అక్కడ చదువు మ్రుగించిన తరువాత 5వ తరగతికి ఎక్కడకు వెళ్ళాలి? 10వ తరగతి వరకు ఎక్కడ చదవాలి? ఇవి తెలియక సరైన ఏర్పాట్లు లేక చాలా మంది చదువులో అంతరాయం కలుగుతోంది. ఐటిడిఏ వారు విద్యార్థులకు 4వ తరగతి వరకు చదివిస్తున్నారు కాని వారి చదువు ఎంతవరకు కొనసాగుతోంది, ఇంకా పైకి చదువుతున్నారా, అనేదానికి సంబంధించిన నియంత్రణ ఏది లేకుండా ఉంది అందువల్ల చాలా నష్టం కలుగుతున్నది. ఆశ్రమ పాఠశాలల్లో 4వ తరగతి వరకు చదివితరువాత పై చదువుకు వెళ్ళి మెట్రిక్యులేటు అయిన వారు కానిగ్రాడ్యుయేటు అయిన వారు కాని లేరని మనవి చేస్తున్నాను. నోటిఫైడ్ ఏరియాలుగా ఉన్న గిరిజన ప్రాంతాలలో ఎల్‌టిఆర్ సక్రమంగా అమలు జరగడం లేదు. వాటిని అమలు చేయడానికి కృషిచేయవలసిందిగా కోరుతున్నాను. ప్రైవేట్ వెల్ఫేర్ డిపార్టమెంటులో ప్రైవేటువ్యక్తులు కంటె మిగతా వారే ఉద్యోగులుగా ఉన్నారని మనవి చేస్తున్నాను. ఈ విషయం మంత్రి గారి దృష్టికి కార్యదర్శి దృష్టికి తేవడం జరిగింది. ప్రైవేట్ ఏరియాలలో పని

చేసే వారు కూడా చాలా మంది నాన్‌టైబల్సు కాని టైబల్సు కారు, టైబల్సుకు ఉద్యోగాలలో ఎక్కువ అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను సాంఘిక సంక్షేమ విద్యా సంస్థలన్నింటిలోను బోగస్ సర్టిఫికేట్లు ఎక్కువైపోతున్నాయి ఈ విషయం మంత్రి గారి దృష్టికి అధికారుల దృష్టికి తేవడం జరుగుతోంది. స్పెషల్ సెల్ పెట్టినప్పటికి బోగస్ సర్టిఫికేట్ల సంఖ్య పెరుగుతున్నదే కాని తగ్గడం లేదు. ఈ విషయమై జిల్లాల వారీగా గిరిజన సభ్యులతోను కలెక్టరు, ఎస్.పి మొదలైన అధికారులను కూర్చి కమిటీలను వేసినట్లయితే వారు. కొంత చెక్ చేయడానికి వీలుంటుంది. బోగసు సర్టిఫికేట్లసమస్య తీర్చడానికి అవిరామ కృషి చేయవలసి ఉంది.

గిరిజన ప్రాంతాల ప్రజల సౌకర్యము కోసము గిరిజన కార్పొరేషన్‌ని పెట్టారు. గిరిజనులు తమ అటవీ సంపదను తీసుకువచ్చి జి.సి.యం.ఎస్‌కి అమ్ముతున్నారు. గిరిజనులు పండించే కాటన్‌ని కూడ కార్పొరేషన్ కొనే సదుపాయమును కలిపించాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

11-10 a. m. శ్రీ పి శ్రీరామమూర్తి :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు వెనుకబడిన తరగతుల శాఖామాత్యులు. గిరిజన శాఖామాత్యులు ప్రతిపాదించిన పద్దులను పురస్కరించుకొని క్రొన్ని విషయాలను మనవిచేస్తాను. పద్దులను ప్రతిపాదించినపుడు సభ్యులందరూ మాట్లాడే అవకాశం యిస్తున్నారు. కాని మేము ఎంతమొర పెట్టుకొన్నా పద్దులో కేటాయించిన అంకెలు మారవు. ఏరకముగా వారినిర్ణయము వుంటుందో అదే నిర్ణయంమీద ఉంటుంది కాని, శాసనసభ్యులు అంతకావాలని ఇంత కావాలని అడగడమే తప్ప అంకెలు మారవు. సభ్యుల అభిప్రాయం తెలుసుకొని చేస్తే బాగుంటుంది. ఈ అనవాయతీ ఎలా వచ్చినదో కాని పద్దులు ప్రతిపాదించిన తరువాత మేము ఏమిచెప్పినా అరణ్య రోదనే అవుతుంది. ఏరకముగా సామాన్య పరిజలకు ఉపయోగ పడాలనేది సోషల్ వెల్‌ఫేర్ డిమాండులో యిచ్చారు. రాష్ట్రము మొత్తము మీద వున్న జనాభాలో 20 శాతము యస్.సి. యస్.టి వారు వున్నారు. వెనుకబడిన తరగతులవారు 40 శాతము వున్నారు. బడ్జెటు కేటాయింపులు చాలా తక్కువ. వనరులను బట్టి కేటాయింపులు జరిగింది, దీనిని పెంచే అవకాశం లేదనీ చెప్పడం మొదట్నించి అన్ని పద్దులకు వస్తున్న సమాధానమే దీనికి కూడ వస్తుందని అర్థము చేసుకొన్నాము. హౌస్ సైట్స్. మనకు స్వాతంత్ర్యము వచ్చి, ఆంధ్రపరిదేశ్ ఆవతరణ జరిగినతరువాత ఈ రోజు వరకు 60,86,66 ఇళ్ళ స్థలాలమ పంచి పెట్టామని ఈ డిమేండ్‌లో చెప్పారు. చాలా సంతోషము. ఇప్పుడు నేను చెప్పిన జనాభా 20 శాతం యస్.సి, యస్.టి.లు 40 శాతము వి.సి వారని దృష్టిలో పెట్టుకొని కేలిక్యులేట్ చేస్తే 50 శాతానికి పైగా కవర్ చేసినట్లు పేపరుమీద కన్పిస్తుంది. 20 పాయింట్ల ఆర్థిక కార్యక్రమంద్వారా సామాన్య పరిజంను బయటకు తీసుకు వస్తామని అప్పుడు వున్న పరిపుత్వం చాలా ఉధృతంగా ప్రచారం చేసింది. ఇల్లులేని పరిపివారికి ఇల్లు యిస్తామని ఇందిరా గాంధిగారి సిద్ధాంతాలను గ్రామగ్రామానికి పోయి చెప్పడం

జరిగింది. కులముతో సంబంధం లేదు, మతముతో సంబంధము లేదు. ఇల్లులేక ఇబ్బంది పడేవారు ఏ కులానికి చెందినవారైనా, ఏ మతానికి చెందినవారైనా స్థలము యిస్తామని 20 పాయింట్సు ప్రోగ్రాములోవుంది. మిత్రులు శ్రీనివాసుల్ రెడ్డిగారు ఒక నాన్‌అఫిషియల్ రిజల్యూషన్‌ని తీసుకు వచ్చారు. 2 సంవత్సరాలలోపల ఈ ప్రోగ్రామ్ పూర్తి చేస్తాము, ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్ళ స్థలము లేదనే మాట వినపడకుండా చర్య తీసుకుంటామని ఆ నాడు ఈ శాఖను నిర్వహించే మంత్రి పద్మనాభరాజు గారు చెప్పారు. తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి ఇళ్ళస్థలాలు యిస్తాము. అధికార పార్టీ గౌరవసభ్యులు ఈ తీర్మానాన్ని తీసుకు వచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. గౌరవ సభ్యులు ఈ తీర్మానాన్ని డ్రాప్ చేసుకుంటే కొద్దిరోజులలో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తాము అని చెప్పారు. ఆయన దగ్గరనుంచి ఈ పోర్టుఫోలియో మారిపోయింది. అపుడు ఆయన మరిచిపోయి వుంటారు. పీపుల్స్ గవర్నమెంటు అనేదానిలో ప్రజలదగ్గరనుంచి ఓట్లుసంపాదించే నిమిత్తము ఎంతవరకూ ఎన్నికలు జరుగుతాయో అంతవరకూ ఈ స్లోగన్ వుండవలసిందేనా ? నేను కూడా కాంగ్రెస్ ఐ పార్టీ సభ్యుడనే. సామాన్య మానవులదగ్గరకు వెళ్ళాలిమనము, ఇక్కడ కబుర్లు చెప్పే విషయం కాదు. ఈ కార్యక్రమాన్ని తీసుకొన్నామనే శక్తి వుండాలి. ఆ రకమైన ఎంకరేజుమెంటు మాకు యివ్వాలి. అంతే కాని మేము మాట్లాడుతూ వుంటే మమ్ములను క్రిందికి తొక్కే ప్రయత్నం చేయవద్దు. హౌసింగ్ కాలనీస్ వున్నాయి. గతసారి బడ్జెటు పరిసంగ సందర్భములో చెప్పాను. శ్రీకాకుళం జిల్లాలో హౌసింగ్ కాలనీ కన్‌స్ట్రక్షన్‌కి సంబంధించి కొన్ని విషయాలను చెప్పాను. అది చెప్పిన తరువాత నా మీద కరపత్రము వచ్చింది. పేరి సూటి ప్రశ్న. శ్రీకాకుళం జిల్లాలో శ్రీరామమూర్తిగారు దళితవర్గాల వ్యతిరేక శక్తి అని కరపత్రము వేశారు శ్యామలరావుగారిని కూడా వేశారని వారంటున్నారు. ఇక్కడ మాట్లాడినప్పుడు చెప్పాను. కరప్షన్ పూర్తిగా చేయకపోతే నేను రాజీనామా చేస్తాను. ఒక హౌస్ కమిటీవేయండి. హౌస్ కన్‌స్ట్రక్షన్, రోడ్స్ ఫార్మేషన్. లాండ్ అక్విజిషన్‌లో అధికారులు దుర్వినియోగం చేశారు. ఇందులో కరప్షన్ వుందని ఆ రోజున చెప్పాను. ఈ రోజున చెబుతున్నాను. హౌస్ కమిటీ వేయండి. నేను నిరూపణ చేయలేకపోయిననాడు రాజీనామా చేస్తాను. రాజకీయాలనుంచి విరమించుకుంటానని చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను. కాని దురదృష్టవశాత్తు నా మీద కరపత్రము మా కలెక్టరు రంగారావు అనేవారి చేత వేయించి మైక్ పెట్టి చెబుతూ గ్రామ గ్రామములోను పంచిపెట్టిస్తున్నారు. నేను చెప్పినమాటకు నిలబడుతున్నాను. కరప్షన్ లేదని రుజువుచేయండి. ఈ పిటీషన్ ఒకసారి చదవండి. ఒక గ్రామములో ఇళ్ళుకట్టిన సందర్భంలో 10 కిలోల బియ్యము ఇంటికి రు.50-00 లు అక్కడున్న అధికారులు తీసుకొన్నారు అని అక్కడ వున్న హరిజనులు ఈ పిటీషన్‌ని నాకు యిచ్చారు, కలెక్టరు గారికి ఇచ్చారు. సోషల్ వెల్ ఫేర్ మినిస్టర్ గారికి యిచ్చారు. చాలామంది పెద్దలకు పంపించారు. కాని విచారణ జరగలేదు, వేరే కార్యక్రమానికి డబ్బు వుంచాలని చెప్పారు

అని నేను తహశీల్దారుగార్దగరకు పోతే చెప్పారు. ప్రభుత్వ సిద్ధాంతమేమిటీ? ఎందుకు మిగుల్చుకున్నారు అంటే ఏదో చేశాము అన్నారు. ఈ పిటీషన్ ని తమకు పంపుతున్నారు. తమరు చదివి మంత్రిగారికి అందచేయండి.

(పిటిషన్ ని డెప్యూటీ స్పీకర్ గారికి అందచేసిరి)

ఓపెన్ ఎక్వయిరీ చేయించాలని కోరుతున్నాను. ఒకటి మచ్చుకు చెప్పాను. నిరూపణ చేస్తాను అని ఈనాటికి చెబుతున్నాను. లాండ్ ఎక్విజిషన్ కి 1976 లో ఒక ఆదేశమిచ్చారు. సన్నకారు రైతులు వుంటే ఏ పరిస్థితులలోను వారి భూమి తీసుకోనకుండా ఇంకొక భూమి తీసుకోవాలన్నారు. ఈనాడు భూస్వాములు ఎవ్వరూ లేరు లాండ్ సీలింగ్ ఆక్టు వచ్చినతరువాత. అందరూ మామూలు స్వాములే. 18, 20 ఎకరాలకుమించినవారు లేరు. తోటవాడ గ్రామములో 2 ఎకరాలు కల్గిన గేదెల పున్నయ్యశాయడుకు 1 ఎకరం భూమి యివ్వాలన్నారు. వాకు వున్నది 2 ఎకరాలు 1 ఎకరం ఎట్లాయివ్వాలి అంటే తప్పదు యివ్వాలి అన్నారు. ఎకరం తీసుకొన్నారు. తరువాత రాజకీయ కుతంత్రాలతో మిగిలిన ఒక ఎకరం భూమిని కూడ తీసుకొన్నారు. ఇది మన సోషలిజం. ప్రజలను ఉద్ధరించే సిద్ధాంతము. ఒకరికి అన్నము పెట్టేటపుడు ఇంకొకరికి బాధ కల్గించి తీసుకువచ్చే పరిస్థితి కాదు 1976 లో ప్రభుత్వమిచ్చిన ఆదేశాన్ని ఉల్లంఘించారని కలెక్టరుకు చెప్పాను. తహశీల్దార్ కు చెప్పాను. రెవెన్యూ ఇన్స్పెక్టరుకు చెప్పాను. అన్యాయం చేస్తున్నారని నేను అంటే ఏమి చెయ్యాలి, పై అధికారులు చెప్పింది చేస్తున్నాము, మీరు చెప్పింది విన్నాము మీరు చెప్పినదే అమలుచేయాలని ఎక్కడ వుంది అని అన్నారు జిల్లా అడ్మినిస్ట్రేషన్ గురించిమాట్లాడితే తాటికాయంత అక్షరాలతో మా మీద కరపత్రాలు వస్తున్నవి.

మేము తాలూకాలకు వెళ్ళినప్పుడు మమ్మల్ను గౌరవంగా చూసేట్లుగా వుండాలి. అధ్యక్షా, బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాన్ఫరెన్సు జరుపుకొన్నాము. మన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యం క్రింద బ్రహ్మాండంగా జరుపుకొన్నాము. ఆ సభలో 200 తీర్మానాలు రికమెండ్ చేయబడ్డాయి. అవి గవర్నమెంటుకు పంపబడ్డాయి. ప్రభుత్వం ఒక్కదానినైనా ఇంప్లిమెంటు చేసిందా ? అవి గౌరవ సభ్యులకు తెలియటానికి వాటిని టేబుల్ మీద పెట్టారా అని అడుగుతున్నాను. 10 సంవత్సరాలు ఎక్స్టెన్షను ఇచ్చామన్నారు. హరిజనులకు కాని ఇతర బ్యాక్ వర్డ్ క్లాసెస్ వారికిని ఎన్ని సంవత్సరాలు ఇచ్చినా ఉపయోగపడ్డాయా అనేది ఆలోచించాలి. వారి అభివృద్ధికి ప్రత్యేకంగా కార్యక్రమాలు తీసుకొంటేనే అభివృద్ధిలోనికి వస్తారు కనుక వాటిని అమలు జరుపాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) జె. వెంకటేశ్వరరావు (పెనుగొండ) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. కాని ఎంతో ఆవేదనతో బాధతో కాంగ్రెసు ఐ పార్టీకి చెందిన వాడిని కనుక దీనిని బలపరుస్తున్నందుకు చింతిస్తున్నాను. ఇందిరాగాంధిగారి ఆశయాలను ప్రతిబింబించేగా లేదని చెప్పక

తప్పని దుస్థితిలో మమ్మల్ని పెట్టినందుకు విచారిస్తున్నాము. మనం ఎన్ని గొప్పలు చెప్పుకొంటున్నామో అవి మాటలలలోనే కన్పిస్తున్నది. 10 సంవత్సరాల రిజర్వేషన్ యుగం వచ్చింది. ఈ పది సంవత్సరాలలో దళితవర్గాలకు, బలహీన వర్గాల వారికి హరిజనులకు ఈ ప్రభుత్వాలు ఏమైనా చేశాయా అని చిత్తశుద్ధితో ఆలోచిస్తే ఏమీ చేయలేదని ప్రభుత్వ లేక్కలే చెబుతున్నాయి. అంతేకాకుండా 25 పర్సంటు వెనుకబడిన తరగతుల వారికి, 14 పర్సంటు హరిజనులకు రిజర్వ్‌చేశామని చెబితే ఆ సదుపాయం వారికి అందుతున్నదా, అందచేసే యంత్రాంగం ఈ ప్రభుత్వం రూపొందించిందా, ఇదివరకు కల్గిన నష్టాన్ని భర్తి చేయటానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొన్నదా అంటే మృగ్యం అనే చెప్పాలి. ఉదాహరణకు చెబుతాను. మా జిల్లాలో భీమడోలు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరి వుంది. దానిలో అసిస్టెంటు పోస్టు ఎస్. సి. కి రిజర్వ్ చేయబడింది. అక్కడ ఆఫీసు అసిస్టెంటు-అగ్రకులం నుండి వచ్చిన వ్యక్తి ఎం. బసవయ్య అనే అయన వున్నాడు. స్పెషల్ ఆడిట్ రిపోర్టులో అతను ఎన్నో అవకతవకలు చేశాడు. షుగర్ ఫ్యాక్టరి సొమ్ము స్వాహా చేశాడు, బిల్డింగ్ కట్టాడు. ఆస్థి సంపాదించాడు అతని నుండి రికవరి చేయాలి అని చెప్పినప్పటికి అతనిపై చర్య తీసుకోకపోగా బలహీన వర్గాల వారు అతనికి బలై పోయే పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పిస్తున్నది. అందుకు ఎవరు సిగ్గు పడాలని అడుగుతున్నాను. డి. కృష్ణమూర్తి అనే ఎస్. సి. వ్యక్తి అదే పోస్టులో సెంపరరీగా పనిచేస్తూ వుండగా, అతను అప్లికేషను పెట్టినా దానిని దాచేసి ఎంప్లాయి మెంట్ ఎక్స్‌చేంజి నుండి పేర్లు పిలిపించి, ఎస్. సి. లు ఎవరూ లేరని తెల్పి అంతకంటే తక్కువ కేడర్‌లో వుండి మూడు నెలల క్రితం డిస్మిస్ అయిన తన వదినగారి కుమారుడ్ని ఆ పోస్టులో వేయించినా షుగర్ డైరక్టరుకాని, దానికి సంబంధించిన అధికారులుకాని ఏ విధమైన చర్య తీసుకోకపోవటమే దానికి ప్రబల నిదర్శనం. అధికారంలో వున్న వ్యక్తికి చిత్తశుద్ధితో పని చేసి న్యాయం చేకూర్చాలనే భావం లేదని నేను మనవి చేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, ఇక్కడ మాకు మాట్లాడటానికి అవకాశం కూడా ఇంచుమించు అలాగేవుంది. మా అభిప్రాయాలు సభలో వెల్లడి చేయటానికి తక్కువ అవకాశాలు వస్తున్నాయి. మా అభిప్రాయాలు వ్యక్తం చేయటానికి అవకాశంలేని పరిస్థితులు శాసనసభలో వుంటే ఇక బలహీన వర్గాలకు బయట ప్రభుత్వం న్యాయం కలుగ చేస్తుందంటే ప్రజలు ఎలా నమ్మాలి ? అటు ప్రతిపక్షంవారుకాని, ఇటు అధికార పక్షంవారుకాని ఎంతో ఆవేదనతో చెబుతున్న మాటలలో వున్న నిజాన్ని గ్రహించి న్యాయం చేయవలసిన ఆవసరం వుందని మవి చేస్తున్నాను. లచ్చన్నగారు అనేక విషయాలు చెప్పారు. ప్రమోషన్స్ విషయంలో చాలా లెక్కలు చూపించారు. పదేపదే చెప్పటం చర్వితచర్వణం ఔతుంది. కనుక నేను తిరిగి చెప్పదలుచుకోలేదు. ఒకప్పుడు ప్రమోషన్స్‌లో ఇచ్చిన రిజర్వేషన్స్

తరువాత వచ్చిన పెద్దలు రద్దు చేశారు. ప్రభుత్వం ఇవాళ ఇచ్చిన లెక్కల ప్రకారం 14 పర్సంటు గెజిటెడ్ అధికారులు వెనుకబడిన తరగతులకు సంబంధించిన వారు వున్నారు. వారంతా మెరిట్‌లో వచ్చినవారు, జనాభా లెక్కల బట్టి చూస్తే కనీసం 50 పర్సంటు మంది వుండాలి. కనుక వీరిని కూడా పైకి తీసుకురావాలంటే ప్రమోషన్సులో కూడా రిజర్వేషన్ పద్ధతి అమలు జరపవలసిన అవసరం వుంది 10 సంవత్సరాల నుండి వున్న బ్యాక్‌లాగ్‌ను ఎలా పూర్తిస్తారో, దానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అసిస్టెంటు ఇన్స్‌పెక్టర్స్ పోస్టులు వున్నాయి. ఒక్కసారైనా బ్యాక్‌వర్డ్ క్లాసువారికి ఇచ్చినట్లు కనిపించదు. 10 సంవత్సరాల వరకు రిజర్వేషన్ పొడిగించారని చెప్పటం ప్రజలను మోసగించటం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను ఒక పోస్టులో పెంపరరీగా ఒక్కరోజు పని చేసినా పర్మనెంట్ చేయాలన్నారు. సర్వీస్ కమీషన్ వారు 60000 మందిలో 2000 మందిని సెలక్టు చేశారు. ఈ రోజు పెరారీగా సర్వీసులో వున్నవారు 2 వేల మందికి పైగా వున్నారు. సర్వీసు కమీషన్‌లో సెలక్టు అయినవారు మాకు వెంటనే పోస్టింగు ఇవ్వాలని కోర్టును వెళ్లి అర్డరు తెచ్చుకొన్నారు. వారికి పెండింగులో వారికి ఉద్యోగాలు ఇవ్వాలంటే మరో 10 సంవత్సరాలైనా పడుతుంది. ప్రభుత్వం చెప్పే మాటలు ఒక స్లోగన్‌గానే మిగిలి పోతున్నదనే అనుమానం ప్రజలలో వస్తున్నది. దానిని ప్రజా హృదయాల నుండి తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అందుకు ఏవిధమైన చర్యలు తీసుకొంటారో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను. మాకు సంబంధించిన విషయాలు చెప్పాలి, కనుక సైము యివ్వాలని కోరుతున్నాను. కనీసం ఆ వర్గాలకు చెందినవారికి సైము యివ్వకపోతే ఎట్లా? ఒక నిమిషములో ముగిస్తాను. పోతే హాస్టల్సులో వుండే విద్యార్థులకు 25 పర్సంటు ఇస్తామన్నారు. చాలా కళాశాలల్లో గిట్టుబాటు కావడం లేదు. డైరక్టరు, బేక్‌వర్డ్ క్లాసెస్ దృష్టికి మంత్రిగారి దృష్టికి కూడా తెచ్చాను. అయినప్పటికి యింతవరకు తగిన చర్య తీసుకున్నట్లు కన్పించడం లేదు. అందుకని కేవలం ప్రచార ప్రవచనాలుగా రూపొందించడం గాకుండా మనం చెప్పే విషయాలు ప్రజలకు యిచ్చే ఉపన్యాసాలు సక్రమమైనటువంటి పద్ధతిలో అమలు జరిగేట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

11-30 a.m.

(శ్రీ) ఇ. సుబ్బారావు (కూచినపూడి)—అధ్యక్షా, నాకు యిచ్చిన సైము చాలా తక్కువ. అందుకని కట్టే కొట్టే తెచ్చే అన్న విధంగా కొన్ని పాయింట్సు తమ దృష్టికి తెస్తాను. రిజర్వేషన్సు అనేవి ఫార్సుగా వున్నవి. అవి సక్రమంగా జరగడం లేదు. on the face of it, it can be proved. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషనువారు, ఎస్.సి., ఎస్.టి లకు చేసిన రిజర్వేషన్సును పాటిస్తున్నారు. ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు ఒక వేళ ఓపెన్ కాంపిటేషనులో వస్తే వారిని ఓపెన్ కాంపిటేషనులో వెడుతున్నారు, తిరిగి రిజర్వేషను

పాటిస్తున్నారు. కాని మన స్టేటులో మాత్రం ఓవెన్ కాంపిటేషనులో వచ్చిన బి.సి. వారిని ఓవెన్ కాంపిటేషనులో చూపించకుండా రిజర్వేషను కోటాలో చూపిస్తున్నారు. దానివల్ల వెనుకబడినవారు ముందుకురావడం లేదు. ఒక చేతితో యిస్తున్నారు, యింకొక చేతితో తీసుకుంటున్నారు. అందుకని ఓవెన్ కాంపిటేషనులో వచ్చిన బి.సి, ఎస్.సి, ఎస్.టి. లను ఓవెన్ కాంపిటేషనులోనే చూపించి మిగతా బి.సి., ఎస్.సి., ఎస్.టి. లకు చెందినవారికి రిజర్వేషను కోటాలో ఇవ్వాలని కోరుతున్నారు.

పోతే యిండ్లను గురించి చెబుతున్నారు. ఇన్ని యిండ్లు కడుతామని చెప్పడం తప్ప ఎన్ని యిండ్లు ఎంత మందికి కట్టారనేది చెప్పడం లేదు. ఎమ్మ్యా రేట్ చేసి యింత మంది వున్నారు యిన్ని సంవత్సరాలలోపల ఇన్ని యిండ్లు కట్టి వాళ్ళకి యిస్తామని చెప్పడం లేదు. బి.సి., ఎస్ టి., ఎస్.సి., ఇ.సి. లకు చెందిన వారు యింత మంది వున్నారు, యిన్ని సంవత్సరాలలో కట్టిస్తామని ఎస్యూరెన్సు యిస్తే బాగుంటుంది. ఇక హాస్టల్స్ కట్టిస్తున్నారు. హరిజనులకు కట్టించే హాస్టల్సు చాలా అధ్వాన్నంగా వున్నాయి. వాటిలో జరిగే అకృత్యాలను తమ దృష్టికి తెస్తాను. ఒక అమ్మాయి డి. ముద్దులమ్మ, పాలకొండ హాస్టలుతో వుంది. 7-2-1980 నాడు రాత్రి ఆ గ్రామ మునసబుగారు వెళ్ళి ఆ అమ్మాయిని చెరచడానికి ప్రయత్నించేయడం అక్కడ వున్నవారందరు లేచి ఆయనను పట్టుకోపోతే అందరు ఆడపిల్లలు గాబట్టి వారి నుండి పారిపోవడం జరిగింది. ఆ పోయేప్పుడు కళ్ళజోడు, చెప్పులు యితర రసీదులు వుంచడం జరిగింది. ఆ రసీదులు అవి అన్ని మ్యాట్రన్‌కు హ్యాండోవరు చేశాగు. దాని మీద 10 వ తేదీనాడు జిల్లా సంక్షేమ అధికారి రావడం, విచారణ చేయడం, 11 వ తేదీనాడు ఆమె నడవడిక మంచిది కాదని ఆమెను ఆ హాస్టలు నుండి వెళ్ళగొట్టడం జరిగింది. ఆమెకు నిజంగా ఆ దురుద్దేశం వుంటే ఆయనను ఇక్కడికి ఇవ్వాహ్వానించవలసిన అవసరం లేదు. ఈ అమ్మాయే ఏదో నెపముతో బయటకు వెళ్ళవచ్చు. చేసింది చాలా అన్యాయం అయినప్పటికీ మునసబుగారినుండి ఆ వచ్చినతను వెయి రూపాయాలు తీసుకొని అక్కడ మానభంగ ప్రయత్నం జరిగినా ఆ హోస్టలు నుండి ఆమెను వెళ్ళగొట్టడం, ఆమె చదువుకు అవకాశం లేకుండా చేయడం జరిగింది. ఆమె జిల్లా కలక్టరుకు పిటిషను పెట్టుకుంది. నా వద్ద కాపీవుంది అలాంటి అకృత్యాలు జరుగుతూ వుంటే ఆ హాస్టల్స్‌లో రక్షణ లేకుండా వుంచుతూ బ్యాడ్ ఎన్విరాన్‌మెంటులో వాటిని కట్టడం జరుగుతున్నది. Let me know your friends. I will let you know what you are. అనే సామెత వుంది. బ్యాడ్ ఎన్విరాన్‌మెంటులో పెట్టడం వల్ల చిన్న పిల్లలు అద్దంలాంటివారు గాబట్టి వారి మీద ఆ ప్రభావం పడడానికి అవకాశం వుంటున్నది. సక్రమమైనటువంటి స్థలాల్లో హాస్టల్సు కట్టాలని చెబుతున్నాను. అంబర్‌పేటలో ఒక హాస్టలు కట్టించారు. చుట్టుపక్కల వున్న తుక్కునంతటినీ తీసుకువచ్చి మునిసిపాలిటీవారు దాని దగ్గిఱ వేస్తున్నారు. మురికి కూపాలనుండి బయటకు తీసుకువచ్చి మంచి ఎన్విరాన్‌మెంటులో చదువు సంధ్యలు చెప్పిస్తామని తీసుకువచ్చి అటువంటి ప్రదేశములో హాస్టలు కట్టి చుట్టూ చెత్తా

చెదారంవేస్తే దానివల్ల వారికి జబ్బులు రావడం అనారోగ్య పరిస్థితులు ఏర్పడడం జరుగుతున్నది. మునిసిపాలిటీవారు అక్కడ చెత్త పోయకుండా చూడాలి. మలక్‌పేట హాస్టలును అక్కడినుండి షిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది అది బాగానే వుంది. చెడ్డ ఎన్విరాన్‌మెంటులో కడితే బాగుండదు. అది మార్చకుండా చూడాలి. ఒకవేళ మారిస్తే మంచి స్థలములోకి మార్చాలని మనవిచేస్తున్నాను.

పోతే హరిజనులకు యిండ్లు కట్టిస్తామంటున్నారు. ఆ కట్టించే యిండ్లు అన్ని కులాలవారికి కలిపి కట్టిస్తే బాగుంటుంది. అట్లా గాకుండా హరిజనవాడలను యింకొక చోట పెడుతున్నారు అన్ని కులాలు కలసి పోవడానికి అవకాశము వుండడం లేదు. అందువల్ల వారు సోషల్‌గా ముందుకు పోవడం లేదు. ఇంటర్ కాస్టు మేరేజెస్ చేసుకుంటే యిచ్చే కన్సెషన్సు అందరికంటే ముందుగా వారికి యిస్తామంటే వారు ముందుకు రావడానికి వీలుంటుంది. కాస్టులెస్ సొసైటీ ఫార్మ్ కావడానికి వీలుంటుంది. కులమత భేదాలు తగ్గిపోతాయి. ఆరాచకం తగ్గిపోవడానికి వీలుంటుంది. అందుకని ప్రత్యేకమైనటువంటి అవకాశాలు కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ డి.కొండల్‌రావు (చింతపల్లి):—అధ్యక్షా, హరిజన శాఖా మాత్యులు, గిరిజన శాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి పద్దులను బలపరస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గం గిరిజన ప్రాంతము. దానికి సంబంధించి కొన్ని విషయాలు తమ దృష్టికి తెస్తాను. ట్రైబల్ వెల్ఫేరు బడ్జెటు 17 కోట్ల 25 లక్షల 44 వేలు అన్నారు. 28 లక్షల గిరిజనులకు యిది ఎంత వరకు వుపయోగపడుతుంది? ట్రైబల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చు ఎంత అవుతుంది, ఎంత మిగులుతుంది, ఎంతవరకు గిరిజన ప్రాంతానికి వుపయోగపడుతుందని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఇక ఆశ్రమ స్కూల్స్ పెట్టామన్నారు, రెసిడెన్సియల్ స్కూల్స్ పెట్టామన్నారు, చాలా స్కూల్స్ పెడుతున్నారు. కాని పిల్లలు వుండడానికి వసతి గాని టీచర్సు వుండడానికి వసతి గాని స్కూల్ బిల్డింగ్సు కాని తక్కువగా వున్నవి. కొన్ని చోట్ల స్కూల్స్ సాంక్షన్ చేసినప్పటికీ రామకోవెలలో చదువు చెప్పడం తప్ప స్కూల్స్ యింతవరకు ఏర్పాటు చేయడము లేదు. ఆ స్కూల్స్ విషయములో శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

పోతే గిరిజన కార్పోరేషను వుంది. కేవలము గిరిజనులను బాగు చేయాలనే వుద్దేశముతో ప్రభుత్వం దానిని పెట్టింది. అది నా దృష్టిలో గిరిజనుల దోపిడి సంస్థ అనుకుంటున్నాను, గిరిజన అభివృద్ధి సంస్థ అనుకోవడం లేదు. ఇంతవరకు దానివల్ల ఏ గిరిజనుడికైనా వుపయోగం జరిగిందని నా దృష్టికి రాలేదు. ఇక ముందు అయినా గిరిజన కార్పోరేషను కొనుగోలు చేసే వస్తువులను—మైనరు ప్రొడ్యూస్‌కు—మార్కెటు ధరలను తెలుసుకొని ఖరీదు కట్టి యిచ్చే ఏర్పాటు చేస్తేనే గాని వారికి గిట్టుబాటు ధర రాదు. వారికి నిత్యావసర వస్తువులను

చౌక ధరలకు సప్లయి చేయాలి. ఈ గిరిజన కార్పోరేషను హెడ్ క్వార్టర్సు విశాఖపట్నములో వుంది, ఇప్పుడు ఆ హెడ్ క్వార్టర్సును హైదరాబాదుకు మారుస్తున్నట్లు భోగట్టా. ఆ రకంగా మారిస్తే గిరిజనులకు అన్యాయం జరుగుతుంది. గిరిజనుల వ్యాపారం శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలో తప్ప-ఆ ఏజన్సీ ప్రాంతాలలో తప్ప-మరొక చోట లేదు. మిగతా జిల్లాలలో గిరిజనులు తక్కువగా వున్నారు. తప్పకుండా ఆ సంస్థను విశాఖపట్నములోనే వుంచాలని మినిష్టరు గారిని ప్రార్థిస్తున్నాను.

నా నియోజకవర్గంలో ప్లెయిన్ ఏరియాలు మూడు ఫిర్కాలు ఉన్నాయి. 1 -40 a m
ఇంతవరకు కొన్ని గ్రామాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు. ఇళ్ళ స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వము ఎంత అవకాశము ఇచ్చినా అధికారులు భూస్వాముల భూములు ముట్టుకోవడం లేదు, ఎవరైతే భూస్వాములు ఉన్నారో వారి భూములు ముట్టుకోకుండా పేదవారి భూములను ఎసైన్ చేస్తున్నారు. కాబట్టి ఇకముందు అయినా పేదవారి భూములను ఎసైన్ చేయకుండా చూసి పెద్ద భూస్వాముల తాలూకు భూములను ఎసైన్ చేయించి, పేదవారికి, బలహీన వర్గాలకు, హరిజనులకు, వెనుకబడిన కులాలవారికి ఇళ్ళ స్థలాలు కేటాయించాలని మనవిచేస్తున్నాను. మేము ఎన్నో అప్లికేషనులు పెట్టాము. అవి ఏమైనవో తెలియదు. నేను ఒక విషయము హెల్తు మినిష్టరు గారికి చెప్పాను. నా ఏరియాలో సీలేరు ప్రాజక్టు ఉంది. అక్కడ ఎలక్ట్రిసిటి బోర్డు వారి కంట్రోలులో ఉన్నటువంటి డిస్పెన్సరీ ఒకటి ఉంది. ఆ చుట్టు ప్రక్కల గిరిజన పంచాయతీలు ఎన్నో ఉన్నాయి. అక్కడ సుమారు 10 వేలమంది గిరిజనులు ఉన్నారు. కాని ఆ డిస్పెన్సరీలో ఎలక్ట్రిసిటి బోర్డు ఎంప్లాయీస్‌కు తప్ప అక్కడున్నటువంటి నాన్ ఎంప్లాయీస్‌కు కాని గిరిజనులకు కాని ఏ విధమైన వైద్య సౌకర్యం చేయడానికి వీలులేదని, అది ఎలక్ట్రిసిటి బోర్డువారి ఆదేశం అని వారు చెబుతున్నారు. నేను హెల్తు మినిష్టరుగారికి ఈ విషయంలో ఒక రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాను. దానిమీద ఫెసిలిటీసు ఏమీ కలుగలేదు. మా జిల్లా వాస్తవ్యులు, మీకు తెలిసిన వారు, మా పెద్దలు అయిన శ్రీ పద్మనాభరాజు గారికి నేను ఒక విషయము మనవిచేస్తున్నాను. సీలేరు ఒక ఆదర్శప్రాయమైనటువంటి ప్రాజెక్టు. అక్కడ ఒక రెసిడెన్సియల్ స్కూలు పెట్టించారు. అక్కడ ఒక టెక్నికల్ ట్రెయినింగు ఇనిస్టిట్యూట్ పెట్టడానికి సిద్ధపడుతున్నారు. కనుక అక్కడ కంపల్సరీగా ఎలక్ట్రిసిటీ బోర్డువారి ఆధ్వర్యంలో కాకుండా సెపరేటుగా ట్రెయిబల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఆధ్వర్యంలో కాని ఐ.టి.డి.ఎ ఆధ్వర్యంలో కాని ఒక హాస్పిటలు అక్కడ పెట్టించాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట):— అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టినటువంటి డిమాండ్సును బలపరుస్తూ కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత—రెండు సంవత్సరాల నుంచి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చాలా వరకు ఆగిపోయాయని

మనవిచేస్తున్నాను. గత రెండు సంవత్సరాల నుంచి ఇళ్ళ స్థలాలకు నిధులు కేటాయించలేదు. జిల్లాలకు ప్రతి సంవత్సరం ఇవ్వవలసినటువంటి నిధులు ఇవ్వకపోవడం వల్ల కలెక్టర్లు, తహశీల్దార్లు ఇళ్ళ స్థలాలను సేకరించే కార్యక్రమం పూర్తిగా ఆగిపోయింది. నా నియోజక వర్గంలో రామన్నపేట పంచాయతీ సమితిలో, మోతుకూరి పంచాయతి సమితిలో చాలాచాలా ప్రతి సమితిలో 30, 40 గ్రామాలలో ఇళ్ళ స్థలాలు సేకరించలేదు. ఏదో జిల్లా కలెక్టరుకు ఒకటి, రెండు లక్షలు ఇస్తే అది ఇదివరకు సేకరించినటువంటి గ్రామాలలోనివారికి కిస్తులు క్రింద ఇస్తున్నారు. కాని కొత్త స్థలాలు ఇంతవరకు సేకరించలేదు. శాశ్వత గృహనిర్మాణ పథకం కింద ప్రతి బ్లాకులో ఒక గ్రామాన్ని తీసుకుంటామని చెప్పారు. మా రెండు పంచాయతి సమితులలో ఒక్క గ్రామం కూడా ఇంతవరకు తీసుకోలేదు. కాబట్టి ఇకముందు అయినా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. పోయిన సంవత్సరం 157 వెనుకబడిన తరగతుల హాస్టల్స్ ప్రారంభిస్తామని చెప్పారు. కాని ఇంతవరకు ఒక్క హాస్టలును కూడా తెరువలేదు. ఈ సంవత్సరం 50 హాస్టల్స్ ఇస్తామని చెబుతున్నారు, చాలా సంతోషం కాని పోయిన సంవత్సరం ఏవైతే కమిట్ అయ్యారో అవి ఈ సంవత్సరాంతానికి ఇవ్వాలని మనవిచేస్తున్నాను. గతసంవత్సరం వెనుకబడిన తరగతుల మహాసభ జరిపించారు. శ్రీ పి. శ్రీరామమూర్తిగారు చెప్పినట్లు దానిలో ఎన్నో సూచనలు చేయడం జరిగింది. బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు ఉన్న 25% రిజర్వేషన్సును 40 చేయాలని తీర్మానం చేయడం జరిగింది. కాని దానిని అంతవరకు అమలు చేయలేదు. జనాభాలో 40% ఉన్నటువంటి బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి అది చేయడం సముచితమని మనవిచేస్తున్నాను. స్టూడెంట్సు మాసేజ్డు హాస్టల్స్‌లో జిల్లాకు కొన్ని సీట్సు కేటాయిస్తున్నారు. ఆ జిల్లాలో ఉన్న తాలూకాలను చూసి ఆ విధంగా ఉన్న సీట్సును విభజించి అన్ని తాలూకాలకు సమానంగా ఇస్తే అక్కడున్నటువంటి బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి సీట్సు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగ కాకుండా జిల్లా లెవెల్‌లో పంచితే ఒక్క జిల్లా హెడ్ క్వార్టర్సులోనే ఆ సీట్సు ఎలాట్ అవుతున్నాయి. తాలూకాలలో ఉన్న బ్యాక్‌వర్డు క్లాసెస్ స్టూడెంట్సుకు ఒక్క సీటు కూడా ఇవ్వడం లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు ఉద్యోగాలలో కావి ఎడ్యుకేషను ఇన్‌స్టిట్యూషన్సులో కాని రిజర్వేషన్సును అమలుపరుస్తున్నట్లుగా ప్రమోషన్సులో కూడా అమలు చేస్తే బాబుగా ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రాజరత్నం (పాలకొండ):— అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేయదలచుకున్నాను. మన రాష్ట్రంలో హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం చేబట్టిన కృషిని నేను అభినందిస్తున్నాను. హరిజనులకు ఇళ్ళ స్థలాల సేకరణలో జిల్లా కలెక్టర్లు అనేక చికాకులు పెడుతున్నారు. నా నియోజక వర్గంలోని చిన మంగళాపురం అనే గ్రామంలో కలెక్టరు సన్నకారు రైతులను అనేక ఇబ్బందులు

పెట్టి ఇప్పటివరకు ఇళ్ళస్థలాలు ఇవ్వలేదు అటు హరిజనులకు ఇళ్ళస్థలాలు లేకుండా ఇటు రైతులకు సుఖం లేకుండా ఆ కలెక్టరుగారు హెరాస్‌మెంటు చేస్తున్నారు. అక్కడి ఉద్యోగులు కూడా సరైన పద్ధతులలో లేరు హరిజనులకు, బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి రిజర్వేషన్సును మన ప్రభుత్వం ఇస్తుందని చెప్పడమే కాని ఆమలు జరగడం లేదు. హరిజనుల అభివృద్ధిపట్ల అనేక కార్యక్రమాలు చేబడుతున్నామని చెప్పడమే కాని వాటిని అధికారులు సక్రమంగా అమలు చేయడం లేదు. అపలు హరిజనులకు ఇళ్ళు కట్టాలనే ప్రయత్నం చేస్తున్నారా లేక తగవులు పెట్టి కాలక్షేపం చేయాలని చేస్తున్నారా అని అడుగుతున్నాను. ఇంతకుముందు సుబ్బారావుగారు చెప్పినట్లు హాస్టల్సులో హెరాస్‌మెంటు జరుగుతున్నది. పాలకొండ గ్రామం నా నియోజక వర్గంలోనిది. ఆ వి. ఎమ్ గారి గురించి మిత్రులు శ్రీ పి శ్రీరామమూర్తిగారు అనేకసార్లు స్టేలు తీసుకొనివచ్చి పోస్టు చేయించారు. ఈ విషయంలో రెవిన్యూమంత్రిగారు చెప్పినా ఆ జిల్లా కలెక్టర్ పట్టించుకోలేదు. దీనిపైన మిత్రులు శ్యామలరావుగారు, శ్రీరామమూర్తిగారు చెప్పారు. ఆ కలెక్టర్ పైన ప్రివిలేజి మోషన్ కూడా ఉంది. ఆ జిల్లాలో సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు అయిన శ్రీ బాబూరావుగారు ఒక లక్ష 60 వేల రూపాయలను దుర్వినియోగం చేసారు. 29-2-1930 వ తేదీన మేము శ్రీ రామన్నగారికి ఒక రిప్రజంటేషన్ ఇచ్చాము, దానిని ఎంక్వయిరికి పెట్టారు. మొన్న 6వ తేదీన జాయింట్ డైరక్టరుగారు శ్రీకాకుళం వెళ్ళి ఎంక్వయిరీ చేసారు. ఆ ఎలిగేషన్స్ అన్నీ ప్రూవ్ అయినాయి. అవి ప్రూవ్ అయినా ఆయనమీద ఎటువంటి చర్య తీసుకోకుండా వారిని ట్రాన్స్‌ఫర్ చేసారు ఆయనను వెంటనే సస్పెన్షనులో పెట్టాలని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఆయనమీద తీసుకోవలసిన చర్యలను కూడా తీసుకోవాలని మనవిచేస్తున్నాను హరిజనులకు రిజర్వేషన్సు సక్రమంగా జరగడం లేదు. రాజకీయంగా పలుకుబడి ఉన్నటువంటివారు, అఫిషియల్సులో పలుకుబడి ఉన్నటువంటివారు దీనిని సద్వినియోగం చేసుకొంటున్నారు. అక్కడున్నటువంటి హరిజనులకు ఇది ఎంతమాత్రమూ ఉపయోగించలేదని మనవిచేస్తున్నాను. కాబట్టి వారికి సరైన అవకాశాలు కల్పించాలని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

سری سلطان صلاح الدین اویسی (حارسنار) :— جناب اسپیکر صاحب۔ یہاں دو تین مطالبات زیر یعنی بہبودی قبائل ۔ سماجی بھلائی اور سیاحت ملا کر پیش کئے گئے ہیں۔

శ్రీ కె. రంగారావు :— ఇది మాకు ఎవరికి తెలియదు ఒవాసీగారు తెలుగునేర్చుకోలేదు.

سری سلطان صلاح الدین اویسی :- آپ کو حیدرآباد آکر اتنا عرصہ ہوتا ہے لیکن آپ کیوں اردو نہیں سیکھے ۔ اگر یہ اسمبلی آندھرا میں رہتی اور آندھرا پردیش کا پایہ تخت آندھرا ہوتا تو میں ضرور تلگو سیکھہ لیتا۔ آخر یہ سامراجی ذہنیت کب تک کہ ہاری زبان سیکھہ لیجائے ہاری

تہذیب اختیار کیجائے۔ آپکو حیدرآباد جیسا اچھا پایہ تخت مل گیا پھر آپ کیوں اردو نہیں سیکھتے۔

میں یہ کہہ رہا تھا کہ جو مطالبات پیش کئے گئے ہیں وہ بڑے اہم ہیں۔ سب سے پہلے یہ کہ حیدرآباد میں آج کل اتنی روشنی نظر آتی ہے اور ایسے مقامات پر نظر آتی ہے کہ بقول شاعر

روشنی بانٹ لی ابھرے ہوئے میناروں نے

بڑی روشنی بڑی چہل پہل کیگئی ہے۔ اور بڑے زور و شور سے سیاحت کے تعلق سے ذکر کیا گیا ہے۔ لیکن آپ جانتے ہیں کہ محض روشنی لگانے سے کچھہ نہیں ہوسکتا۔ اس کے لئے ٹھوس بنیاد پر منصوبہ بنانا چاہئے۔ یہ بتایا گیا کہ حال ہی میں چیف منسٹر صاحب کی صدارت میں کانفرنس ہوئی۔ یہ بڑے تعجب کی بات ہیکہ جب کبھی کسی چیز کا ذکر آتا ہے تو اسمیں چیف منسٹر صاحب کا نام ضرور آجاتا ہے۔ جسطرح ہر کام کے شروع کرنے سے پہلے اللہ کا نام لیا جاتا ہے اس طرح ان کا نام بھی آتا ہے۔ ان کی صدارت میں ایسا ہوا۔ انکی صدارت میں ویسا ہوا۔ یہ عجیب و غریب بات ہے۔ آپ جب کوئی کام کرنا چاہتے ہیں تو اس کے لئے ٹھوس منصوبہ بنائیے۔ حسین ساگر کا ذکر کیا گیا کہ اس کو خوبصورت بنایا جائیگا۔ حیدرآباد شہر کو جو لوگ باہر سے آتے ہیں وہ اس حسین ساگر پر سے ہی گزرتے ہیں۔ پہلے یہی حسین ساگر حیدرآباد کی خوبصورتی میں اضافہ کا باعث تھا لیکن اب دیکھنے میں تو معلوم ہوتا ہے کہ اس میں بیل بھری ہوئی ہے۔ اور گزشتہ چار پانچ برس سے اس کا یہی عالم ہے۔ تالاب اور اسکی خوبصورتی ختم ہوگئی۔ ہر طرف جھاڑ اور بیلیں نظر آتی ہیں اب سیاحت کی منسٹر صاحبہ کہہ رہی ہیں کہ اسکو اچھا کیا جائیگا۔

کچھہ عرصہ پہلے میرے پاس ناگرجوناساگر کے کبر ٹیکر صاحب آئے تھے کہ ان کو ہٹادیا گیا ہے۔ میں روڈا مستری صاحبہ کے پاس گیا اور ان سے کہا کہ اس آدمی کا یہ حال ہے۔ انھوں نے اسکی شکایت کی اور کہا کہ یہ شخص سامان توڑ پھوڑ دیتا ہے وغیرہ وغیرہ۔ اس کے اوپر کئی چارجس ہیں۔ مجھے افسوس ہوا کہ خواہ مخواہ میں نے اس آدمی کی سفارش کی۔ بعد میں اس شخص نے مجھے بتایا کہ جو الزامات لگائے گئے ہیں وہ ان تاریخوں میں وہاں نہیں تھا۔ میں نے کہا کہ منسٹر صاحب ذمہ دار شخصیت ہیں ہم ان کی بات کو صحیح سمجھتے ہیں۔ لیکن اس شخص نے تمام متعلقہ کاغذات بتائے۔ تھوڑے دن کے بعد آپ نے اس شخص کو پھر رکھہ لیا۔ میں صرف اتنا ہی کہنا چاہتا ہوں کہ جب

تک اچھی طرح تحقیق نہ کرلی جائے کسی کو برا سمجھنا یا اسکو سزا دینا مناسب نہیں ہے۔ یہ عجیب و غریب طرز عمل ہیکہ دو دن ادھر رہتے ہیں اور دو دن ادھر۔ یہ طرز عمل ملیریا بخار کی طرح معلوم ہوتا ہیکہ دو دن میں تیز ہوجاتا ہے اور دو دن میں اتر جاتا ہے۔

حیدرآباد کے قریب گنڈی پیٹ کا تالاب ہے جو ایک تفریحی مقام ہے۔ لیکن کوئی شریف آدمی اپنی فیملی کے ساتھ وہاں نہیں جاسکتا۔ کیونکہ وہاں فاحشہ عورتوں کو لاکر استعمال کیا جاتا ہے۔ وہاں کوئی شریف آدمی نہیں جاسکتا اور نہ لڑائی جھگڑا مول لے سکتا ہے۔ وہ تفریح کی خاطر جاتا ہے لڑنے کے لئے نہیں۔ وہاں ایسے واقعات کی روک تھام کی جانی چاہئے۔ یہ عجیب و غریب اتفاق ہے کہ عثمان ساگر قریب ہی ہے لیکن خود وہاں کے رہنے والوں کو پینے کا پانی نہیں ملتا۔ اور جو پانی ملتا ہے وہ صاف نہیں کہا جاتا۔ اس پر توجہہ کرنے کی ضرورت ہے۔ ایک اسکیم چار مینار کو خوبصورت بنانے کی ہے۔ لیکن اسکے متعلق کوئی ٹھوس منصوبہ نہیں ہے۔ وہاں پارک وغیرہ لگایا جائے یا آب جسطرح مناسب سمجھتے ہیں اسکو خوبصورت بنانے کا انتظام کیا جائے۔ حیدرآباد میں جو لوگ باہر سے آتے ہیں وہ یہاں کی پرانی عمارتیں دیکھنے آتے ہیں۔ تاکہ یہاں کی قدیم تہذیب اور اسکے تمدن کا اندازہ ہوسکے۔ نئی عمارتیں تو امریکہ اور برطانیہ میں بہت سی نظر آتی ہیں۔ اگر ان عمارتوں کو خوبصورت بنایا جائے تو اچھی بات ہوگی۔

سماجی بھلائی کے بجٹ کے تعلق سے میں عرض کرونگا کہ یہ عجیب و غریب سماجی بھلائی ہے۔ جب آپ سماج کی بھلائی کرنا چاہتے ہیں تو اس کے لئے کوئی ٹھوس منصوبہ بنایا جائے۔ میں ہریجنوں اور پسماندہ طبقات کی بھلائی کے خلاف نہیں ہوں لیکن اس کو مذہب کی بنیاد پر نہ کیجئے۔ کیا یہی آپ کا سیکیولرازم ہے جسکو بیان کرتے کرتے آپ کی زبان سوکھہ جاتی ہے۔ کیا یہی آپ کا سوشلزم ہے۔ میں ان مسائل میں نہ جانے ہوئے اتنا ہی عرض کرونگا کہ آمدنی کی بنیاد پر غریبوں کو مراعات دیجئے۔ لیکن آپ مذہب کی بنیاد پر مراعات دینا چاہتے ہیں۔ مثال کے طور پر میں یہ کہونگا کہ جگ جیون رام دولت مند آدمی ہیں لیکن ان کے بیٹے کو نوکری مل جاتی ہے۔ لیکن ایک غریب مسلمان رکشا چلانے والا ہے اسکو نوکری نہیں ملتی۔ ایک منسٹر ہے۔ ایک سکریٹری ہے لیکن چونکہ وہ ہریجن ہے اس لئے ان کے بچوں کو نوکری مل سکتی ہے۔ ایک غریب مسلمان رکشا ران ہے لیکن اسکو

نوکری نہیں مل سکتی - یہ کانگریس کی عجیب و غریب پالیسی ہے - حیدرآباد کے جاگیردار اپنے نوکروں کو سلائی وغیرہ میں افیون ملا کر کھلایا کرتے تھے تاکہ وہ لوگ ان کی نوکری چھوڑ کر نہ جائیں - اسی طرح آپ بھی ہریجنوں کو ان کے ووٹ لینے کی خاطر مراعات کی افیون کھلا کر اپنے ساتھ رکھنا چاہتے ہیں - ایک ہریجن ڈاکٹر کو گریس مارکس دے کر پاس کیا جاتا ہے لیکن اگر مجھے معلوم ہو کہ یہ ڈاکٹر گریس مارکس حاصل کر کے پاس کیا ہے تو میں اپنی زندگی خطرہ میں ڈالنے کے لئے اس کے پاس نہیں جاونگا - اس کا نتیجہ یہ ہوگا کہ وہ ڈاکٹر ترقی نہیں کرسکے گا - اسکی زندگی تباہ ہوجائیگی - اس کو کامپیٹیشن میں آنے دیجئے - اچھی تعلیم دیجئے - ان لوگوں کو آپ غلامی کا دارو کب تک پلاتے رہینگے - ہریجن کارپوریشن کا ذکر کیا گیا اور کہا گیا کہ اسکے ذریعہ زمنات تقسیم کی جائینگی - لیکن اس کے لئے مذہبی امتیاز کیوں برتا جاتا ہے - جھونپڑیوں میں رہنے والے ہریجن کارپوریشن سے قرضہ لے کر پکا مکان بنالیتے ہیں لیکن ان ہی جھونپڑیوں میں رہنے والا مسلمان اس امداد سے محروم رہتا ہے - وہ پوچھتا ہے کہ آخر میں نے کیا قصور کیا ہے - یہ معشوقانہ انداز کب تک - آپ اس امداد کو کسی فرقہ سے متعلق نہ رکھیں - یہ کہا گیا کہ کارپوریشن کی جانب سے ہاسٹلس بنائے جائینگے میں کہونگا کہ جتنے بھی غریب ہیں ان کے لئے ہاسٹلس بنائے - یہ کہا گیا کہ فرقہ وارانہ ہنگاموں میں غریبوں کو امداد دی گئی لیکن میں یہ پوچھنا چاہتا ہوں کہ شہر حیدرآباد کے لوگوں کو کیا امداد دیگئی - پہلے تو صرف زبانی جمع و خرچ ہوا کرتا تھا لیکن اب ڈھٹائی سے ذکر کرتے ہیں کہ ہنگاموں کے متاثرہ افراد کو مدد دیگئی لیکن یہاں کوئی مدد نہیں دیگئی - میں آخر میں اتنا ہی کہونگا کہ سماجی بھلائی کے کاموں کو اچھے طریقہ پر چلایا جائے -

میں آپ کا شکریہ ادا کرتے ہوئے اپنی تقریر ختم کرتا ہوں -

12-00 noon

శ్రీ ఎ రాజారాం (బుగ్గారం) :— అధ్యక్షా, ఈ రోజు ప్రతిపాదించిన పద్దులపై నా అభిప్రాయాలు తెలియజేస్తున్నాను. వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి మంత్రిగారు ప్రవేశపెట్టిన విషయాలను సవివరంగా ఆలోచిస్తే ఏమంత పెద్ద మార్పుగా లేదు. అయినా దాని విమర్శించదలచుకోలేదు. గత ప్రభుత్వాలు చేపిన దానికంటే మెరుగ్గా ఉంది. ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయింది. చేయవలసింది ఎంతో ఉంది. ఈ 175 మంది సభ్యుల్ని ఎన్నుకున్న ప్రజల్లో హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారే అధిక సంఖ్యాకులు అన్న విషయాన్ని మంత్రులు గాని, ముఖ్యమంత్రిగాని, మేము గాని

ఎవ్వరము మరవలేము. వారి మేలు గురించి బడ్జెట్‌లో పెట్టిన విషయాలు చూస్తే వారిని మరచిపోతున్నామా అని అనిపిస్తుంది. ఈ మూడు బడ్జెట్‌లలో దాదాపు 55 కోట్ల రూపాయలు చూపిస్తున్నారు. అందులో ఉద్యోగులకు ఖర్చు ఎంత ఉంది? ఈ వెనుకబడిన ప్రజలకు 10 కోట్ల రూపాయలు చూపిస్తున్నారు. దీనితో ఎంతవరకు వీరిని బాగుచేయగలుగుతాము అనే విషయం రాజారాం గారు మరచిపోయారు. మా పార్టీ నాయకుడు వెనుకబడిన తరగతి వారిని ఆర్థికమంత్రిగా నియమించారు. డబ్బు వారికి ఇచ్చారు. ఎంతయినా ఖర్చు పెట్టమన్నారు లిమిట్ పెట్టలేదు మరి వారు ఎందుకు సంకోచిస్తున్నారు? పద్మనాభరాజుగారికి మాయందు భక్తి లేదు. శ్రీరాములునాయుడుగారిని, రంగారావుగారిని పెట్టారు వారు వచ్చి కూడా ఏమంత మార్పు తెచ్చారో తెలియదు. గత సంవత్సరం ఉన్నంతే ఒకటి, రెండు లక్షలు అటూ ఇటూగా ఉంది. ఎన్నడు వీరిని బాగుచేస్తాము? ఏ విధంగా తృప్తిపరుస్తారు? ఎక్కడెక్కడ అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి ఆనే విషయంలోకి నేను పోవడం లేదు. ఏ ప్రభుత్వం ఉన్నా కొన్ని అక్రమాలు జరుగుతూనే ఉంటాయి. వాటిని కలెక్టర్ల దృష్టికి, మంత్రుల దృష్టికి. అసెంబ్లీ దృష్టికి తేవాలి. ముఖ్యమైన విషయాలపై, 50, 55 కోట్లతో ఈ మూడు తరగతుల వారిని ఏవిధంగా బాగుచేస్తారు. అనేది విచారకరమైన విషయం. కలెక్టర్లు ఇంతవరకు హరిజనులకు కేటాయించేందుకు స్వాధీనం చేసుకున్న భూములకు చెల్లింపులు ఇవ్వవలసినవి ఉన్నాయి అంటారు. గ్రామాలల్లో హరిజనులేకాకుండా వెనుకబడిన తరగతుల వారు కూడా ఉంటారు. తెలుగువాళ్లు, బోయవాళ్ళు, మున్నూరుకాపులు ఇలా ఎన్నో తరగతులవాళ్ళు ఉన్నారు. గ్రామాలలో వీరు ఎంతో హీన స్థితిలో ఉన్నారు. హరిజనులకంటే వీరే పెచ్చుసంఖ్యలో ఉన్నారు. హరిజనులకంటే కూడా ఇళ్ళు లేక బీదస్థితిలో ఉన్నారు. కొన్ని గ్రామాలల్లో హరిజనోద్ధరణ ఉద్యమం మీద శ్రద్ధ చూపించినంతగా కలెక్టర్లు ఈ వెనుకబడిన తరగతులనుగురించి పట్టించుకోవడం లేదు. నూరు మంది హరిజనులకు ఇస్తే పదిమంది వెనుకబడిన తరగతులవారికి కూడా ఇవ్వడం లేదు.కనుక ప్రభుత్వం బాధ్యత తీసుకొని బ్యాంకుల నుంచిగానీ ఎల్. ఐ. సి. నుంచి గానీ రుణాలు తీసుకొని అయినావారే వాళ్లకు ఇళ్లుకట్టించే కార్యక్రమం చురుకుగా తీసుకోకపోతే వారి ఓట్లవల్ల వచ్చి వారినే మరచిపోయినవారం అవుతాము, పల్లె పట్టాలవారు ఆ వేదవర్గాలవారు మీరు ఏదో చేస్తారని మీకు ఓట్లు ఇచ్చారు, మీరు వారికి చేసింది ఏమీ లేదు పని విమర్శిస్తారు, గ్రామాలలో స్త్రీలు మలమూత్రాలకు పోవాలంటే మరుగుదొడ్లు లేకా చాలా అవస్థ పడుతున్నారు. ఆమరుగుదొడ్ల వ్యవస్థకు ఈ బడ్జెట్‌లో ఏమీ లేదు. బిక్షకులు చాలామంది ఉన్నారు. వారికి బడ్జెట్‌లో ఏమీలేదు. జోగులకు, పార్వతులకు కలిగిన అక్రమ సంతానం విషయం పట్టించుకోకుండా వదిలివేస్తున్నారు. పార్వతులు అని గ్రామాలలో [illegible] ముందు ఉంటారు. నిజామాబాదు జిల్లాలో జోగులు ఉన్నారు. గ్రామాలలో

వీరుభర్తలు లేకుండా ఉంటారు. వారికి కలిగే సంతానానికి ఏమి సంక్షేమం చేస్తున్నారు అని ఎవరూ పట్టించుకోవడం లేదు. అంధ్రా ప్రాంతంలో ఇంకా రక్షకులు వేసుకొనివారు ఉన్నారు, గోచీలు పెట్టుకునే పురుషులు ఉన్నారు, ఈనాగరికతను ఎప్పుడు మార్చాలి ? ప్రభుత్వం దానికి పూనుకోవాలని కోరుతున్నాను, వారికి బడ్జెటులో ఎక్కువ కేటాయించాలి, 10 కోట్లతో ఈ వెనుకబడినవారు బాగుపడడం జరగదు, అర్థికమంత్రి రాజారాంగారు వీరిని ఎట్లా మరచిపోతున్నారో నాకు బాధకలుగుతున్నది, వారిచేతిలా డబ్బు పెట్టిన వ్యటికి మాకు ఏమాత్రం చేయడం లేదు. శ్రీరాములునాయుడు గారిని, రంగారావుగారిని ఇప్పుడైనా వీరి సంక్షేమానికి చురుకుగా కృషి చేయమని కోరుతున్నాను, సప్లిమెంటరీ డిమాండ్సు ప్రవేశపెట్టి అయినా సరే వీరిని బాగుచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ సెలపు తీసుకుంటున్నాను.

12-10 p.m.

(శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— అధ్యక్షా, ఈరోజు ప్రవేశపెట్టిన హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేము బడ్జెటు ప్రజానీకానికి ఆశలు రేకెత్తించే విధంగా లేదు. సాంఘిక న్యాయం సోషలిజమ్ వైపు పోతున్న టువంటి సమయంలో ఈ వెనుకబడిన వారల అభ్యుదయం ఎంతైనా అవసరం ఈడిమాండ్సులో కేవలం 60, 70 కోట్లు దీనికి పెట్టినంతమాత్రాన వారి అభ్యుదయం ఏ మాత్రం కూడా చేయలేము. ప్రభుత్వాలు సమసమాజం తీవ్రంగా వైపు వెళ్లేవి ఉన్నప్పటికీ ఈ బడ్జెటు పద్దులో ఇచ్చిన కేటాయింపులను సభ్యులు తీవ్రంగా విమర్శించడంజరిగింది. ఈబడ్జెటు మామూలు ధోరణిలోనే కనిపిస్తున్నది కానీ పరిశీలించేవారికి మనం ఏమీ చేయలేము అని తెలుస్తున్నది. మాటలకు ప్రాధాన్యత ఇవ్వకుండా చేతలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కేటాయించిన డబ్బు ఎంత ? హరిజనులు ఎందరు ఉన్నారు ? హరిజన కుటుంబాలు ఎన్ని ఉన్నాయి ? వారికి ప్రధానమైన హౌసు సైట్సు ఎందరికి ఇస్తున్నాము అనేది చూడాలి. వీరందరికి కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చేదానికి వీరిలో ఎంత మందికి ఎలిజిబులిటీ ఉంది అనే విషయంలో మన దగ్గర సరయిన అంచనాలు ఉన్నాయా అంటే లేవు. అదే విధంగా గిరిజనులు ఈ రోజు ఎక్కడో కాలవగట్ల పైన రోడ్ల ప్రక్కల నివసిస్తూ, దుర్భరంగా బ్రతుకుతున్నారు. వారి విషయములో కూడా సరయిన అంచనాలు ఉన్నాయా అంటే లేవు. మనము కేటాయించిన డబ్బు, గౌరవ సభ్యులు చెలిబుచ్చినట్లు. సేలరీస్‌కి పెట్టుబడులకే పోతుంది కాని వారి సంక్షేమం కొరకు ఆశించిన దానిని అమలులో పెట్టలేకపోతున్నామని చెప్పడానికి చాలా విచారముగా ఉంది. హరిజన, గిరిజన వెనుకబడిన వారికి ఇళ్ళస్థలాల కొరకు రూ. 7 కోట్లు కేటాయించాము. ప్రతిపాదన సంవత్సరం రూ. 8 కోట్లు కేటాయించారు. కాని మనము ఇవ్వవలసిన దానికి ఈ డబ్బు సరిపోదని, ఈ మొత్తము చాలా తక్కువని చెప్పకతప్పదు. కనీసం వీరందరికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని మనము అన్నప్పుడు మనమున్న ఈ మూడు సంవత్సరాల కాల పరిమితిలో మనము ఆశించిన విధముగా ఈ చేద ప్రజానీకానికి జవాబు చెప్పే

పరిస్థితిలో లేము. యస్.సి. యస్.టి. బిసిలకు గ్రామాలలో గాని టౌన్స్‌లో గాని వారు బ్రతికేలను కొనుక్కోడానికి గాని, వ్యాపారము చేసుకొనే దానికి గాని వారు లోన్స్ కొరకు అప్లికేషన్సు పెట్టుకుంటూ ఉంటే యస్.సి, యస్.టి, బిసి వైనాన్సు కార్పొరేషన్సు మార్జినల్ మనీ వారేదైతే ఇస్తున్నారో దాని గురించి వీరు పరిశీలిస్తున్నారు ఏమో గాని బ్యాంక్సు దగ్గరకు అప్పుల కోసం పోయినప్పుడు నిరాశ నిస్పృహా ఎదురవుతోందని ఇది సిగ్గుచేటుగాను, బలంపుగాను ఉందని మనవి చేస్తున్నాను. ఈ రోజు యస్.సి, యస్.టి, బిసిలకు చెందిన వారు లోన్స్‌కు అప్లయి చేసినప్పుడు వారి ఎలిజిబిలిటీ పరిశీలించినప్పుడు కనీసం ఈ బ్యాంకులు 20-పాయింటు ప్రొగ్రాము-ఇందిరా గాంధి గారి కార్యక్రమము దేశములో పంచలనము తెచ్చింది అంటున్నారు కాని అప్పులు సాంక్షను చేయడములో బ్యాంకు ఏజెన్సీస్ యొక్క దయా దాక్షిణ్యములు లేకుంటే సాంక్షను కావడం లేదు ఒక వ్యాపారము పెట్టుకొనే దానికి హరిజనుడుగాని, గిరిజనుడు గాని, వెనుకబడిన తరగతికి చెందినవారు కాని అప్పులు కావాలంటే, వారికి సహాయము అందించలేని విస్సహాయ స్థితిలో ఉన్నాము. దీనిని ఎక్కువగా గేరప్ చేయాలి. ఈరోజు వైద్యం విద్య, తరువాత ఈ డిమాండుకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇచ్చి కనీసం రు. 100 కోట్లు, రు. 150 కోట్లు ప్రత్యేకంగా కేటాయించి అందులో ఇళ్లస్థలాల కోసం రు. 25 కోట్ల కేటాయిస్తే వారికి తగిన న్యాయము చేయగలము. వృద్ధులకు ఓల్డేజ్ పెన్షన్స్ ఇచ్చాము. ఇక్కడచూస్తే రు.1.50 కోట్లు కూడా లేదు; పాత జకాయిలకే ఈ మొత్తము సరిపోయే పరిస్థితి లేదు మనము ఇదివరలో చెప్పిన దానికివారికి కనీసం రు 8 కోట్లు కేటాయించాలి. యస్.సి, యస్.టి. బిసి వికలాంగులకు ప్రత్యేకంగా సహాయంచేస్తున్నాము. ఆర్టిఫిషియల్ లింబ్స్ విషయములో పరిశీలించినట్లయితే హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో దీనికిసెంటర్సు పెలవాలి అని చెప్పి రెండు సంవత్సరాలు అయినా మనము వికలాంగులకు ఆర్టిఫిషియల్ లింబ్స్ ఇవ్వలేదు నెల్లూరులో పరిశీలిస్తే ఇంతవరకు ఇవ్వడం జరగలేదు, ఈ ఎడ్మినిస్ట్రేటివ్ గేప్స్‌ను ఫిలప్ చేయనిదే లాభములేదు. ముఖ్యముగా గిరిజనుల విషయములో పరిశీలిస్తే ప్రతివత్తి వారికి ఉన్నప్పటికి వారిని ఐడెంటిపై చేసి ఎంత మంది గిరిజనులు ఉన్నారో వారందరికి ఇళ్లస్థలాలు ఇవ్వాలి, వారందరిని మనము పూర్తిగా నెగ్లెక్టు చేశాం కాబట్టి హరిజనులతోపాటు వారికి వున్న ప్రత్యేక ప్రతిపత్తితో వారికి సహాయం చేయాలి. ముఖ్యముగా ఇళ్ల స్థలాల విషయములో చాలా ఎక్కువ గ్రాంట్లు ఇవ్వాలని నేను కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి (నరసాపూర్) :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ బడ్జెటు, తరువాత గిరిజన సంక్షేమ శాఖ బడ్జెటు, వెనుకబడిన వర్గాల బడ్జెటు ఈనాడు ముఖ్యమైన ఈ 3, 4 బడ్జెట్లు చాలా ప్రధానమై, ఈ బడ్జెట్ల చర్చ సందర్భములో ఒక రోజయినా రెండు రోజులు కేటాయిస్తే అది సమంజసముగా

ఉండేది. ఎందుకంటే రాష్ట్రములో 75 శాతం ప్రాతినిధ్యం వహిస్తున్న వీటికి ఈ బడ్జెటు కేటాయింపులు వచ్చేది 25 శాతం కూడా లేదు. సాంఘిక సంక్షేమ శాఖ బడ్జెటు పరిధానంగా తీసుకున్నప్పుడు ఒక ముఖ్యమైన విషయం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. అస్పృశ్యత నివారణ చట్టం చేసారు. ఇది అందరు బలపరిచిన చట్టము. కాని గ్రామాలలో ఈ చట్టము అమలు జరుగుతున్నదా అనేది మనము పరిధానంగా ఆలోచించినట్లయితే ఈ గ్రామ పాంతాలలో ఈ చట్టము సంపూర్ణముగా అమలుజరగడం లేదని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈనాడు గ్రామాలలో అస్పృశ్యత నివారణ అనేది నివారింపబడడం పోగా ఇంకా విస్తృతంగా వ్యాపిస్తున్నది. ఇందుకు మన ప్రభుత్వ విధానాలే కారణమని నేను అంటున్నాను. ఎందుకంటే ఈనాడు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ గ్రామము అవతల రెండు కిలోమీటర్ల దూరములో హరిజనులకు, కేటాయించి మీరు అస్పృశ్యతా నివారణ ఎట్లా చేస్తారు? ఈనాడు అగ్రకులాల ప్రక్కనే హరిజనులు నివసించడానికి ఒకరి ప్రక్కనే ఒకరు ఉండేటట్లు కేటాయించే కృషి మాత్రము లేదని మనవిచేస్తున్నాను. ఇళ్ల స్థలాల కేటాయింపు సరయిన పద్ధతిలో జరగడం లేదు. ఈనాడు అస్పృశ్యత ప్రధానంగా చూసినట్లయితే దేవాలయాలు పవయితే పవిత్రమని భావిస్తున్నారో అక్కడ కూడా అస్పృశ్యత నివారణ లేదు. ఇంకా వేరేస్థలాలు అంటే ఆనమస్యవేరు పవిత్రస్థలాలైన దేవాలయాలలో కూడా సమానత్వము లేదు. అక్కడ కూడా అస్పృశ్యత నివారణ లేకుండా చేస్తున్నారు నేను ఎన్నో ట్రస్టు బోర్డుల గురించి చెప్పుతాను, నా నియోజకవర్గములో హరిజన సభ్యుడికి ఒక్కరికి కూడా సీటు కేటాయించలేదు. గొంతపల్లిలో కేటాయించలేదు. శ్రీశైలములో కేటాయించారో లేదో నాకు తెలియదు నా నియోజకవర్గములో కొడకంచి గ్రామం ఉంది. అక్కడ ట్రస్టు బోర్డు పెట్టారు. హరిజనుని మెంబరుగు తీసుకోలేదు, వారు అగ్రకులాల వారికే చైర్మన్ పదవులు కూడా ఇస్తున్నారు ఇక అస్పృశ్యత నివారణ ఎట్లా సాధ్యమవుతుంది? ఈనాడు హరిజనులను చైర్మన్‌గా చేయండి. మీరు ఈ అస్పృశ్యత నివారణ చేయాలని సహృదయముతో పూనుకున్నట్లయితే మా సాయము కూడా ఉంటుందని మనవి చేస్తున్నాను. అది మీరు చేయడం లేదు. ఈనాడు అగాధము ఏర్పడుతోంది. ఇక హరిజనుల మీద హింసాకాండ, దౌర్జన్యము ఈనాడు ఆపలేదు. నేను ఈ అసెంబ్లీలో ఇప్పటివరకు హరిజనుల మీద జరిగిన దౌర్జన్యాల విషయంలో 829 కింద సుమారు 50, 100 నోటీసులుఇచ్చాను. వాటిని అధ్యక్షుల వారు ఒక్కొక్కసారి ఎడ్మిట్ చేస్తున్నారు, ఒక్కొక్కసారి తృణీకరిస్తున్నారు. నేను ఉదాహరణకు ఒక విషయము చెపుతాను. మెదక్ తాలూకాలో కోమటూరె గ్రామములో బాదయ్య అనే ఒక పేద హరిజనుడు ఉంటే అతని భూమిలో భూస్వాములు వడ్డీ వ్యాపారస్తులు జొరబడి, అతనిని నెట్టి పంటను కోసుకుపోయి; అతని భార్య మీద దౌర్జన్యంగా విపరీతమైన దెబ్బలు కొట్టారు. హస్పటల్‌లో చేర్పబడింది. నేను యస్ పి గారికి, ఐజిపి గారికి, డిఐజిపి గారికి అందరకి ఉత్తరాలు వ్రాశాను.

నామమాత్రముగా కూడా ఇప్పటికి దాని మీద చర్య లేదు. ఈ కాగితాలు మీ ద్వారా మంత్రిగారికి అందచేస్తున్నాను.

(కాగితములు అందచేశారు)

ఇందులో అన్ని వివరాలు ఉన్నాయి రక్షణలో ఉంది భూమి అధీనములో ఉంది. పట్టాదారుగా ఉన్నాడు. అన్ని రికార్డులు ఉన్నాయి. ఆరుగురు భార్యను విపరీతంగా దెబ్బలు కొట్టాడు, అమ్మను కొట్టాడు: పంటలు కోసుకుపోయారు, పోలీసులు వీరికి సహాయం చేయడం లేదు. డియన్ సి అగ్రికులానికి చెందినవాడు నేను అందులోకి పోలేనని అగసరంగా లేదు. కాని మీపోలీసులు ఏమి చేస్తున్నారని నేను అడుగుతున్నాను. మీరు ఏమి చర్య తీసుకుంటారో చూడండి. 12-20 p m.

బాగ్ అంబర్ పేటలో జరిగిన దాని గురించి 329 క్రింద ఇచ్చాను. ఎడ్మిట్ అయిఉండవచ్చు. 12 మంది హరిజనులను 8వ తారీఖున బాగ్ అంబర్ పేట పోలీసుస్టేషన్‌లో పెట్టి శిక్షణకి వారికి మున్సిఫ్ కోర్టులో హాజరుపర్చలేదు. 8వ తారీఖు నుంచి 18వ తేదీవరకు పోలీసు స్టేషన్‌లో పెట్టి విపరీతంగా దెబ్బలుకొడుతూ ఉన్నవిషయం మీకు తెలుసునా? ఒకరిద్దరికు కాళ్ళు కూడా విరిగినట్లు తెలుస్తోంది. హైదరాబాదులోని బాగ్ అంబర్ పేట పోలీస్ స్టేషన్‌లో హరిజనులపై ఇట్లా అఘాయిత్యం జరిగింది. నేను 329 రూల్‌క్రింద నోటీసుకూడా యిచ్చాను. బహుశా అది రావచ్చు. అలాగే మెదక్ జిల్లాలోని ఎల్దుర్తిలోని పోతరాజు నర్సయ్య, పోచయ్య, మొదలైనవారు 5, 6, ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిని తున్నుకుంటుండేవారు. వారు హరిజనులు. అక్కడవున్న ఖండసారి చక్కెర ఫ్యాక్టరీ ప్రక్కనే ఆ భూమివుంది. ఆ ఫ్యాక్టరీవారు ఆ భూమినికూడా తమదేనని కాజేసారు. నేను కలెక్టరుగారికి ఈ విషయంలో రిప్రజెంట్ చేసాను ఆ భూమిని వారికి స్వాధీనపరచమని కలెక్టరు గారు ఆదేశించినప్పటికీ అక్కడి తహసిల్దారు గారు ఫ్యాక్టరీగారితో కుమ్మక్కయి ఖజ్జా ఇవ్వలేదు. ఏ చర్యా తీసుకోవడం లేదు స్థానిక పోలీసులుకూడా ఈ విషయంలో ఏచర్యలు తీసుకోవడం లేదు. ఈ విధంగా ఎన్నిచెప్పాలి? ఈ విధంగాఇప్పటికే నావద్ద సుమారు 100 కేసులవరకు ఉన్నాయి. ఈ రకంగా హరిజనులపై అత్యాచారాలు జరుగుతున్నాయి ఇకపోతే గృహ నిర్మాణ పథకం చాలా బృహత్తరమైన పథకం. ఈ ప్రభుత్వం తీసుకున్న పథకం పేదవారికి ఒక గుడిసె, దానిలో ఒకబల్ల, వారికి ఒక గేదెఇవ్వడం. ఇది ఒక బృహత్తరమైన పథకం. ఇది సామాన్యమైన పథకం కాదు, ఈ ప్రభుత్వం ఇది చేస్తుందన్న విశ్వాసం నాకులేదు. ఎందుకంటే ఇది ప్రచారంకోసం చేసుకొంటున్నారు. ప్రచారం చేసుకోంచే చేసుకోనివ్వండి వాకు అభ్యంతరం లేదు. కాని ఇది సాధ్యమయ్యేపనేనా? కానేకాదు నేను ఇదివరకే ఒక ప్రశ్న వేశాను. అదేమిటంటే ఇదివరకు మీరు 5 వేల ఇండ్లు ఇస్తే, 5 వేల ఇండ్లలో

కనీసం ఒకవెయ్యింటికైనా మీరు దీపాలు పెట్టించారా? కనీసం 50 మందికైనా గేదెలు ఇప్పించారా? ఇది చూస్తే మీ భోగట్టా ఏమిటనేది తెలుస్తున్నది. దీనిని ప్రచారంకోసం మీరు ఉపయోగించుకొంటున్నారు కాని ఇది ఎక్కువ కాలం నిలువదని నేను మనవిచేస్తున్నాను. అట్లా మీరు బృహత్తరమైన పథకాన్ని ప్రారంభించారు. కులరహితమైన, సమాజాన్ని స్థాపించేందుకు కృషి చేస్తామన్న మీరు వేరు వేరు కులాల వారికి వేరుగా గృహాలు కట్టించడంద్వారా కులాలమధ్య అంతరాలను పెంపొదిస్తున్నారని నేను మనవిచేస్తున్నాను.

ఈ నాడు హరిజన హాస్టల్లు పెట్టారు. ఆహరిజన హాస్టళ్లలో ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో మంత్రిగారికి కూడా తెలుసు. దీనిని ఎట్లా ఆరికట్టలని వారు కూడా ఆలోచిస్తున్నారు. కాని దానిని అరికట్టే విషయంలో మా సూచనలను తీసుకోవడంలేదు. ప్రతిపక్షాలవారి సూచనలనుకూడా తీసుకోవలసిన అవసరంవుంది. వాటిని సరిగా చెకప్ చేయవలసిన అవసరంవుంది. హరిజన హాస్టల్సును 10, 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో పెట్టారు. వాళ్లు నికృష్టమైన జీవితం గడుపుతున్నారు. కిరాయి ఇండ్లలో వుండడానికి స్థలం సరిపోవడం లేదు. ఎలుమకన్నెకు హాస్టలు ఇచ్చారు, సుమారు 20 సంవత్సరాల క్రింద జిన్నారం దౌలతాబాద్ చోట్లకూడా ఇచ్చారు. ఇప్పటికి భవనాలు లేవు. ఈ విషయంలో నేను సుమారు పదిసార్లు అయినా ఉత్తరాలు వ్రాసాను కానిఇప్పటికి ఏ చర్యా తీసుకోలేదు. ఆ గ్రామస్థులు రెండు ఎకరాల భూమిని దానంఇచ్చారు కాని ఇప్పటికి భవన నిర్మాణంలేదు. అలాగే మనం బుణ విమోచన చట్టం చేసాం, అది చాలా విప్లవాత్మకమైన చట్టమని నాకు తెలుసు. ప్రొహిబిషన్ ఆఫ్ ల్యాండ్ ఎలినేషన్ యాక్టు చేసారు. అదికూడా మంచి చట్టమే. కాని ఈ చట్టాలను ఎవరిచేతుల్లో పెట్టారు? వాటిని అమలుజరిపే పద్ధతి ఏమిటి? ఆ విషయాలు గనుక చూసినట్లయితే ఆ చట్టాలను ఈనాడు లంచగొండి అధికారుల చేతుల్లోపెట్టి అమలుజరపమంటే సాధ్యమయ్యే పనికాదు, వారు చేయరు. నేను నర్సాపురం తాలూకాలో అంటే నా నియోజకవర్గంలో రుణ విమోచన చట్టం క్రింద సుమారు 270 అప్లికేషన్లు ఇప్పించాను. అలాగే ప్రొహిబిషన్ అఫ్ ల్యాండ్ ఎలిగేషన్ యాక్టు క్రింద 500 అప్లికేషన్స్ ఇప్పించాను. అవి ఇప్పటికీ డిస్పోస్ కాలేదు. కచేరీలచుట్టూ, తహసిల్ ఆఫీసు చుట్టూ, హరిజనులు, ఇతర బలహీన వర్గాలవారు తిరుగుతున్నారు. ఇదిన్యాయమా? ఇదిన్యాయంకాదు. ఓట్లు రాబట్టడానికి ప్రచారంకోసం ఉపయోగించుకొంటున్నారు. హరిజనుల సమస్యల పరిష్కారం కోసం నామమాత్రంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినంత మాత్రాన సరిపోదు. ఈనాడు విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావలసిన అవసరంవుందని నేను మనవిచేస్తున్నాను. ఇకపోతే గిరిజనుల సంక్షేమం విషయం లో రెండు మాటలు చెప్పవలసియున్నది. గిరిజన సంక్షేమం చాలా ప్రధానమైనది. ఈనాడు ఆశ్రమపాఠశాలలు పెట్టారు. గిరిజనులను ముందుకుతీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో

అత్యతతో ఆశ్రమపాఠశాలు నెడుస్తున్నాము. కానివాటిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. సరిగా ఫుడ్ ఇవ్వటంలేదు. దానిమీద పరైన చెకప్ లేదు. ఏవిధంగా చెకప్ చేయాలనే విషయంలో నేను ఒకసూచన చేయదలచుకొన్నాను. అదేమిటంటే ఎం.ఎల్.ఏ. చేతగాని, డి.ఆర్.ఓ చేతగాని, ఆర్.డి.ఓ. చేతగాని కనీసం 20 రోజులకన్నా ఒకసారి చెకప్ చేయించాలి. ఆ విషయం ప్రత్యేకంగా చెబుతున్నాను. అట్లాగే హరిజన హాస్టల్సు పెట్టారు. 810 హరిజన హాస్టల్సు పెట్టారు. ఈసారి 26 హాస్టల్సు అదనంగా ఇచ్చారు అది సంతోషకరమైన విషయమే. కాని ఆ హాస్టల్సు ఏవిధంగా నడుస్తున్నాయి ఏ విధంగా వాటిలో దుర్వినియోగం జరుగుతుంది? అట్లా దుర్వినియోగం జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఇకపోతే నివాస పాఠశాలలు పెట్టారు అవి ప్రశంసనీయంగా నడుస్తున్నాయని కొంతమంది గౌరవ సభ్యులవల్ల నాకు ఇప్పుడే తెలిసింది. చాలా సంతోషం. కాని ఈ నివాస పాఠశాలలను ఒక పార్లమెంటుకి మాత్రమే పరిమితం చేయకూడదని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు గిరిజనులు, లంబాడీలు ఎంతోమంది వున్నారు కాబట్టి ఈ నివాస పాఠశాలలను ఇంకా అనేక పార్లమెంటులలో పెట్టాలి. ఒక్క అడవి పార్లమెంటులలోనే కాకుండా మైదాన పార్లమెంటులలో కూడా గిరిజనులు వుంటున్నారు కాబట్టి మైదానపార్లమెంటులలో కూడా ఈ నివాస పాఠశాలలు పెట్టాలని కోరుతున్నాను. ఈ నివాస పాఠశాలలు పెట్టడం చేసేందుకు 25 ఎకరాల భూమినికూడా దానంగా ఇస్తానని ఈ సందర్భంలో మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. వాగ్దానంకూడా చేస్తున్నాను. ఈనాడు గిరిజనులకు సంబంధించిన సమస్యలు చాలా వున్నాయి. వాటిని మీరు పరిష్కరించాలి ఈనాడు భూమి సమస్య వుంది. కొంత భూమి పట్టాచేశాం ఇంకా చాలా భూమి పట్టాలు చేయవలసివుంది. వారు స్టేట్ మెంటుకూడా చదివారు. "ఇంత ఆలస్యం ఎందుకు చేస్తున్నారు? త్వరగా పట్టాలు ఎందుకు ఇవ్వడంలేదు? పట్టాలు ఇవ్వనందువల్లగాఈనాడు అటవీశాఖ ఉద్యోగులు విపరీతంగా లంచాలు లాక్కొంటున్నారు. విపరీతంగా దౌర్జన్యాలకు పూనుకొంటున్నారు. మీరు ఒకవేళ పట్టాలు ఇచ్చినట్లయితే ఈ లంచగొండితనం సాధ్యంకాదు. ఒక్క కలంపోటుతో మీరు ఆ పని చేయవచ్చు. కాబట్టి ఈ విషయం మీరు ఆలోచించాలి. గిరిజనుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలి అంటే వెంటనే వారికి పట్టాలు యివ్వాలి. అంతే కాకుండా వారికి బ్యాంకులద్వారా అప్పులు ఇప్పించాలి. ఇకపోతే అడవిలో ఫలసాయం కూడా వుంది. ఈ అడవి ఫలసాయం ఆనేదానిని కార్పొరేషన్ వారికి ఇస్తున్నారు మధ్యలో ఈ కార్పొరేషన్ వచ్చి విపరీతంగా డబ్బు దుర్వినియోగం చేస్తుంది. ఈ కార్పొరేషనుకు కాక గిరిజనులకు అమ్ముకొనే హక్కు ఇవ్వండి. చింతకాయ, తేనె ఇట్లా ఎన్నోవున్నాయి, కాబట్టి వారికి ఫలసాయంపై హక్కు ఇవ్వాలి. ఇకపోతే మదిపు పరిశీలన కమిటీ ఎం. ఎల్. ఏ. లతో ఏర్పాటుచేయాలని కోరుతూన్నాను. ఇకపోతే వ్యవసాయ అభివృద్ధి ఏజెన్సీలో అవకతవకలు జరుగుతున్నాయి. దానికి కేటాయింపులుకూడా తక్కువగా వున్నాయి. ఉదాహరణకి

కేటాయించిన డబ్బులు సరిపోవు. మొత్తం జనాభాలో 75 శాతం వున్న జనానికి ఈ ప్రభుత్వం వామమాత్రంగా డబ్బులు కేటాయించి వారి సమస్యలను పరిష్కరిస్తామని అంటే నాకు విశ్వాసం లేదు. ఇంకా ఎక్కువ డబ్బులు కేటాయించేటట్లు చూడాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

12-30 p. m.

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):-అధ్యక్షా, స్త్రీ శిశు సంక్షేమ, హరిజనులు, గిరిజనులు, వెను బడిన వర్గాలవారికి సంబంధించి ప్రవేశ పెట్టిన ఈ డిమాండ్సు యొక్క మొత్తం జనాభాలో 30 శాతం పైన ఉన్నటువంటి ప్రజా భివృద్ధికి సంబంధించినదని మనవి చేస్తున్నాను. చాలామంది సభ్యులకు అనేక విషయాలు సూచించారు. మొట్టమొదట స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించి, టూరిజం శాఖకు సంబంధించి కొన్ని విషయాలు మనవి చేయదలచుకొన్నాను. శిశు సంక్షేమ శాఖ మంత్రిణిగారు పర్యాటకోత్సవాలకు సంబంధించి యింకా యితరత్రా ఈ సంవత్సరం కార్యక్రమం చాలా వరకు బాగానే చేశారు. అభినందించక తప్పదు. ఈ పర్యాటకోత్సవాలలో రాష్ట్రానికి సంబంధించే కాకుండా రాష్ట్రేతర ప్రాంతాల నుంచి చాలా మంది రావడం తెలుగు జాతి ఔన్నత్యాన్ని సంస్కృతిని వేనోళ్ల కొనియాడడం ప్రశంసించదగిన విషయం. ఆ మేరకు మంత్రిణి గారిని అభినందిస్తున్నాను. ఈ పర్యాటకోత్సవాల సందర్భంలో వారికి తెలుసో తెలియదో గాని మంత్రిణి గారు ఏర్పాటు చేసిన వెంకటేశ్వర విలాసం అనే ఒక సంగీత నృత్య రూపకాన్ని చూడడము తటస్థించింది. ఇంద్రా పాపయ్య శాస్త్రి గారి పుష్పవిలాసమునే ఉంటారు. వెంకటేశ్వర విలాసం చూసినప్పుడు వెంకటేశ్వర విలాసం అనిపించినది. ఆ విలాసం చూసిన ఆంధ్రులు విష్ణు భక్తులైనవారు అంతా శైవభక్తులుగా మారి పోతారేమోనన్నంత ప్రమాదకరంగా నాకు మాత్రం అనిపించింది. ప్రదర్శన చాలా బాగా వున్నది. లైటింగ్ ఎఫెక్ట్స్, సాంకేతిక నిపుణత అంతా అద్భుతంగావున్నది. వెంకటేశ్వరస్వామి గురించి చెప్పే మాటలుగాని పాటలుగాని ఏ భాషలో చెప్పారో నాకు అర్థం కాలేదు. ఎక్కడో ఉత్తర దేశం నుంచి వచ్చిన వారిని ఏర్పాటు చేసినవారు అన్నారు. తెలుగు దేశం కళాకారులకు గొడ్డు పోయిందా? తెలుగు దేశంలో విశ్వఖ్యాతుడయిన ఆ దేవుని గురించి నాలుగు పాటలు, కీర్తనలు తెలుగు వారు పాడే అవకాశానికి నోచుకోలేదా? కేవలం లయటింగ్ ఎఫెక్ట్స్, సాంకేతిక ఎఫెక్ట్స్‌తో ఆ ప్రదర్శన రక్తి కట్టించ గలిగినారు గాని నిజంగా అది వెంకటేశ్వర విలాసం. మనకు చక్కటి సంస్కృతి వున్నది. భాష వున్నది. వీటన్నిటిని జోడించి తెలుగు అకాడమి వారు నిర్వహించి ఉంటే బాగా ఉండేది. ఆ ప్రదర్శన చాలా చోట్ల ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు. వెంకటేశ్వర విలాసం అనేది ప్రదర్శనలుగా ఏర్పాటు చేయవచ్చుగాని ఆ టీమ్‌తో ఏర్పాటు చేస్తే విష్ణు మతస్థులు శైవ మతస్థులుగా మారి పోయే అవకాశం వున్నది దీనిని మంత్రిగారు గమనించాలని మనవి చేస్తున్నాను.

భావిభారత పౌరులు కావలసిన శిశువులు, వారిని తీర్చిదిద్దవలసిన మాతృమూర్తులు, వారికి సంబంధించిన బడ్జెట్ చూస్తే—దేశ జనాభాలో 50 పర్సంట్ ఇస్తున్నారు. అటువంటి పిల్లలకు, స్త్రీలకు సంబంధించి యింత తక్కువ బడ్జెట్

కీడాయించడం చాలా శోచనీయం. మహిళలు ఆగ్రహం చెందితే - కలకంఠి కన్నీరు ఒలికిన కరగిపోవును శిలలు, తిరిగిపోవును సిరులు అన్నారు. ఆ అమృత మూర్తులు ఆగ్రహిస్తే అమృతం కూడా హాలాహలం అయిపోతుంది ఇంత ప్రధానమైన జనాభా కలిగిన స్త్రీలకు శిశువులకు కేటాయించిన బడ్జెట్ చాలా తక్కువ. వారి భవిష్యత్‌కు రూపొందించిన కార్యక్రమం కూడా యింకా విస్తృత ప్రాతిపదికలో ఉండాలి. దీనికి తోడుగా అంతర్జాతీయ బాలల సంవత్సరం బాలల అకాడమీ వారు కూడ ఈ సంవత్సరం చాలా కార్యక్రమాలు ఏర్పాటు చేసినారు. అందుకు అభినందించవలసిందే. అంతర్జాతీయ బాలల సంవత్సరంలో బాల్యం ఎరుగని బాలల తాలూకు స్థితి గతుల గురించి మనం ఏమైనా చేశామా అని ఆలోచించినప్పుడు నాకు ఎక్కడా ఏమీ కనిపించలేదు. దిక్కుతోచని స్థితిలో, రోడ్ల మీద అడుక్కుంటునటువంటి బాలలు. బాల్యం ఎరుగని బాలలు అని ఎందుకు అన్నానంటే - నాలుగు ఏళ్లు నడక నేర్చినటువంటి పిల్లలు బాల్యాన్ని మరచి పోయి తమకాళ్ళ మీద తాము బ్రతకడం కోసం హోటల్‌లో సర్వర్‌గా కూలీలుగా పని చేయడము, లేదా దొంగలుగా, పిక్ పాకెటర్స్‌గా తయారుకావడం, అడుక్కునేటటువంటి ముష్టివారుగా తిరుగుతున్నటువంటి స్థితిలో ఉన్నవారు, బాల్యమైనా ఎరుగని ఆస్థితిలోఉన్న బాలల గురించి ఏమైనా చేశామా వారి అభివృద్ధికి పథకాల రూపొందించామా అని ఆలోచించుకొన్న నాడు అదేమి కనిపించడం లేదు. ప్రత్యేకించి యిప్పటికైనా ఆ బాల్యం ఎరుగని బాలల తాలూకు అభివృద్ధికి కొంత అయినా ఖర్చు చేయగలిగితే ఈ అంతర్జాతీయ సంవత్సరానికి సార్థకత చేకూరుతుందని మనవి చేస్తున్నాను, శాసన సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఒక్క సంవత్సరంలో పరిష్కారం అయిపోవాలంటారే సాధ్యమా ? ఏ సంవత్సరాలలో పరిష్కారం అయిపోవడం సాధ్యమా అంటే నేను దానితో ఏకీభవించడం లేదు. ఏ సంవత్సరాలలో దేశంలో ఉన్న జనాభా యొక్క సమస్యలు తీరిపోతే ఈ శాసనసభలు అక్కర లేదు పార్లమెంటు అక్కర లేదు. ప్రజల సమస్యలు అన్నీ తీరిపోయిన తరువాత మనం శాసనసభ్యులుగా ఉండవలసిన పరిస్థితి కూడ అక్కర లేదు. కాబట్టి ఏ సంవత్సరాలలో సమస్యలు తీరిపోవడం అనేది సాధ్యం కాని పని. సమాజం ఉన్నంత వరకు సమస్యలు ఉంటాయి. వాటిని తీర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. లోపాల గురించి సమీక్షించుకోవలసి వున్నదని మనవి చేస్తున్నాను. పద్మనాభ రాజుగారు ఈ రాష్ట్రం బాక్‌వర్డ్‌క్లాస్‌కు చేసినటువంటి దేశంతో యింకెక్కడా జరుగలేదు అన్నారు. ఆ విషయంలో వాదితో ఏకీభవిస్తున్నాను ఆ మేరకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. 1980 తో పూర్తి కావలసిన రిజర్వేషన్ గడువు 10 సంవత్సరాలు పొడిగించడంలో చాల ధీరోదాత్తంగా, ఉదాత్తంగా వ్యవహరించినందుకు ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. ఈ రిజర్వేషన్స్ లేకపోతే ఆ వాక్కుల గురించి వారి తాలూకు ప్రయోజనాల గురించి మాట్లాడే అవకాశం లేదు. నాకు సంబంధించి శ్రీకాకుళం జిల్లాలో కంతాళి కాళింగులే బాక్‌వర్డ్ క్లాస్‌గా ఉండేవారు. బూరగాం కాళింగులను కూడ బాక్‌వర్డ్ క్లాస్‌లో కలపా

లని చాల ఏళ్ల నుంచి పోరాడడం జరిగింది ఇప్పుడు 10 ఎళ్ళు పొడిగించడంతో పాటు బూరగాం కాళింగులను కూడ బ క్‌వర్డు క్లాస్‌లో చేరుస్తూ ఇటీవల ముఖ్యమంత్రిగారు జి.ఓ. యిమ్మ చేసినందుకు ఆ కులం తరపున, ఆ జిల్లా తరపున పరిత్యేకించి రుణపడి వున్నాము. దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆరోజున చేసిన తీర్మానాల అమలులో చాలా జాప్యం జరుగుతున్నది. రిజర్వేషన్స్ పెంచినంత మాత్రాన ప్రయోజనం లేదు. వారి తాలూకు యాలోకేషన్స్, వారి ప్రయోజనాలకు నిర్దిష్టమైన, ఆవరణ యోగ్యమైన కార్యక్రమాలు రావాలి ఈ రోజున దేశంలో హరిజనులకు, బాక్‌వర్డు క్లాస్ వారికి ఇందిరా గాంధి చేసిన సహాయం కంటె ఎక్కువగా యింకెవరు చేయలేదు. కాని చేసిన సహాయం తక్కువ. దేశంలో అట్టడుగున పడి చీకటి కోణపు యిరవాసంలో చిక్కుకు పోయి నలిగిపోయిన దళిత జనానికి హరిజనులకు, గిరిజనులకు ఒక విలువ, మోరల్ కరేజ్ ఎవరయినా యిచ్చినారంటే అది ఒక్క ఇందిరాగాంధి అనేది నిర్వివాదాంశమైన విషయం. అది అందరు అంగీకరించి తీరాల్సిందే. కాని స్వతంత్రం వచ్చిన 30 సవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వం నడచిన తరువాత యిన్ని వేల కోట్ల రూపాయలు బడ్జెటులు కేటాయించి అ ప్రజల సంక్షేమం కోసం అమలు జరిగిన తరువాత స్థూలంగా చూస్తే - ఓ మాలపల్లి, ఎక్కడ వున్నావు అని ఆడిగితే వేసిన చోటనే వున్నాను అల్లి ఆనిభారత మాతకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చినది. ఓ గిరిజనుడా ఎక్కడ వున్నావు అంటే కొండ కోనలకి ఆకులు అలములు తింటూ ఈ సంపదకు దూరంగా, ఈ సౌభాగ్యానికి దూరంగా అడవి మనిషి కంటె ఆధ్వాన్నంగా బ్రతుకుతున్నాను మానవుడా అని గిరిజనుడు సమాధానం చెప్పే స్థితిలో వున్నాడు. యిన్ని వేల కోట్ల ధనం, యిన్ని ప్రణాళికలు మనం అమలుజరిపినా, వాటి ఫలితాలు వారికి ఎందుకు అందడం లేదు ? ప్రభుత్వాన్ని మేము నిందించడం కాదు, అమలులో జరిగే జాప్యంలో ఆ అమాయకులకు వీటి ఫలితాలు అందకుండా పోతున్నవి అన్నదే మా బాధ. మేము గిరిజన ప్రాంతాల నుంచి వచ్చినాము, అందులోనూ నక్సలైట్ ఏరియా నుంచి వచ్చినవారం, మాకు తెలుసు, గిరిజన కార్పొరేషన్‌కు ఎన్ని వేల కోట్లు కేటాయించింది మాకు తెలును; అందుకు మేము అభినందిస్తున్నాం, అయితే - పెద్ద ఉద్యోగుల సంగతి దేవుడెరుగు - ఒక్కసారి గిరిజన కార్పొరేషన్‌లో మేనేజర్ ఉద్యోగం చేస్తే - సూదిలా వున్నవాడు గునపంగా మారుతున్నాడు. ఒక పర్‌ఛేజింగ్ క్లర్కు లక్షలకొలది విలువైన ఆస్థులు సంపాదిస్తున్నాడు. మనమిచ్చే యీ బడ్జెట్ కేటాయింపు అనవాయుడైన, అనాధుడైన ఆ అభాగ్యుడికి అందడం లేదన్నదే మా బాధ. అట్లాగే ఈ రోజున హరిజనుల సంక్షేమం కొరకు ఎంత చేశామో మాకు తెలును. ప్రతిపక్షంలోని వారు విమర్శించవచ్చు దేశమంతా దీనిని గుర్తించింది, గుర్తింపబట్టే - మొన్న పార్లమెంటు ఎన్నికల్లో కులం మీద కూడ నినాదం చేశారు - ఒక హరిజనుణ్ణి ప్రధానమంత్రి చెయ్యాలి అనుకుంటే, ఓట్లు యివ్వమని అడిగిన నాడు కూడా -

చలనం లేకుండా, ఆ హరిజన సంఖ్య, ఆ గిరిజన సంఖ్య, ఆ బలహీనవర్గాలన్నీ శ్రీమతి ఇందిరాగాంధీగారిని బలపరచారంటే – ఇంతకంటే మాకు మద్దతు, ఇంతకంటే మా జన్మలకు సార్థకం ఇంకేమీ వుండదని మనవి జేస్తున్నాను. కులంపై నినాదం ఇచ్చినప్పటికి కూడా చలించకుండా మా వెనకే వున్న ఆ బలహీనవర్గాల వారికి సంబంధించి – పైన కూడా ఈ రోజున మా ప్రభుత్వమే పర్వడి వుంది కాబట్టి – ఇంకా విస్తృతమైన ప్రాతిపదికపై అనేక రకాలైన కార్యక్రమాలు చేయవలసిన బాధ్యత మాపై వున్నదని మనవి జేస్తున్నాను. ముఖ్యంగా, ఈ ఇళ్లకు సంబంధించి అనేక విమర్శలు రావచ్చు ; ఈ ఇళ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి ; కట్టడం బాగుండ లేదు, గాలివస్తే పోతున్నవి, వానవస్తే కూలిపోతున్నవి అనే విమర్శతో నేను ఏకీభవించడం లేదు. అసహాయ స్థితిలో ఎండకు ఎండి, వానకు తడిసి కూడు లేక గూడు లేక బాధ పడుతున్న వ్యక్తికి నీడ కల్పించడం ప్రధాన . ఆ నీడ కల్పించడంలో మేము చేస్తున్న ప్రయత్నాన్ని హర్షించవలసిన బాధ్యత మీపై వున్నదని మాత్రం మనవి జేస్తున్నాను. లోపాలు వుంటే విమర్శించవచ్చు, కాని మంచిని అభినందించే సంస్కారం కూడా మనకు కావాలి. రెండున్నర లక్షల ఇళ్ల కార్యక్రమాన్ని ఈ సంవత్సరం మనం కట్టిన విషయం ఎవరూ కాదనలేరు ; అలాగే, మా జిల్లాకు సంబంధించి కూడాఎన్నో ఇళ్ళు కట్టారు. కట్టలేదు అనడం లేదు, కాని జరుగుతున్న లోపమేమంటే–ఇది ప్రభుత్వం పాలసీ, ఈ ఇందిరాగాంధీ ప్రభుత్వం లేక యీ చెన్నా రెడ్డిగారి ప్రభుత్వం ఈ పాలసీని తీసుకొవచ్చిందని, దీనిని అమలుజరుపుతున్నదని, ప్రజాప్రతినిధులమైన మాకు ఆ పేదికపై ప్రజలకు చెప్పుకునే అవకాశం లేకుండా తీసుకెడుతున్నారన్నదే మా బాధ. ఈ నాడు కలెక్టరుగారి గురించి శ్రీరామమూర్తిగారుగాని. రాజరత్నంగారుగాని శాసనసభ్యులం మేమంతరం ఎందుకుబాధను వ్యక్తం చేస్తున్నాం ? ఎందుకని ప్రతిసారి మీరు కలెక్టరు గురించి చెబుతున్నారు. ఎందుకని ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సుపై దాడిచేస్తున్నారు ? అని అనుకోవచ్చు. ఇది ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సుపై దాడి కాదు, మాకు ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సుపై, ఈ యంత్రాంగంపై చాలా గౌరవంవున్నది. మాజిల్లాకు ఎందరో కలెక్టర్సు వచ్చి పోయారు. ఎప్పుడయినా, ఎవరినైనా మేము విమర్శించామా? పురుషోత్తమ నాయుడు గారుగాని, మునివెంకటప్పగారుగాని ఎందరో కలెక్టర్సుగావచ్చివెళ్లారు. వారి బాధ్యతానిర్వహణను గురించి మేము వారిని అభినందించాము. చెడువుంటే విమర్శించాము. కాని, ఈ రోజున ఐ ఎ ఎస్. ఆఫీసర్స్ ఎసోసియేషన్‌కే కళంకం తెచ్చే విధంగా ఆ కలెక్టరు అక్కడ ప్రవర్తిస్తున్నాడనే ఉద్దేశంతో మేమిది మీ దృష్టికి తీసుకువస్తున్నాం. శ్రీకాకుళం జిల్లాలో యీ పోరబాట్లు జరుగుతున్నవని శాసనసభ్యులముగా యీ సభాముఖంగా మేము మనవి జేస్తే—మేము యీ సభలో మాట్లాడినది అంతా అబద్ధమని చెప్పి, మమ్మల్ని అన్‌పాప్యులర్ చెయ్యడం కొరకు మాపై ఒక కరపత్రము ప్రచురించి, ప్రభుత్వంలో వున్న టాప్ సీక్రెట్స్ కూడా ఇందులో మెన్షన్ చేసి పోరాటాన్ని వీధుల్లోకి తీసుకువచ్చి—కలెక్టర్లుగా

12-40 p.m.

వ్యవహరించడంపోయి, రాజకీయనాయకుడిగా మారిన ఆ వ్యక్తి గురించి మేము చెప్పకపోతే ఏమి గతి అని నేను అడుగుతున్నాను. ఈ భస్మాసురుడి పరిస్థితి వచ్చింది మాకు ఆ భస్మాసురుడి హస్తానికి తట్టుకోలేక ఈశ్వరుడిలా వచ్చి మేము మీ ముందు అభ్యర్థిస్తున్నాం. కాబట్టి, అధ్యక్షా, మీరు ఈ రోజున విశ్వమోహిని అవతారమెత్తి ఆ భస్మాసురుని హతమార్చక పోతే మాకు, మా జిల్లాలో ప్రజలకు భవిష్యత్తు లేదని మాత్రం తమకు మనవిచేస్తున్నాను. ఇంత ఆవేదనతో మేము చెబుతున్నామంటే—మా బాధను తమరు అర్థం చేసుకోవాలి. ఈ కరపత్రం ఎవరు వేయించారు? ఇందులో ప్రింటింగ్ ప్రెస్ పేరు కూడా లేదు. చాలా డేమేజింగ్‌గా వున్నది. దీని గురించి మేము ప్రివిలేజ్ మోషన్ కూడా మూవ్ చేశాము. స్పీకరుగారు కూడా దయతో దీనిని అంగీకరించారు, అందుకు మేము వారిని అభినందిస్తున్నాం. మా ఆవేదనను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాము, వారు కూడా తగిన చర్య తీసుకుంటామనిచెప్పారు. అయినాసరే, పోరాటం వీధుల్లోకి అయన తీసుకొచ్చారు. కరపత్రాలు వేస్తున్నారు, లెటర్సు వ్రాస్తున్నారు. ఒక కలెక్టరుగా యిది ఆయన చేయవలసిన పనేనా? అని-సభాముఖంగా దేశానికి తెలిజేయవలసిన బాధ్యత మాపై వున్నది కాబట్టి-తమ ద్వారా యీ విషయాన్ని మనవి చేస్తున్నాను. కాబట్టి, ఈ కరపత్రం తమరు చూడాలి. నేను ఎందుకు ఇంత ఆవేదనతో చెబుతున్నానంటే - నేను గాంధేయవాదిని కాదు. నేను ఇందిరాగాంధేయవాదినని మాత్రం ఖచ్చితంగా చెబుతున్నాను. గాంధీగారి ఉద్యమాలలో పాల్గొనే అవకాశం నాకులేదు, కాని ఇందిరాగాంధేయవాదినని చెప్పుకునే నేను, హరిజనులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాలకు న్యాయం జరగాలని, ఆవిధంగా న్యాయం చేయాలని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నదని, అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నదని మాకు తెలుసు. అయితే వాటి ఫలితాలు మాత్రం సామాన్యుడికి అందడం లేదనేదే నా ఆరోపణ. కాబట్టి, దీని కొరకు యీ నాడు ప్రభుత్వం ఎంతయినా కృషి చేయవలసిన అవసరం వున్నదని నేను మనవి చేస్తున్నాను. దీనికి ఉదాహరణంగా మరొక విషయం చెబుతాను, మన కోనేరు రంగారావుగారు 1979 వ సం. తొమ్మిదవనెలలో - ఇప్పటికి అయిదు మాసాలైంది — ఆముదాలవలసలో ఒక హరిజన హాస్టల్ ఓపెన్ చేశారు. అయిదు మాసాలైనప్పటికీ, ఇప్పటివరకూ దానిలోకి మార్చలేదు. కారణమేమిటి? ఎక్కడనో ప్రైవేటు బిల్డింగులో వుంది. దాని అద్దె రాబట్టుకోవచ్చునని, దానికొచ్చే అద్దెతో హాయిగా మేత మెయ్యవచ్చునే ఉద్దేశంతో వార్డెన్ చేస్తున్న అలత్యమా? కలెక్టరుగారు దీనిపై ఏమి చర్య తీసుకున్నారు? హాస్టల్ ఇప్పటికీ మూతపడి వున్నదంటే, ప్రభుత్వ కార్యకలాపాలు అక్కడ ఎట్లా అమలుజరుగుతున్నవో యింతకంటే ఉదాహరణ కావాలా? అని అడుగుతున్నాను. అలాగే మా శ్రీరాములు నాయుడుగారు అదే ఆముదాలవలసలో బాక్‌వర్డ్‌క్లాసెస్ హాస్టల్ గత నెల ప్రారంభించారు. ఆ హాస్టల్‌ను కూడా ఇంతవరకూ తెరవడం జరగలేదు. అది కూడా మూతపడే ఉన్నది. ఈ విధంగా, మా ప్రభుత్వాధినేతలు పోయి చేస్తున్న

కార్యక్రమాలపాలు ప్రజలలో నవ్వులపాలు అవుతుంటే మేము నోళ్ళు మూసుకుని కూర్చుంటామా ? కల్పితమైనవేరుతో – విమర్శిస్తున్నాం అనికాదు–ప్రభుత్వంపై మాకు గట్టి నమ్మకం వుంది. ఎసిడెంట్స్, డిసిడెంట్స్ - ఈ గ్రూప్స్‌తో నిమిత్తం లేకుండా మా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు మేము అభినందిస్తున్నాం, ప్రజలకు ఫలితాలు మాత్రం అందడంలేదని మా ఆరోపణ. దీనిపై ఒక సమగ్రమైన దర్యాప్తు జరగాలి. 80 పర్సెంట్ ఉన్న బాక్‌వర్డ్ క్లాసెస్‌ను నిర్లక్ష్యం చేయకూడదు. చాలవరకు ఈరోజుకు ముందుకుపోవడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకున్నందుకు అభినందిస్తూ, యింకా విస్తృతమైన ప్రాతిపదికపై యీ హరిజనులు గిరిజనులు, ఇతరులెనుకబడిన వర్గాలవారికి వారి తాలూకు సంక్షేమం కొరకు కృషి చెయ్యాలని, దానికొరకు ప్రభుత్వం అధికమైన నిధులు కూడా మంజూరుచేసి - బడ్జెట్ కూడ ఎక్కువ చెయ్యాలని మనవిచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామచంద్రయ్య (బూర్గంపహాడ్) :—అధ్యక్షా, చాలామంది గౌ॥ సభ్యులు తమ అమూల్యమైన సందేశాన్ని యిచ్చారు. స్త్రీ శిశు సంక్షేమానికి సంబంధించి శ్యామలరావుగారు, ఇతర మిత్రులు అనేక సూచనలు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 8 వేల మహిళా మండలులు రిజిష్టర్ అయినవి. ఈ మండలులకు సంబంధించి గిరిజన ప్రాంతంలో కంట్రిబ్యూషన్ లేకుండా యిచ్చే పద్ధతి ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. అట్లాగే— 1959వ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంతాల భూమి విచారణ, బదిలీ రెగ్యులేషన్ సందర్భంలో—ఎవరయితే విచారణాధికారులను నియమించారో—తహసిల్దారు, ఆర్. డి ఓ. కాంక్ వారిని నియమించారు— ఆ అధికారుల ద్వారా సత్వర చర్యలు గైకొనకుండా ఎప్పటికప్పుడు దాటవేస్తూ, గిరిజన ప్రజలకు న్యాయం చేకూర్చని పరిస్థితి ఒకటి ఏర్పడినదని మనవిచేస్తున్నాను. ఈ విధమైన అధికారులు కాకుండా, ఐ. ఎ. ఎస్. అఫీసర్సును నియమిస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

12-50 p. m.

ఇంక, రాష్ట్రంలో 410 ఆశ్రమ పాఠశాలలు స్థాపించినట్లు బడ్జెట్ డిమాండులో సూచించారు. 27,580 మంది విద్యార్థులు వీటిలో చదువుకుంటున్నట్లు తెలియజేశారు. అందుకు చాలా సంతోషం. గిరిజన ప్రాంతాలలో విద్యావకాశాలు కలిగించినందుకు ప్రభుత్వాన్ని అభినందించుచున్నాను. అయితే, యీ పాఠశాలలు స్థాపించిన తరువాత అక్కడ విద్య ఎట్లా చెప్పబడుచున్నదో, యివి ఏ విధంగా నిర్వహింపబడుతున్నాయో, జిల్లా అధికారులు ఏమైనా శ్రద్ధ తీసుకుంటున్నారో లేదో చూశారా ? పిల్లలు పాఠశాలలకు వెడుతున్నారా ? లేక ఉపాధ్యాయులు చదువు చెబుతున్నారా లేక బయట తిరుగుతున్నారా ? ఇది గమనించాలి. ఎందుకంటే రవాణా సౌకర్యం కూడా లేని ప్రాంతాలలో యీ పాఠశాలలున్నాయి. ఒక్కొక్క పాఠశాలలో ముగ్గురుంటారు, ఒక హెడ్ మాస్టర్ కమ్ వార్డెన్ యిద్దరు అసిస్టెంట్స్ వుంటారు. వారు సక్రమంగా యీ పిల్లలకు విద్యగరపుతున్నారా, లేదా అనేది చూడాలి. వారికి వచ్చే రేషన్సు, ఎన్ని

క్వి టాల్సు వస్తున్నాయి ఎంత మంది బోర్డర్లకు ఆహార పదార్థాలు సరిపోయాయి, వీటిని సరైన పద్ధతిలో వార్డెరు నిర్వహిస్తున్నాడా లేదా, సప్లయి చేసే కోటా సరిగా ఉపయోగపడుతున్నదా లేదా లేక దుర్వినియోగంఅవుతున్నదా ఇటువంటివి చూడవలసి ఉందని తమ దృష్టికి తెస్తున్నాను. ఆదిమవాసుల జీవన స్థితి గతులు తెలుసుకోవడానికి రాష్ట్రపతి లెవెల్‌లో ఒక కమిటీని నియమించారు. వారి కార్యక్రమాలు ఏమిటో మాకు తెలియడం లేదు. హరిజన సంక్షేమం గురించి చాలా సుదీర్ఘంగా వికల్ రెడ్డిగారు చెలవిచ్చారు హరిజనుల మీద గిరిజనుల మీద అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ సరైన చర్యలు గైకొనడం లేదు. వారికి తగిన రక్షణ లేకుండా ఉంది. ఎల్లందు నియోజక వర్గంలో జనవరి 8 నుంచి ఇప్పటి వరకు 15 మంది హరిజనుల గిరిజనుల మీద అత్యాచారాలు అధికారంలో ఉన్న కాంగ్రెసు (ఐ) పార్టీ భూస్వాములే జరిపారు. ఎస్.పి లెవెలులోను డి. ఎస్. పి. లెవెలులోను అధికారులకు తెలపడమే కాని ఈ రోజు వరకు చర్య తీసుకోలేదు. దానికి సంబంధించి ప్రివిలేజి మోషను ఈ సభలో ప్రవేశ పెడితే దానిని డిస్ ఎలా చేసారు. హరిజన సంక్షేమం ఈ విధంగా ఉందని చెప్పడానికి విచారిస్తున్నాను. నేను గిరిజనుడనే ఐనప్పటికి హరిజనుల మీద జరిగిన అత్యాచారాలు చాలా ఎక్కువగా ఉన్నాయని నిస్సందేహంగా చెబుతున్నాను. హాస్టల్సులో కాళ్లకు చేతులకు గుడ్డలు కట్టుకుని పడి యున్నారు, పార్లమెంటు ఎన్నికలు జరిగిన కౌంటింగ్ జరిగే జనవరి 8వ తేదీన ఒక లంబాడీ వ్యక్తిని తీసుకువచ్చి డి.ఎస్.పి.గారికి చూపించాను. కత్తులతో బరిసెలతో పొడిచారు. జనవరి 8 నుంచి సూర్యగ్రహణం పట్టిన ఫిబ్రవరి 16 వరకు హరిజనులపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. వారు హాస్పటల్సులో పడి ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో హరిజనులకు గిరిజనులకు వెనుక బడిన వారికి బలహీన వర్గాలకు ఏదో చేస్తున్నామని చెప్పడం తప్ప వారికి ఏ విధంగాను రక్షణ లేకుండా ఉండడం బట్టి చాలా విచారిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుటున్నాను.

శ్రీ బి. సమ్మయ్య (వర్ధన్నపేట) :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమం, సైబ్రిబల్ వెల్ఫేరు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లు నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలిచాను. ఈనాడు గ్రామాలలో కాని పట్టణాలలో కాని సాంఘిక సంక్షేమానికి సంబంధించిన దానిలో ముఖ్యమైన అంశం ఇండ్లు, స్థలాల సేకరణ. ఈ విషయమై ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకుంటున్నప్పటికీ, కొన్ని కేసులు పది సంవత్సరాలుగా తాలూకా ఆఫీస్‌లో పెండింగ్‌గా ఉంటున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఇండ్లస్థలాల సేకరణకు నిధులు ఏమాత్రం ఉన్నాయి. తగినంతగా ఉన్నాయా లేదా అనే సమస్య అట్లా ఉండగా, మరొక ప్రక్క ఈ కేసులు ఎట్లా పరిష్కారం అవుతున్నాయి అనే విషయం ప్రభుత్వం చూడవలసి ఉంది. లీగల్ కాంప్లికేషన్సు ఉంటే ఒక సైంబౌండ్ కార్యక్రమం వేసుకొని ఒకటి రెండు సంవత్సరాలలో ఇండ్ల స్థలాలు ఇస్తామని నిర్ణయించాలి తప్ప పది సంవత్సరాలుగా ఇస్తామని చెబుతూ ఆఫీసుల చుట్టూ త్రిప్పుకోవడం వంటి పరిస్థితిని కల్పించడం శోచనీయం. ఇండ్లస్థలాలు

సేకరణ విషయంలో క్రైం-బౌండ్ కార్యక్రమం చేసుకొని ఒకటి రెండు సంవత్సరాలలో ఇస్తాం, లేకపోతే కేసులు రిజక్ట్ చేస్తామని పద్ధతిలో చేయాలని మనవి చేస్తున్నాను. 1979-80 సకవత్సరంలో భూ సేకరణకు 8 కోట్ల నిధులు కేటాయించారు. మూడు కోట్ల రూపాయలు బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాలకు డైరెక్టరు గారికి కేటాయించారు. మొత్తంమీద 11 కోట్ల రూపాయలు 1978-80కి కేటాయించారు. 1980-81 సంవత్సరానికి 7 కోట్ల రూపాయలు భూ సేకరణకు 4 కోట్ల రూపాయలు బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమాలకు కేటాయించారు. పోయిన సంవత్సరం కేటాయించింది మొత్తంమీద 11 కోట్ల రూపాయిలైతే ఈ సంవత్సరం కేటాయించింది కూడా 11 కోట్లే. ఇందులో పెంపుదల గాని తరుగుదల గాని లేదు. ఈనాటి అవసరాలబట్టి చూస్తే, ఎన్ని కేసులు ఇప్పటి వరకు పైనలైజ్ అనవి. ఎన్ని కేసులు ఇవ్వవలసి ఉంది అనేది ఆలోచిస్తే ఈ డబ్బు సరిపోదు. ఈ లాట్ మెంటును కనీసం 20 కోట్లరూపాయల కైనా పెంచగలిగితే న్యాయం చేసినట్లు అవుతుందని ఈ సందర్భంతో మనవి చేస్తున్నాను. ఇండ్ల స్థలాలు అనేవి ఇండ్లు లేనివారికే ఇస్తున్నారు తప్ప ఇండ్లు ఉన్న వారికి కాదు. హరిజనులు అయినప్పటికి 350 రూపాయలు పైబడిన ఆదాయంఉన్న వారికి ఇవ్వడం లేదు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ విధమైన చర్య సరైనదనే నేను భావిస్తున్నాను. అందువల్ల హరిజనుడైనంత మాత్రంచేత అన్ని సౌకర్యాలు పొందునున్నాడు అనుకునేందుకు వీలులేదు. న్యాయసమ్మతంగానే హరిజనులకు సహాయం అందుతుందని నేను భావిస్తున్నాను. గ్రామాలలో ఒకప్రక్క హరిజనులు ఇండ్ల వసతి లేక ఇరుకు ఇండ్లలో బాధపడుతున్నారు. మరొక ప్రక్క శ్మశాన వాటికలు లేక మరుగు దొడ్లు లేక గ్రామ ప్రజలు బాధపడుతున్నారు. ఈ సౌకర్యాలకు గత సంవత్సరం 49.40 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం కూడా 49.40 లక్షలే కేటాయించారు. ఇందులో కూడా ఏమీ అభివృద్ధి లేదు. గ్రామాలలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేటాయింపులు చేయాలి కాని పోయిన సంవత్సరం చేసాం, ఈ సంవత్సరం అదే చేస్తాం అంతే కాదు. ఈనాడు ఎలాంటి సౌకర్యాలు లేకుండా బాధపడే పేద ప్రజలు చాలామంది ఉన్నారు గ్రామాలలో. ఇప్పటికీ శ్మశాన వాటిక లేకుండా మరుగు దొడ్లు లేకుండా ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాలలో ఎంత మంది పేదప్రజలు, హరిజనులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాల వారు అవస్థలు పడుతున్నారో సమగ్రమైన రిపోర్టు తెప్పించి ఎన్ని సంవత్సరాలలో వారి అవసరాలు తీర్చగలమో విచారణ జరిపించి చేయాలని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇండ్ల నిర్మాణం కార్యక్రమం విషయంలో — పనికి ఆహార పథకం క్రింద రు. 200 లు నగదు, రు. 200 లు ఆహారం క్రింద ఇస్తున్నారు. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. 7—8 సంవత్సరాలుగా ఇండ్ల స్థలాలు ఇవ్వబడి కనీసం నిలబడడానికి నీడ ఏర్పాటు చేసుకోలేని పేద ప్రజలు స్వయంగా ముందుకువచ్చి ఇండ్లు నిర్మించుకోడానికి రు. 400 లు సరిపోతాయని నేను అనుకోవడం లేదు కాని ప్రజలను ఉత్సాహపరచి వారిని స్వయంగా అందులో ఇన్‌వాల్వ్ చేసి కనీస

సౌకర్యాలతో ఏదైనా ఏర్పాటు చేసుకోడానికి ఈ పథకం చాలా తోడ్పడిందని చెప్పవలసి ఉంది.

1-00 P.m. దానిని యింకముందు కూడా కొనసాగిస్తూ స్థలాలిచ్చి నిర్మాణము జరగకుండా వున్న వాటిని విస్తరించవేయాలని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో పక్కా ఇళ్ల నిర్మాణము తీసుకొనడం జరిగింది. అయితే 10 వేల ఇళ్ల నిర్మాణము తీసుకొనడం జరిగిందని చెబుతున్నాను. ప్రతి బ్లాక్‌లో కనీసము 2 గ్రామాలైనా పక్కా హౌసెస్ ప్రోగ్రాం కింద తీసుకుంటే తప్ప ఈ ప్రోగ్రామ్‌ని విస్తరింప చేసినట్లుగా వుండదు. సంతృప్తి వుండదు. పక్కా హౌసెస్ స్కీము కింద ప్రతి బ్లాక్ కొన్ని ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అవన్నీ పెండింగ్‌లో వున్నాయి ప్రపోజల్స్ వచ్చిన గ్రామాలలో ఇప్పడున్న నిధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి బ్లాకుకు 2 గ్రామాలను సెలక్ట్ చేసి అమలుచేయాని కోరుతున్నాను. పట్టణ గృహవసతి నిర్మాణ కార్యక్రమములో అర్బన్ లాండ్ సీలింగ్ వుండుటవల్ల అక్కడున్న హరిజన, గిరిజనులకు ఎలాంటి గృహవసతి కల్పించలేక పోతున్నాము. అర్బన్ లాండ్ సీలింగులో వున్న లాండ్స్‌ని కాజేయడానికి సొసైటీల పేరుతో పేదప్రజలకు రాకుండా చేసే అవకాశాలున్నాయి అవిధంగా జేస్తున్నారు. ఇప్పుడైనా ప్రభుత్వం సత్వర చర్యగా తీసుకొని అర్బన్ లాండ్ సీలింగ్ యాక్టుకింద ఎగ్జంప్షన్ యిచ్చి పట్టణప్రాంతాలలో వున్న పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు యివ్వాలి ఆంధ్రప్రదేశ్ హెడ్యూల్డు కాస్ట్స్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈ ఆర్థిక సంస్థనుంచి యిచ్చే డబ్బు 20 శాతము, బ్యాంక్స్ 80 శాతము యివ్వాలి. అయితే బ్యాంకులు సరిగా ముందుకు రావడంలేదు. ఇవ్వడం లేదు 20 శాతము కింద మనము జిల్లాలకు యిచ్చే డబ్బు అట్లానే వుండిపోతున్నది. బ్యాంకులు ముందుగా రానిచోట్ల ప్రభుత్వమే స్వయంగా అప్పులు యిచ్చే ఏర్పాటు చేయాలి. ఈ సంవత్సరం యస్. పి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కి 10 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇంకా ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. ఇంతకుముందు ఈ సంస్థనుంచి లక్షల రూపాయలు తీసుకొని బాకీదారులుగా వున్నారు. వారు తిరిగి చెల్లించని పరిస్థితిలో కార్పొరేషన్ నిధులు కుంటుపడుతున్నాయి. వాటిని వసూలుచేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. దుస్తుల తయారీ కేంద్రాలు పశ్చిమ గోదావరి, కడప జిల్లాలలో మాత్రమే వున్నాయి. మిగతా జిల్లాలకు విస్తరించేస్తానుని చెప్పారు. దశల వారీగా ఈ కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు వరంగల్లులో కూడా ఈ కేంద్రాన్ని స్థాపించాలని మనవి చేస్తున్నాను. ఉపాధికల్పన పథకము క్రింద యస్. సి. యస్ టి వారికి కైపు, పార్టు హెండ్, డ్రైవింగ్‌లలో ట్రెయినింగ్ యివ్వడం జరుగుతున్నది. దానివల్ల కొంత ఉపాధికల్పనకు అవకాశం కలుగుతున్నది. ఈ పథకముకింద గతసంవత్సరం 2 కోట్లుకేటాయించారు. ఈ సంవత్సరం కూడా అంతే కేటాయించారు. చదువుకొన్న పిల్లలకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా వున్నారు. కనీసం 4 కోట్లకయినా పెంచితేకొంత వరకు అవకాశం కల్పించిన వారమవుతాము. హాస్టల్స్ విషయం 1979-80లో

70 హాస్టల్స్‌ని ప్రభుత్వం శాంక్షన్ చేసినది. దానికి మంత్రిగారినిఅభినందిస్తున్నాను. ఇప్పుడు ఒకొక్క హాస్టల్‌లో 150–200 పైన వున్నారు వార్డెన్ యొక్క అజమాయిషి లేక పిల్లలు చెడిపోయే పరిస్థితులున్నాయి. అక్కడ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు. తిండి ఏవిధంగా వుంది చూడటానికి పెద్ద సంఖ్యలో వుండడంవల్ల యిబ్బంది అవుతున్నది. ప్రతి హాస్టల్‌లోను 100 మందిని వుంచాలనే నిర్ణయం చేశారు. దానిని త్వరలోనే అమలుచేయాలి. 1976లో హాస్టల్స్‌లో అడ్మిషన్స్‌కి అప్లికేషన్సు పెట్టుకొని యస్. సీ., యస్. టి పిల్లలందరకూ యిచ్చారు. పోయిన సంవత్సరం, అంతకుముందు కొంతమందిని సెలక్టు చేసి, కొంత మందిని రిజెక్టు చేశారు. హాస్టల్ సౌకర్యాలు వుంటేనే చదుకుకొనగల పరిస్థితిలో వుండేపిల్లలకు ఆ సౌకర్యాలు ఇవ్వనందువల్ల చదువు మానుకొనే పరిస్థితిలో వున్నారు. ఎంత మంది పిల్లలు హాస్టల్ అడ్మిషన్స్‌కి అప్లయి చేశారో చదువుకొనగలిగినవారందరికీ. అడ్మిషన్ యివ్వాలి. బోర్డింగ్ రేట్స్ గత సంవత్సరం కొంత పెంచడం జరిగింది దుకు దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ రేట్లు క్రమముగా హాస్టలు పిల్లల ఉపయోగపడుతున్న వా లేవా అనేది చూడవలసిన అవసరం వుంది మిస్‌యూజ్ జరుగుతున్నట్లు ప్రతి చోట ఆరోపణ చేయడం జరుగుతున్నది ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకొని మనమిచ్చిన సబ్సిడీ సక్రమంగా ఉపయోగపడుతున్నదా లేదా చూసి, కంప్లైయింట్స్ వస్తే వెంటనే విచారణ చేసి చర్య తీసుకోవాలని. మనవిచేస్తున్నాను. స్కూల్స్ అండ్ కాలేజెస్ బ్రెయినింగ్ కైర్రిబల్ హాస్టల్స్‌లో కైర్రిబల్ స్టూడెంట్లకు యివ్వడం జరిగింది మామూలు హాస్టల్స్‌లో వున్న పిల్లలకు కూడా ఈ బ్రెయినింగ్ యిస్తే వారికి క్రమశిక్షణ అలవడే అవకాశం వస్తుంది. మంత్రిగారు ఆలోచించి తగిన చర్య తీసుకోవాలి. వృద్ధాప్యపు పింఛను. ఇది ఆపుచేయబడినందువల్ల చాలమంది నిరాశతో వున్నారు. కొంతమంది బకాయిలు కూడా రావాలి. కొంత మందికి యివ్వకుండా ఆపుచేసిన సందర్భాలున్నాయి. 1979–80 లో దీనికిగ్రింద 150 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం కూడా 150 లక్షలే కేటాయించడంవల్ల వున్నవారికి సరిగా అందచేయకపోవడమే కాకుండా కొత్త వారికి యిచ్చే వీలుకే వుండదు. గ్రామాలలో ఈ చర్య చాల ఎఫెక్టు యిచ్చే చర్య కాబట్టి కొంతమొత్తమును పెంచాలని కోరుతున్నాను. స్కాలర్‌షిప్స్ మొదటి తరగతినుంచి 10 వ తరగతి పిల్లలకు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు యిస్తూ 4 వ తరగతి యస్ సి; యస్.టి. పిల్లలకు డి.ఇ.ఓ. ఆధీనములో పెట్టి వారు ఇవ్వాలని ఆదేశాలు వున్నాయి డి. ఇ. ఓ ఆధీనములో పెట్టి వారు ఇవ్వాలని ఆదేశాలు వున్నా డి ఇ ఓ. ఆధీనములో వుండుటవల్ల 4 వతరగతి పిల్లలకు అందడంలేదు ప్రభుత్వం పునరాలోచించి 4 వ తరగతి పిల్లలకు కూడా సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ద్వారానే అందేటట్లు చూడాలని కోరుతున్నాను ఉన్నత్వాత చాలమంది పెద్దలు చెప్పారు. పౌర హక్కుల రక్షణ చట్టము అమలులో వున్నప్పటి హరిజనులమీద అత్యాచారాలు జరుగుతున్నవి. కేవలం చట్టమువల్ల సాధ్యమవుతుందనేదికాదు. సంఘములో వున్న ప్రతివారు బాధ్యత వహించివారుకూడా మానవులే అనే దృష్టి లేనంతవరకు ఎన్ని చట్టాలున్నా సఫలం కావు. అత్యాచారాలు జరగకుండా

1-10 p.m.

చూడవలసిన బాధ్యత వుంది. హరిజనుడు అపరికుభ్రముగా వుండి నిరక్షరాస్యుడైతే ఏమైనా అర్థము చేసుకొనవచ్చు. కాని చదువుకొని ఉద్యోగాలు చేసే ఉద్యోగులు, టీచర్లు హరిజన, గిరిజనులైతే పట్టణాలలోను, గ్రామాలలోను కిరాయికి యిల్లుదొరకని పరిస్థితి వుంది. దీనిని పరిరక్షించే బాధ్యత సాంఘిక కార్యకర్తలమీద, రాజకీయవేత్తలమీద లేదా? ఈనాడు హరిజన టీచరు పనిచేసే చోట యిల్లు దొరకక ఎద్దులకొట్టాలలో గడిపే పరిస్థితి వున్నది. దీనిని పరిరక్షించడానికి అందరూ బాధ్యత వహించాలి.

లచ్చన్నగారు ఒకమాట అన్నారు. బీహార్‌లో అగ్రజాతుల వారు హరిజనుల పట్ల అట్లా ప్రవర్తించడానికి కారణం వారిలో వున్న అసంతృప్తి అన్నారు. నేను అసంతృప్తి అనను, అసంతృప్తి అందరి సొత్తు. అసంతృప్తి అందరకూ వుంటుంది హరిజనులకూ, గిరిజనులకూ కూడా వుంటుంది. నేను దానిని అసూయ అని అంటున్నాను. హరిజనులకు గిరిజనులకు సౌకర్యాలు కలుగుతున్నాయనేది కేవలం నామమాత్రంగానే వుంటున్నాయి. వీరు పైకి రావాలంటే ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం మొబైల్ కోర్టులు స్థాపించారు. ఇవి అన్ని జిల్లాలకు వర్తింప చేయాలని మనవిచేస్తున్నాను. రాజ్యాంగం ప్రసాదించిన దౌర్భాగ్యుడు అని అన్నారు. దౌర్భాగ్యుడు అన్న మాటకు నేను చింతిస్తున్నాను. రాజ్యాంగంలో ఆర్టికిల్స్ 10,18 ఏ కులం వాడైనా ఏ మతం వాడైనా సమాజంలో అట్టడుగున ఉన్న వారిని పైకి తేవాలనే ఉద్దేశంతో అని రాజ్యాంగ వేత్తలు వ్రాశారు. వాగిని దౌర్భాగ్యులు అని తిట్టటం న్యాయం కాదు. అధ్యక్షా, ట్రైబల్ వెల్‌ఫేర్ గురించి ఒక మాట చెప్పి ముగిస్తాను. అరణ్య ప్రాంతంలో ట్రైబల్స్ సాగు చేసుకుంటున్న భూములను దురాక్రమణ చేసుకుంటున్నారు. 5th షెడ్యూల్ ట్రైబల్ గ్రామాలలో పట్వారీలను పోలీస్ పటేల్స్‌ను ఎప్పాయింట్ చేసి అక్కడ వుండే ట్రైబ్స్‌కు న్యాయం కలుగచేయాలి. పరంగిల్లు జిల్లాలో బయ్యప్పపేట గ్రామంలో ట్రైబల్స్ కొరకు ఒక ప్రాజెక్టు కట్టబడింది, దానికి గండి పడింది. దాని గురించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Ashok Gajapathi Raju (Vijayanagaram):—To-day we are discussing 5 Demands. The importance of Welfare which involves approximately 3 crores of our people has relegated the Demand of Tourism to the background. I suggest it to you, Sir, that this Demand be brought up separately for discussion in future so that it will have the quantity and quality of discussion.

Regarding Welfare, a lot of items are coming under each Demand and it is not possible for me to go through all the items. There are few items which I wish to bring to the notice of the Government through you, but before I do it I would like to say that event

implementation of Welfare measures is as important-in fact, more important than just allocating a budget and allowing it to go on its own course.

Regarding Social Welfare Hostels, a lot has been said. There are between 1300 to 1400 hostels in our State and most of these are in private buildings. These hostels when visited, give the appearance of concentration camps, the last of which probably we have heard during the Nazi regime. In Vizianagaram there are three hostels. An average child between 8 to 13 years of age is given 9 sq. feet of space for all he wants. Literally he has to eat, sleep and play and live in a space of 9 square feet. Then the amount per child has been recently increased from 50 rupees to 75 rupees per month. What I would suggest the Government is to formulate a minimum need per child. This of course cannot be achievable this year, but the Government may set about doing it at least in the near future. What is the space that a child requires for healthy growth in order to make him a responsible citizen and a useful citizen of our country? How can a child grow in the space of 9 square feet or 5 square feet of space. What type of discipline can you inculcate in him or her. What are the facilities of recreation for these children. Probably a newspaper or some doctorates written about Bhagavad Gita are given as recreation material to the children. Please look at it as a human being and think of bringing them up as you would bring your own children. I don't think the purpose is over with just providing a few lakhs of rupees in the budget. Will that be solving this problem? The attitude requires a change and this, sir, I request the Government through you to bring about.

Regarding scholarships, there are lots of contradictions in this regard. It has come to our notice that there are quite a few people who draw scholarships from different places. Secondly, contradictory orders are given by the Government. The District Collector, Visakhapatnam had sent a communication to all heads of institutions not to collect tuition fee and the other types of fees from listed Backward Classes which shall be reimbursed by Government. There is another order by the Director of Backward Classes Welfare addressed to the District Social Welfare Officers to restrict the stipends strictly to the eligible listed backward classes studying in the I. T. Is and other institutions run by the Government of Andhra Pradesh only. In Vizianagaram, *i. e.*, my constituency, 113 students are suffering, 5 of them are tribals. These things require clarification. On the one hand we say we are taking welfare measures and giving scholarships and on the other we are also creating a situation where they are incapable of making use of them.

Another problem that has been discussed at length is regarding house sites Rs. 7 crores have been allotted for acquisition, a large number of house sites have been distributed, But has anyone done an

exercise in finding out how many of these houses and house sites are being utilised by the beneficiaries? If you go round that a large number of them 50% of these sites are not being utilised bo the beneficiaries. What are the reasons. why are they not getting into such places. Is it possible for a bene- ficiary who is allotted land in a low-lying area where the drain of the whole village lands into that plot, to physically go and live there, if such things do exist. But what is the action taken by the Government to see that such things do not recur and these people are rehabilitated properly. What I gather from the previous Demands was that the District Collectors in the State were asked to identify how many people would require house sites. Has that exercise been completed and what is the figure Kindly let us know.

Another thing that has been happening systematically fo quite a few years is this a large number of weaker sections are be ing deprived of their traditional occupations. For instance, there is basket weaving there is competition withplastics,besides they have to pay Rs. 75/- for bamboos where they used to pay Rs. 18/- previously. Are we trying to improve their economic activity and bring up their standard of living or are we working with cross purposes. I request the Government to look into this and to take all the trouble to see. that what we profeesson the floor of this Assembly is implemented Unfortunately people like me do not have the confidence that the Government is capable and has the inclination of implementing tt ese promises because this Government has no reputation for honesty. Their officials come in the way and corruption happens to be the biggest reason behind. I request the House to take note of it and see that the ministry runs more smoothly. Thank you.

1.20p.m.

(శ్రీ జయరాములు:— అధ్యక్షా, సాంఘిక సంక్షేమం, బేక్‌వర్డ్ క్లాసెస్, టూరిజం మీద మంత్రులు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. మా వద్ద ప్రభుత్వ హోట్ల్సు వున్నవి. వాటికి రెండు చోట్ల రెండు భవనాలు కట్టారు. కాని వాటిలో స్నానాలకు గదులు లేవు, ల్యాట్రిన్స్ లేవు, యింత డబ్బు పెట్టిన ఎందుకు కడుతున్నారో అర్థం కావటం లేదు. అటువంటి వాటికి బాత్‌రూమ్స్, ల్యాట్రిన్స్ కలగజేయాలి. అవి కట్టినప్పటికి పిల్లలు కిరాయ భవనాలలోనే వున్నారు. కాని ఆ భవనాల్లోకి పోవడం లేదు. అందుకని అవి కట్టించాలి ప్రభుత్వం వెనుకబడిన వాకి పరియాయతీలు యిచ్చారో వాటిలో నుండే ఎక్నామిక్ బేక్‌వర్డ్ క్లాసెస్ వారికి కేటాయిస్తున్నారు ఇది సరైన విధానం కాదు. సమంజసం కాదు. ఎందుకంటె యిది లిస్టెడ్ బేక్‌వర్డ్ క్లాసెస్‌కే కలుగజేయాలని కోరుతున్నాను. ఎక్నామికలీ బేక్‌వర్డ్ అంటే రెడ్డీలు,బ్రాహ్మణులు,కమ్మవారు వుటారు వారిని బేక్‌వర్డ్ క్లాసెస్ క్రింద పరిగణించడం శోచనీయమైనటువంటి విషయం. అట్లాగాకుండా వీరి 2శి పర్సంటు శి2పర్సెంట్ వద్దైతే లిస్టెడ్ బేక్‌వర్డ్ వారికి వుందో దానినుండి తీస్తున్నారు, అట్లా గాకుండా శి2 పర్సంటును శి2 పర్సంటుగా లిస్టెడ్ బేక్‌వర్డ్‌క్లాసెస్‌కు సంబంధించింది పెంచి 2శి పర్సెంటును 13 పర్సెంటు చేయాలని కోరుతున్నాను.

ఇక యిండ్ల స్థలాల విషయములో సమ్మయ్యగారు చెప్పినట్లు పండ్ల తరబడి సేకరించుకుంటూ పోతే సరైన విధానం కాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఆ కార్యక్రమం జరిపిస్తున్నాము. కాని వనపర్తి తాలూకాలో వున్న 146 గ్రామాలో ఏ ఒక్క గ్రామములో ఖ్ సి. వారికి ఇండ్ల స్థలం యవ్వబడ లేదు. కారణం ఏమిటి ? నేను వచ్చిన రెండు సంవత్సరాల నుండి అడుగుతున్నాను. కలెక్టరు, తహసిల్దారును అడిగితే ఆభూములు భూస్వాముల నుండి ఎక్వయిర్ చేయాలంటారు. రెండు సంవత్సరాలు అవుతుంది భూస్వాములతో లాలూచీ పడి ఏ స్థలం అయితే ఎక్వయిర్ చేయాలో అది చేయడం లేదు. మొట్టమొదట ఆర్. ఐ ని పంపిస్తారు. పొన్నటిపల్లి అనే గ్రామ లో మొదట 120 మందికి అవసరమున్న పని వ్రాశారు, రెండవసారి వెళ్ళి 60 అని వ్రాస్తారు, మూడవసారి పోయినప్పుడు 25 అని వ్రాస్తారు. 120 యిండ్లు అవసరమైతే 25 అని ఎందుకు తెలుపుతున్నారో ప్రభుత్వం గ్రహించాలి. అటువంటి విధానాన్ని మార్చి ఒకటి రెండు సంవత్సరాలలో యీ యిండ్ల స్థలాల సేకరణ కార్యక్రమాన్ని ముగించాలి. అట్లా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మనవి జేస్తున్నాను. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నది. ఎద్దులు ఇస్తున్నారు, బ్రతెలు యిస్తున్నారు, గొర్రెలు యిస్తున్నారు వాటికి ఫైనాన్సియల్ కార్పొరేషను నుండి సహాయం చేస్తున్నారు. అయితే 20 పర్సంటు మార్జిన్ మనీ అంగరికి యివ్వకుండా త్రిప్పుతూ విసిగిస్తున్నారు. అందుకని ఎంత మంది అయితే అప్లికేషన్లు యిస్తారో వారందరికి ఫైనాన్స్ కార్పొరేషను నుండి యిప్పించాలని మనవి చేస్తున్నాను. బడ్జెట్‌లో. కేటాయించిన డబ్బు ప్రజలకు చేరేట్లు ప్రభుత్వం చూస్తున్నదా? చూడటం లేదని మనవి చేస్తున్నాను. పద్మనాభరాజుగారు మా తాలూకా పర్యటన చేశారు, వాను మాకు బి.సి. హాస్టల్సు ఆరు యిస్తామన్నారు. మా తాలూకాలో బి.సి. హాస్టల్సు లేవు అని చెప్పాము. ఆరు కాదు మూడు యిస్తామన్నారు. ఆరును మూడు చేసినా ఫర్వా లేదు అనుకున్నాము, వారు ఆ మూడు యిస్తామని చెప్పి కూడ సంవత్సరమున్నర అయింది. ఇంతలో వారి పోర్ట్‌ఫోలియోమారింది ఇంత వరకు బ్యాక్‌వర్డు క్లాసెస్ హాస్టల్సు రాలేదు. శ్రీరంగపురం, మదనాపురం, పెద్దులూరులో తప్పకుండా యిస్తామని చెప్పారు. ఈ నాటివరకు యివ్వ లేదు. ఈ వోటు ప్రకారం 150 హాస్టల్సు నెలకొల్పబోతున్నారు. వాటిని జిల్లాలవారీగా కోటా నిర్ణయించి వంచి తాలూకావైజ్ యివ్వాలని కోరుతున్నాను. పల్లెలో హైస్కూల్స్ వుంటే అక్కడ హాస్టల్సు యివ్వకూడదు, తాలూకా కేంద్రాలోనే యివ్వాలనే నిర్ణయం తీసుకంటున్నట్లు నేను విన్నాను. అలాంటి నిర్ణయం తీసుకుంటే అది సరైన విధానం కాదు. తాలూకా కేంద్రాలో హాస్టల్సు పెట్టారు, కావాలంటే వాటిని పెంచండి. కాని పల్లెలో హైస్కూల్ వుండే చోట పెట్ట వద్దునేది మంచిది కాదు. తప్పకుండా అక్కడ కూడ హాస్టల్సు పెట్టాలి, అలా నిర్ణయం తీసుకంటే చానిని మార్చండి ఇక హాస్టల్సులో వుండే పిల్లలకు నబ్బు మాసె మొదలైనవి సక్రమంగా రావడం లేదు. ఎందుకు యివ్వడం లేదని అక్కడ వున్నవారిని అడిగితే యింకా ప్రభుత్వం నుండి రాలేదంటారు. చదువుకునే పిల్లలు

రోజు స్నానం చేయాలి గదా, తలంటుకోవాలిగదా, అందుకని వారికి సబ్సిలు, నూనె ఏ నెలకు ఆ నెల సప్లయి అగునట్లు చూడాలని కోరుతున్నాను. గుడ్లు యిచ్చినట్లుగానే సబ్సిలు వగైరా సక్రమంగా యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1-30, a.m.

Mr. Deputy Speaker:—Now the House stands adjourned to meet again tomorow at 8.30 a.m.

(The House then adjourned to meet again at 8.30 a m on Friday the 14th March, 1980.)